ఆంధ్రజ్యోతి
20
అమరావతి కృష్ణా
ఆదివారం 13 ఆగస్టు 2017

# వైభవంగా నిత్య నవహారతులు

- పవిత్ర సంగమానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- 360 మంది కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు

7





కృష్ణమ్మకు నృత్య నీరాజనం



కీసర టోల్‌గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు

## కారెనక కారు

నాలుగు రోజులు వరుస సెలవులు రావడంతో శనివారం జాతీయ రహదారి వాహనాలతో నిండిపోయింది. చీమల బారుల్లా వాహనాలు నడిచాయి. చదువులు, వ్యాపారాలు, ఉద్యోగాలు ఇతరత్రా హైదరాబాదులో ఉంటున్న వారు సెలవులకు ఇంటి బాట పట్టగా శనివారం తెల్లవారు జాము నుంచి హైదరాబాదు - విజయవాడ మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది.

- మెయిన్‌లో





ఆత్మహత్య చేసుకున్న కన్నెకంటి దాసు, బుజ్జి (పాత చిత్రాలు)

## స్వల్ప వివాదంతో దంపతుల ఆత్మహత్య

14

### అనాథలుగా ముగ్గురు పిల్లలు



## చిన్నాపురానికి వరాల జల్లు

- గుండేరు డ్రెయిన్ వద్ద ఎత్తిపోతల పథకం
- గ్రామంలో 516 వీధి దీపాలు
- గ్యాస్ కనెక్షన్లు, ఇళ్లు, వికలాంగులకు సైకిళ్లు
- పల్లె నిద్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీకాంతం

12

వ్యవసాయ సమస్యల పరిష్కారానికి ఎత్తిపోతల పథకం నిర్మాణం, రోడ్డు రోడ్డుకు వీధి దీపాలు, ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్లు, అర్హులందరికీ పక్కా ఇళ్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, తాగునీటి సమస్య నివారణకు సీపీడబ్ల్యూ స్కీమ్ ఏర్పాటు ... బందరు మండలం చిన్నాపురం గ్రామానికి కలెక్టర్ లక్ష్మీకాంతం ఇచ్చిన వరాలు ఇవి. శనివారం రాత్రి చిన్నాపురంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లె నిద్రలో పాల్గొని ప్రజల సమస్యలు ఆలకించారు.



# కుడి ఎడమైనా..

## చేతి వాటాన్ని నిర్ణయించేది మెదడే

## నేడు అంతర్జాతీయ లెఫ్ట్‌హ్యాండర్స్ డే






**సత్యనారాయణపురం / విజయవాడ ఫీచర్స్**

ఎడమ చేతితో డబ్బులు ఇస్తే కోపంగా చూస్తారు.. రాస్తుంటే వింతగా చూస్తారు. ఆ చేతితో ఏదైనా వస్తువు ఇస్తే కుడి చేత్తో ఇవ్వమంటారు. ఎడం చేత్తో నమస్కారం చేస్తే ముఖం చిట్లిస్తారు. ఎవరి నమ్మకం ఎలా ఉన్నా, ఎడమ చేతి వాటం అంగవైకల్యం కాదని డాక్టర్లు చెబుతున్నారు. ఇదంతా ఎలా ఉన్నా ఆగస్టు 13ను వరల్డ్ లెఫ్ట్ హ్యాండర్స్ డేగా జరుపుకుంటున్నారు. ఈ ఆచారం 1992లో మొదలైంది. ఎడమచేతి వాటం వారంతా తమ ప్రత్యేకతను, గుర్తింపును తెలియచెప్పేందుకు 1990లో ఓ సంఘాన్ని కూడా స్థాపించారు. కవలల్లో 76 శాతం మందికి ఈ లక్షణం వచ్చే అవకాశం ఉంటుందని పరిశోధనలు తెలియ చేస్తున్నాయి. నగరంలోని ఎడమ చేతి వాటం ఉన్న వారిని పలకరించగా ఇదేమీ ప్రత్యేక లక్షణంగా భావించట్లేదన్నారు. తాము అందరి లాంటి వారమే అంటున్నారు.

### ఎడమచేతి వాటానికి కారణాలు

తల్లి గర్భంలో ఉన్నప్పుడే జన్యుపరమైన కారణాల వల్ల ఎడమచేతి ఉపయోగం అలవాటు అవుతుంది. పసిపిల్లలు తాము నోటి దగ్గరగా ఏ చేయి ఉంచుతున్నారో గమనించడం ద్వారా పరిశీలించవచ్చు. కుడి చేతికి అనారోగ్య కారణాల వల్ల ఎడమ చేతిని ఉపయోగించడం అలవాటు చేసుకుంటారు. మస్తిష్కంలోని కుడి ఎడమ పార్శ్వాల అభివృద్ధిలో తేడా వల్ల కూడా ఎడమ చేతి అలవాటు వస్తుంది. గర్భంలో ఉన్న శిశువు అనేక సార్లు అల్ట్రా సౌండ్ పరీక్షలకు గురికావడం వల్ల కూడా ఎడమ చేతివాటం వచ్చే అవకాశం ఉంది.

### ఆశ్చర్యకరమైన నిజాలు

ఎడమ చేతి వాటం ఉన్న వారిలో అధిక శాతం కుడివైపునకు అభిముఖంగా ఉండేలా చిత్రాలు గీస్తారు. కవలల్లో ఒకరికి ఎడమ చేతి వాటం ఉండే అవకాశం ఎక్కువగా ఉంది. టెన్నీస్, బేస్‌బాల్, స్విమ్మింగ్ ఆటలు ఆడేవారు ఎడమ చేతి వాటం వారే అధికంగా ఉంటారు. వీరికి సర్దుకుపోయే స్వభావం ఉంటుంది. మా కింతోష్ కంప్యూటర్‌ను కనుగొన్న ఐదుగురిలో నలుగురు ఎడమ చేతి వాటం వారే. అపోలో అంతరిక్షానికి వెళ్లిన నలుగురిలో ఒకరు ఎడమ చేతి వాటం వారే. వీరిలో భాషానైపుణ్యాలు, అధిక ప్రజ్ఞా వంతులుగా ఉంటారు.

### ఎందరో ప్రముఖులు..

జాతిపిత మహాత్మా గాంధీ, ప్రధాని నరేంద్రమోది, టాటా గ్రూప్ అధినేత రతన్ టాటా, క్రికెట్ గాడ్‌గా సుప్రసిద్ధుడైన మన సచిన్ టెండూల్కర్, బిగ్ బీ అమితాబ్‌బచ్చన్, ప్రపంచ ప్రసిద్ధ గ్రీక్ తత్వవేత్త ఆరిస్టాటిల్, విశ్వవిఖ్యాత ఫుట్‌బాలర్ పీలె ది గ్రేట్, చందమామపై తొలిగా కాలూనిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ప్రఖ్యాత చిత్ర కారుడు లియొనార్డో డావిన్సీ, ప్రసిద్ధ సైంటిస్ట్ మేరీ క్యూరీ, విశ్వవిఖ్యాత పారిశ్రామిక వేత్త హెన్రీ ఫోర్డ్, చివరి ఎనిమిది మంది అమెరికా అధ్యక్షుల్లో ఐదుగురిది ఎడమచేతి వాటమే (బరాక్ ఒబామా, బిల్‌క్లింటన్, జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్, రొనాల్డ్ రీగన్, గెరాల్డ్ ఫోర్డ్), టెన్నిస్ దిగ్గజాలు జాన్ మెకన్రో, రాఫెల్ నదాల్‌ల శక్తి సామర్థ్యాలు బుద్ధి జీవిగా మనిషి సత్తాను చాటాయి.

### లెఫ్ట్ హ్యాండర్స్‌డే ఆవిర్భవించిందిలా...,


ప్రపంచ జనాభాలో పది శాతం మంది ఎడమ చేతి వాటం వ్యక్తులు ఉన్నారు. దైనందిన అవసరాలకు కుడి చేతి వాటం వ్యక్తులు ఉపయోగించే వస్తువులనే వాడాల్సి వస్తోంది. దీంతో శతాబ్దాలుగా ఎడమ చేతి వాటం ఉన్న వారు అసౌకర్యానికి గురికావాల్సి వస్తోంది. లెఫ్ట్‌హ్యాండర్స్ ఎదుర్కొంటున్న ఈ రకమైన ఇబ్బందులతో వారి సామర్థ్యాలపై ప్రభావం చూపిస్తోందని కుడిచేతి వాటం వ్యక్తులు వాడే వస్తువులకు తాము వాడాల్సిన వాటికి నడుమ వ్యత్యాసంపై అందరికీ అవగాహన కల్పించాలని 1976 ఆగస్టు 13న లెఫ్ట్‌హ్యాండర్స్ ఇంటర్నేషనల్‌గా ఏర్పడ్డారు. నాటి నుంచి ఏటా ఆగస్టు 13ను అంతర్జాతీయ ఎడమచేతి వాటం వ్యక్తుల దినోత్సవంగా వ్యవహరిస్తున్నారు. ఏటా ఆగస్టు 13న ప్రపంచ వ్యాప్తంగా ఎడమ చేతి వ్యక్తుల బలాలు, బలహీనతలు, అనుకూలతలు, అననుకూలతలపై లెఫ్ట్‌హ్యాండర్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో చర్చలు, సదస్సులు నిర్వహిస్తున్నారు. మనదేశంలోనూ గత కొన్నేళ్లుగా ఆగస్టు 13న ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నారు.



### అదొక ప్రత్యేక గుర్తింపు

ఎడమచేతితో రాసే అలవాటు నాకు పుట్టుకతో వచ్చింది. దాని వల్ల నాకేమి ఇబ్బంది లేదు. కుడి చేత్తో రాసేవారికి సమానంగా, అంతే వేగంగా రాయగలను. ఎడమ చేత్తో రాయడం వల్ల అందరూ నన్ను ప్రత్యేకంగా చూస్తారు.

- ఉపద్రష్ట లక్ష్మణసూరి, ఫిజిక్స్ లెక్చరర్ చైతన్యకళాశాల



## దైనందిన వస్తువుల వాడకంలో లెఫ్టీస్‌ను బాధించే అంశాలివే

- స్పైరల్ బౌండ్ నోట్‌బుక్‌లో రాస్తుంటే చేతి కింద స్పైరల్ రింగ్స్ గుచ్చుకుంటూ ఉంటాయి. అది వారి చేతిరాతను ప్రభావితం చేస్తుంది.
- కంప్యూటర్ కీ బోర్డులో నెంబర్ ప్యాడ్ కుడిచేతివైపు ఉండటం వలన లెఫ్టీస్ ఇబ్బంది పడుతుంటారు.
- బాల్ పాయింట్ పెన్‌తో రాసే సమయంలో బాల్ మొండికేస్తుంటుంది.
- ఐపాడ్ వాడేవారికి ఎడమచేతిలో పాడ్‌ను పట్టుకుంటే పేజీని జరపాలంటే ఇబ్బందిగా ఉంటుంది.
- కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థుల కుర్చీలకు రైటింగ్ డెస్కులు కుడి చేతివైపే ఏర్పాటు చేయడం
- కెమెరా బటన్ కుడిచేతివైపే ఉండటం వలన ఎడమ చేతి వాటం వారికి ఫొటో తీయడం ఇబ్బందిగా ఉంటుంది.
- చేతి గడియారాల్లో సమయాన్ని మార్చే బటన్‌లు, మరలు కుడి చేతివైపే ఏర్పాటు చేయడం వలన లెఫ్టీస్ పరిస్థితి దారుణంగా ఉంటోంది.
- డోర్‌లు తెరవడానికి కుడిచేతినే ఉపయోగించేలా ఏర్పాట్లు చేయడం ఇబ్బందుల పాలుచేస్తోంది.
- వంటింట్లో వాడే కత్తులు, పీలర్స్, ఓవెన్‌లు కుడిచేతి వాటం వారికే అనుకూలంగా రూపొందిస్తున్నారు.
- ఎడమచేతి వారు గిటార్ వాయించాలంటే తిరగతిప్పాల్సిందే.
- పవర్‌టూల్స్, పెయింట్ రోలర్స్, బాక్స్ కటర్స్, గార్డెన్ కట్టర్స్, రెంచ్‌లు కుడిచేతి వాటం వారికే రూపొందించారు.

### సెంటిమెంట్లకు దూరంగా ఉండాలి



ఎడమ చేతితో రాయటం అనేది కేవలం శారీరక నిర్మాణ క్రమంలో జరిగిన కొన్ని మార్పుల వల్ల ఏర్పడే ప్రక్రియ మాత్రమే. దీనిలో ఎటువంటి మూఢ నమ్మకాలు సెంటిమెంట్లు పెట్టుకోవటం అనవసరం. కండరాల పెరుగుదల నిర్మాణంలో మార్పుల వల్ల ఇలా జరుగుతుంది. ప్రాచీన సంప్రదాయంలో ఎడమ చేతితో చిన్న వస్తువు ఇచ్చినా తీసుకోరు. ఎడమచేతి వాటం ఉన్న వ్యక్తులను వింతగా పరిశీలనగా చూడకుండా వారిని మనలో ఒకరిగా చూడాలి. అప్పుడే స్వేచ్ఛగా సమాజంలో అందరితో పాటు కలిసి ఉంటారు.

- డాక్టర్ బి.ప్రసాద్, సైకాలజిస్ట్ విజయవాడ

## శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

**ప్రత్యేక దర్శనం :** ఆగస్టు 22 నుంచి నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


**కాటేజీలు :** అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

**ఆర్జితం :** అక్టోబర్ 12వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను ఆదివారం జారీ చేస్తారు. సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

**గమనిక :** ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

## దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

# పాములలంకలో విష జ్వరాలు



రహదారి పక్కన పెంటపోగు





జ్వరంతో బాధపడుతున్న బత్తుల రాజసులోచన, కాకి నాగరత్నం

● డెంగ్యూతో విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చేరిన మహిళ

● 80 మందికి జ్వరాలు ● సరైన రవాణా సౌకర్యం లేని గ్రామం

● ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు

**పాములలంక (తోట్లవల్లూరు):** మండలంలోని పాములలంక గ్రామంలో విష జ్వరాలు ప్రబలాయి. వారం రోజుల క్రితం మొదలైన జ్వరాలు గత మూడు రోజులుగా తీవ్రమయ్యాయి. కర్రా శైలజ(34) అనే మహిళ డెంగ్యూ జ్వరానికి గురై మూడు రోజుల క్రితం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చేరి చికిత్స పొందుతోంది. గ్రామంలో సుమారు 80 మంది విష జ్వరాలతో బాధపడుతున్నట్టు చెపుతున్నారు. ఎక్కువగా టైఫాయిడ్ జ్వరాలు సోకినట్టు గ్రామస్థులు చెపుతున్నారు.



పాములలంక గ్రామం

కృష్ణానదిపాయల మధ్య ఉన్న పాములలంక చుట్టూ పచ్చని పంట పొలాలతో ఆహ్లాదంగా ఉంటుంది. సుమారు 1200 మంది జనాభా ఉన్నారు. ఎక్కడా వర్షం మురుగు కంటికి కూడా కనిపించదు. కాలుష్యం ఉండదు. అలాంటి గ్రామ ప్రజలను విష జ్వరాలు చుట్టుముట్టాయి. చాలా గృహాలలో మంచం పట్టిన జ్వరం బాధితులు కనిపిస్తున్నారు. కర్రా చినకోటయ్య అనే వృద్ధుడు జ్వరంతో లేవలేని స్థితికి వచ్చాడని కుటుంబ సభ్యులు చెప్పారు. బత్తుల శివాజి ఇంటిలో నలుగురికి జ్వరాలు సోకాయి. కుటుంబ సభ్యులందరిని జ్వరాలు బాధిస్తుండటంతో ఆ కుటుంబం తల్లడిల్లుతోంది. ఇలా పాములలంకలో జ్వరాల విజృంభణ గ్రామస్థులను ఆందోళనకు గురిచేస్తోంది.

తోట్లవల్లూరు నుంచి మూడు కిలో మీటర్ల దూరంలో కృష్ణానదిపాయల మధ్య పాములలంక ఉంది. కృష్ణానదీపాయలో నుంచి తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయటంతో గ్రామంలోకి ఒక్క ఆటోలు మాత్రమే వస్తాయి. జ్వరం సోకిన బాధితులు ఆటోలలో తోట్లవల్లూరు పీహెచ్‌సీకి వచ్చి చికిత్స చేయించుకుంటారు. ఇక ఎలాంటి రవాణా సౌకర్యం లేదు. గ్రామంలో సబ్ సెంటర్ ఉన్నా అక్కడ మందులు మాత్రమే ఉంటాయని, మెరుగైన చికిత్స అందాలంటే తోట్లవల్లూరు పీహెచ్‌సీకి రావాలని ప్రజలు చెపుతున్నారు. అందుచేత గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇదిలా ఉండగా రహదారుల వెంట కొన్నిచోట్ల పశువుల పేడతో కూడిన పెంటపోగులు ఉన్నాయి. పిచ్చిచెట్ల పొదలు ఇళ్ళమధ్య ఖాళీ స్థలాల్లో ఉన్నాయి. ఇవి దోమలకు నిలయాలుగా ఉంటున్నాయి.

### ఊరంతా జ్వరాలే



పాములలంకలో ప్రతి ఇంటిలో జ్వరాల బాధితులు ఉన్నారు. మా ఇంటిలో అందరికి జ్వరాలు సోకాయి. గ్రామం నుంచి తోట్లవల్లూరు వచ్చేందుకు రవాణా సౌకర్యం లేదు. అందుచేత గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. కర్రా శైలజ డెంగ్యూ జ్వరానికి గురి కావటంతో ప్రజల్లో ఆందోళన నెలకొని వుంది.

- పొత్తూరు రవి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు

### దోమల నివారణకు చర్యలు తీసుకున్నాం



గ్రామంలో 30 మంది వరకు జ్వరం బాధితులు ఉన్నారు. ఈ విషయాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారులకు తెలిపి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరాం. టీకాల కార్యక్రమం వల్ల ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేయటం కుదరదని చెప్పారు. దాంతో ప్రైవేటు ఆస్పత్రి వైద్యులతో ఒకరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించాం. దోమల నివారణ మందుని రెండుసార్లు స్ప్రే చేయించాం.

పాముల శ్రీనివాసరావు, సర్పంచ్

# తీరప్రాంత రక్షణపై కలెక్టర్ ఆరా




మెరైన్ బోటులో రక్షణ చర్యలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

తీరప్రాంత రక్షణపై కలెక్టర్ లక్ష్మీకాంతం ఆరా తీశారు. శనివారం బందరు మండలం గిలకలదిండి మెరైన్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. సముద్రతీర ప్రాంత పరిస్థితులపై మెరైన్ పోలీసులతో సమీక్షించారు. ఈసందర్భంగా మెరైన్‌బోట్‌లో సముద్రయానం చేశారు. సముద్ర ముఖద్వారాన్ని పరిశీలించారు. సముద్ర మొగ పూడిక తీయించాలని, తద్వారా చేపల వేటకు వెళ్ళే మత్స్యకారులకు ప్రయోజనం కలుగుతుందని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మడ అడవులు రక్షణ గోడ వలే రక్షిస్తాయని, వాటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తహసీల్దార్ బి. నారదముని, మెరైన్ ఎస్సై ఎం.డి. ఇస్మాయిల్, బోట్ మాస్టర్ ఎస్.వి.జి. రెడ్డి, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## కాలువలో పడి వృద్ధుడి మృతి

**గుడివాడ టౌన్:** నక్కల కాలువగట్టుపై నివసించే కుందేటి మాచయ్య (56) కాలువలో బట్టలు ఉతకడానికి వెళ్ళి కాలుజారి నీటిలో కొట్టుకుపోయాడు. బంధువులు గాలించగా అతని మృతదేహం కనిపించింది. ఈ మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా హెడ్‌కానిస్టేబుల్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

**గుడివాడ టౌన్:** లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. నాగవరప్పాడులో నివసిస్తున్న కోట ప్రభుదాస్ (60) సైకిల్‌పై ఇంటికి వెళుతుండగా ఏలూరు రోడ్డులో వెనుక నుంచి వచ్చిన టిప్పర్ ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలైన ప్రభుదాస్‌ను 108 ద్వారా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. టిప్పర్ లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్సై సోమేశ్వరరావు కేసు నమోదు చేశారు.

## వరకట్న వేధింపులపై కేసు

**గుడివాడ టౌన్:** అత్తింటివారు వేధిస్తున్నారంటూ ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన కర్రి సరోజిని, ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్సై సోమేశ్వరరావు మంగళవారం కేసు నమోదు చేశారు. భర్త వెంకటేష్, అత్త లక్ష్మి, ఆడపడుచులు కుమారి, భానులు అధిక కట్నం తెమ్మంటూ వేధిస్తున్నారని సరోజిని ఫిర్యాదు చేసింది.

## తప్పుడు నివేదికల వలనే వివాదాస్పదం



దొండపాడు చెరువుల వద్ద రికార్డులు పరిశీలిస్తున్న పౌరసరఫరాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సురేష్‌కుమార్ తదితరులు

**దొండపాడు (గుడివాడ రూరల్):** చెరువుల తవ్వకం విషయంలో ప్రభుత్వ అధికారులు తప్పుడు నివేదికలు పంపించడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి పాతూరి సురేష్ కుమార్ అన్నారు. శనివారం దొండపాడులో వివాదస్పదంగా ఉన్న చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెరువు తవ్వకాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపుతామన్నారు. ప్రతి శాఖాధికారి తప్పుడు నివేదికలు అందజేయడం వల్ల జిల్లా ఉన్నతాధికారులు చెరువుల తవ్వకానికి అనుమతులు మంజూరు చేశారన్నారు. నివేదికలో ఉన్న విషయాలకు, చెరువు దగ్గర ఉన్న పరిస్థితికి పొంతన లేదన్నారు. దళితులకు న్యాయం జరగడానికి కృషి చేస్తామన్నారు. వారి వెంట అడ్వకేట్ వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ డాక్టర్ వీర్రాజు, ఎం. కొండారావు, సీపీఎం నాయకులు రాజేష్, దొండపాడు దళిత కాలనీవాసులు పాల్గొన్నారు.

## దొండపాడులో శాంతి కమిటీ ఏర్పాటు: ఎస్సై

**గుడివాడ రూరల్:** మండలంలోని దొడపాడు గ్రామంలో ఎటువంటి వివాదాలు రాకుండా శాంతి సంఘం కమిటీ ఏర్పాటు చేశామని రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్సై పి. సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు. శాంతి కమిటీ సభ్యులలో మేడేపల్లి రామకృష్ణ, మేడేపల్లి మోహనరావు, యాదాల రంగబాబు, కుమ్మరి రామకృష్ణ, మేడేపల్లి మధుబాబు, సర్పంచ్ గద్దే వెంకట రామాంజనేయులు, లింగమనేని వీరబసవయ్య, ముసునూరి రాజేంద్రప్రసాద్, పొట్లూరి మురళీధరరావు, నూతక్కి వెంకట బసవ కుటుంబరావు, పదిమంది సభ్యులతో శాంతి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. వీరు గ్రామంలో శాంతియుత వాతావరణం ఉండడానికి కృషి చేస్తారని పేర్కొన్నారు.

### దొండపాడులో ప్రభుత్వం పక్షపాత వైఖరి

గుడివాడ టౌన్:దొండపాడులో చెరువుల తవ్వకాన్ని అడ్డుకున్న దళితులపై అమానుషంగా దాడిచేసి గాయపరిచినప్పటికీ ప్రభుత్వం దోషులను అరెస్టు చేయకుండా పక్షపాత వైఖరి అవలంబిస్తోందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సురేష్‌కుమార్ ఆరోపించారు. పౌర హక్కు సంఘ నేతలు శనివారం దొండపాడులో బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇరిగేషన్ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీ వద్ద నోటీస్ బోర్డు పెట్టకుండా వ్యవసాయ భూములు లేవంటూ మంచినీటి కాలువలను మురుగు కాలువలుగా చూపించి తప్పుడు అనుమతులు పొందారన్నారు. అధికారులు భూస్వాములకు కొమ్ముకాసి చెరువులకు అనుమతులు ఇచ్చారన్నారు. 307, 326 సెక్షన్‌ల ప్రకారం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం పట్టించుకోకపోతే అవసరమైతే హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని సంఘ నేత అనుమోలు వెంకటేశ్వరరావు అన్నారు. అంకన్నగూడెంలో దళితులకు కేటాయించిన ఇళ్ళ స్థలాల పక్కన అనుమతులు లేకుండా చెరువులు తవ్వారని ప్రొఫెసర్ డాక్టర్ వీర్రాజు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళితుల జీవించే హక్కును కాలరాస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సినిమాలు

**చల్లపల్లి: సాగర్:** లై, **కోమల:** నేనే రాజు నేనే మంత్రి, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

## గ్యాస్ సమాచారం

**అవనిగడ్డ:** విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగుస్టు 16 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 14న

(ఆగస్టు 13వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

## ఆలయాల్లో భక్తుల సందడి

**నాగాయలంక:** శ్రావణమాసం పురస్కరించుకుని మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శనివారం స్థానిక శ్రీరామపాదక్షేత్రం ఆలయాన్ని, కనకదుర్గమ్మ, కన్యకా పరమేశ్వరీ ఆలయాలను పెద్ద సంఖ్యలో భక్తులు సందర్శించి స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు చేశారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## 535.4 మిల్లిమీటర్ల వర్షపాతం

● గతంలో కంటే అధికశాతం నమోదు

**నాగాయలంక:** నైరుతీ రుతుపవనాల ప్రభావం కారణంగా మండలంలో మే నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు 535.4 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైనట్టు తహసీల్దార్ ఎస్.నరసింహారావు వెల్లడించారు. మేలో అత్యల్పంగా 28.4 మిల్లిమీటర్లు, జూన్‌లో 212.6 మి.మీ, జూలైలో 143.2 మి.మీ, ఆగస్టులో 50.8 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఆయన వివరించారు. గతేడాది కంటే ఈ ఏడాది వర్షపాతం ఎక్కువగా నమోదైనట్టు ఆయన చెప్పారు.

## మోడల్ డెయిరీ ప్రారంభం

**అవనిగడ్డ:** అవనిగడ్డలో మోడల్ డెయిరీని ఉపసభాపతి మండలి బుద్ధప్ర



మోడల్ డెయిరీని ప్రారంభిస్తున్న బుద్ధప్రసాద్

సాద్ శనివారం ప్రారంభించారు. మోడల్ డెయిరీ ఎండి సాయికిరణ్, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

## 60 శాతంపైగా ఎంఆర్ వ్యాక్సిన్

**నాగాయలంక:** నాగాయలంక పీహెచ్‌సీ పరిధిలోని తొమ్మిది సబ్‌సెంటర్లలో 60 శాతంపైగా ఎం.ఆర్ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారి డి.జయసుధ తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో 15 సంవత్సరాలలోపు పిల్లలు 9,223 మంది ఉండగా, ఇప్పటికీ 6,370మందికి టీకాలు వేశామన్నారు. 52 పాఠశాలలోను, 29 అంగన్‌వాడీ కేంద్రాల్లో 10 బృందాలు పాల్గొని వ్యాక్సిన్లు వేస్తున్నట్లు ఆమె చెప్పారు.

## లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే
# కోర్టు ద్వారానే జరిమానా

### మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సీతాపతి

**చల్లపల్లి:** లైసెన్సు లేకుండా వాహనం నడిపితే జరిమానా చెల్లించేందుకు ఇకపై కోర్టుకు రావాల్సి ఉంటుందని మచిలీపట్నం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) పి.సీతాపతి స్పష్టం చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం చల్లపల్లి, నడకుదురు కరకట్ట, అవనిగడ్డ తదితర ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేసి 8 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మే నుంచి లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన వారిని కోర్టుకు రప్పించి కోర్టు ద్వారా జరిమానాలు విధిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 160 మందికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఏ వాహనం అయినా లైసెన్సు లేకుండా నడపరాదని, అలా నడిపితే డ్రైవరుతోపాటు యజమానిపై సైతం కేసునమోదు చేస్తామని, ఇరువురూ కోర్టుకు రావాల్సి ఉంటుందన్నారు. గతంలో వాహన తనిఖీ సమయంలోనే జరిమానాలు విధించేవారమని చెప్పారు. స్కూల్ బస్సులు అటెండర్ లేకుండా నడిపితే డ్రైవర్‌పైనా, యాజమాన్యంపైనా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్లకు పరజాలు కట్టకుండా వెళితే రూ.1000 నుంచి రూ.2000 వరకు అపరాధ రుసుం విధిస్తున్నట్లు తెలిపారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హయ్యర్ బస్సు డ్రైవర్లపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. లైసెన్సులు లేకుండా ట్రాక్టర్ నడుపుతున్నందుకు నాలుగు కేసులు, అధికంగా ప్రయాణికులను ఎక్కించుకున్నందుకు, లైసెన్సులు లేనందుకు మరో నాలుగు ఆటోలపై కేసులు నమోదు చేసినట్లు ఎంవీఐ సీతాపతి వివరించారు.

# వరుస పద్ధతిలో నాట్లు ఎంతో మేలు



వరుస క్రమంలో నాట్లు వేస్తున్న కూలీలు

**మోపిదేవి:** వరిపంటలో సాధారణ పద్ధతి కంటే వరుస పద్ధతిలో నాట్లు వేయటం ద్వారా పంటకు ఎంతో మేలు జరుగుతుందని వ్యవసాయ అధికారులు సూచించారు. సాధారణ విధానంలో ఎకరాకు ఐదు సెంట్ల నారును ఒత్తుగా నాటుతారు. వరుస పద్ధతి ద్వారా మొక్కకు....మొక్కకు 20 సెంటిమీటర్ల దూరం ఉండటంతో గాలి, వెలుతురు ధారాళంగా వ్యాపించి తెగుళ్ల బారి నుంచి తట్టుకుంటుందని అధికారులు సూచించారు. మండలంలోని పెదప్రోలు, కొక్కిలిగడ్డ, మోపిదేవి, కె.కొత్తపాలెం గ్రామాల్లో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువ మంది రైతులు పద్ధతిలో నాట్లు వేస్తున్నారు. ఈ విధానం ద్వారా ఎకరాకు అదనంగా రూ.500 వ్యయం అయినప్పటికీ భవిష్యత్తులో తెగుళ్ల బారి నుంచి పంటను రక్షించుకోగలరని అధికారులు తెలిపారు.

# బెల్టుషాపుల నిరోధానికి సహకరించండి

**మోదుమూడి (అవనిగడ్డ రూరల్):** బెల్టుషాపుల నిరోధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.రమేష్ కోరారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో శనివారం సాయంత్రం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించటం చట్టవిరుద్ధమన్నారు. ఈ కారణంగానే రాష్ట్ర ప్రభుత్వం బెల్టుషాపుల నిరోధానికి తగు చర్యలు తీసుకుంటుందన్నారు. బెల్టుషాపుల నిరోధానికి గ్రామస్థులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



మోదుమూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

# స్నేహభావంతో విద్యనభ్యసించాలి

### 'బాలభాను'లో ఘనంగా ఫ్రెషర్స్ డే



విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరిస్తున్న యాజమాన్యం

**కోడూరు:** విద్యార్థులు స్నేహభావంతో విద్యనభ్యసించాలని బాలభాను జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అద్దెపల్లి బాలచంద్ అన్నారు. శనివారం కళాశాల ఆవరణలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు, అధ్యాపకుల సూచనలు, సలహాలు పాటించి విద్యావంతులుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం 2016-17 విద్యాసంవత్సరానికి గానూ ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను దుశ్శాలువాలు, పూలమాలలతో అధ్యాపక బృందం ఘనంగా సత్కరించింది. ప్రిన్సిపాల్ జె.వి.వి.ఎస్.మూర్తి, కె.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 124 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు

**అవనిగడ్డ:** స్థానిక బీసీ బాలుర వసతిగృహం విద్యార్థులకు వేకనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి కుంభా నవీన ఆధ్వర్యంలో శనివారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు భోజనం చేసే ముందు క్రమం తప్పకుండా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. అనంతరం 124 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.హెచ్‌డబ్ల్యూవో షేక్ నజీర్ పర్యవేక్షించారు.



చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నవీన

**యోగా శిక్షణ :** వసతిగృహం విద్యార్థులకు హెచ్‌డబ్ల్యూవో షేక్ నజీర్ ఆధ్వర్యంలో యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి నిత్యం ఉదయం 6 నుంచి గంటపాటు యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 'నారాయణ'లో బ్లూకలర్ డే!



స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం బ్లూ కలర్ డే వేడుక జరిగింది. ఈ సందర్భంగా పిల్లలందరూ బ్లూకలర్ దుస్తులు ధరించి విశేషంగా ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ గౌతమ్ పిల్లలందరికీ బ్లూ కలర్ విశిష్టతను తెలియజేశారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **-అవనిగడ్డ**



తహసీల్దార్ కార్యాలయంలో విధులకు హాజరైన ఉద్యోగులు

## సెలవు రోజునా విధుల్లో అధికారులు

**నాగాయలంక:** అత్యవసర సేవల విభాగంలో తహసీల్దార్ కార్యాలయం ఒకటి. ప్రభుత్వ సెలవైనా.. అవసరమైతే దానిని రద్దు చేసుకొని అధికారులు, సిబ్బంది విధులకు హాజరు కావాల్సిందే! వాస్తవంగా రెండో శనివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు. అయినా నాగాయలంక తహసీల్దార్ కార్యాలయంలో పలు పెండింగ్ ఫైళ్లు ఉండటంతో రెండో శనివారం తహసీల్దార్, డీటీవోతోపాటు ఇతర అధికారులు, సిబ్బంది విధుల్లో నిమగ్నమయ్యారు. ఒక వైపు జిల్లా అధికారుల వీడియో కాన్ఫరెన్సు పేరుతో పనిభారం పెరగటంతో సెలవుల్లో కూడా విశ్రాంతి లేకుండా పనిచేయాల్సి వస్తుందంటున్నారు ఉద్యోగులు.

## పెట్టుబడి తగ్గే విధానాలపై దృష్టిసారించాలి

● రైతులకు వ్యవసాయ కళాశాల విద్యార్థుల సూచన

**మోపిదేవి:** వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగాంచిన మండలంలోని లంక గ్రామాల రైతులు పెట్టుబడులు తక్కువగా అయ్యే నూతన విధానాలపై దృష్టిసారించాల్సిన అవసరముందని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు చెప్పారు. క్షేత్రస్థాయి సందర్శనలో



అరటి, కంద తోటలను పరిశీలిస్తున్న విద్యార్థులు

భాగంగా శనివారం మోపిదేవివార్పు వద్ద వాణిజ్య పంటలను విద్యార్థులు పరిశీలించారు. అరటితోటలో అంతర్‌పంటగా సాగు చేసిన కంద, చెరకు తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కంద తోటలో విత్తనాలు కూలీలతో నాటడం, బయట మార్కెట్‌లో కొని తీసుకురావటం కంటే సొంతంగా రైతులే విత్తనాలను సేకరించుకోవటం మేలైన విధానమన్నారు. అరటి, చెరకు తోటల్లో వాతావరణ పరిస్థితులకనుగుణంగా యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు.

## నూతన వధూవరులకు అమ్మ కానుకలు

**పెదప్రోలు (మోపిదేవి):** పెదప్రోలు అద్దంకి నాంచారమ్మ సన్నిధిలో వివాహం చేసుకున్న నూతన వధూవరులకు రూ.10 వేల విలువ గల కానుకలను ఆలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి కె.వి.ఎన్.కె.కోటేశ్వరరావు అందజేశారు. మండలంలోని బండికోళ్ల లంకకు చెందిన బండికోళ్ల వెంకటేశ్వరరావుకు ఘంటసాల మండలం చిట్టూర్పుకు చెందిన నాగకన్యతో శనివారం ఉదయం అమ్మ సన్నిధిలో వివాహం జరిగింది. కానుకలుగా పట్టువస్త్రాలు, బంగారు మంగళసూత్రం, కాలిమెట్టెలను వధూవరులకు అందజేశారు. సర్పంచ్ నాదెళ్ల రమాదేవి, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

## పెదప్రోలులో అస్సాం కళాకారుల నృత్యప్రదర్శన రేపు

**పెదప్రోలు (మోపిదేవి):** మండలంలోని పెదప్రోలులో ఈ నెల 14న అస్సాం రాష్ట్రానికి చెందిన కళాకారులచే బాంగ్రా నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. న్యూఢిల్లీ కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో పెదప్రోలు పంచాయతీ సౌజన్యంతో ఏర్పాటు చేయనున్న ఈ నృత్యప్రదర్శన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళావేదికపై సాయంత్రం 5 గంటలకు ప్రారంభించనున్నట్లు చెప్పారు. సాహిత్య అకాడమీ కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు, అకాడమీ సభ్యులు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.





మండల సమాఖ్య కార్యాలయం, ప్రజాశక్తినగర్ వద్ద విద్యుత్ తీగల కింద నాటుతున్న మొక్కలు. మోపిదేవి వార్పు వద్ద జాతీయ రహదారి పక్కనే నాటిన మొక్కలు

# మొక్కుబడిగా మొక్కలు నాటుతున్నారు!

**అధికారుల అనాలోచిత నిర్ణయం, అవగాహన లోపంతో చేసే పనుల వల్ల ప్రభుత్వ నిధులు వృధా అవుతున్నాయి. పర్యవేక్షణ లేకుండా వేలాది రూపాయల విలువ చేసే మొక్కలను జాతీయ రహదారి చెంతన, విద్యుత్ హైటెన్షన్ తీగల కిందిభాగాన నాటుతుండడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెరిగి పెద్దవయితే ప్రమాదాలు జరుగుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలుగని ప్రదేశాల్లో నాటాలని విజ్ఞప్తి చేస్తున్నారు.**

- అధికారుల అవగాహన లోపం
- విద్యుత్ తీగల కింద నాటుతున్నవైనం
- కొరవడిన పర్యవేక్షణ
- ఆందోళనలో గ్రామస్థులు
- భవిష్యత్‌లో ప్రమాదమంటూ ఆవేదన

**(మోపిదేవి)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం-మనం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రహదారులకిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా మండలంలో 13 పంచాయతీలలో 22 కిలోమీటర్ల మేర 9200 మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి మొక్కలు నాటే బాధ్యతను ఇందిరాక్రాంతి పథం అధికారులకు అప్పగించారు. మోపిదేవి పంచాయతీ పరిధిలో రెండు కిలోమీటర్ల మేర 800 మొక్కలను నాటేందుకు అధికారులు సిద్దమై పూర్తి అవగాహన లోపంతో ప్రధాన జాతీయ రహదారికిరువైపులా కనీసం రెండు అడుగుల దూరం కూడా లేకుండా విలువైన మామిడి, జామ మొక్కలను భట్టువాని చెరువు నుంచి మోపిదేవి వార్పు వరకు 216ఏ జాతీయ రహదారి వెంబడినాటుతున్నారు. రహదారి వెంబడి సాధారణ.. హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నప్పటికీ వాటి కింది భాగంలోనే స్తంభాల పక్కనే మామిడి, జామ, చింత, వేప, కొబ్బరి మొక్కలను కూలీలు వారి ఇష్టానుసారంగా నాటుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా విద్యుత్ వైర్ల చెంత మొక్కలు నాటడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కలు పెద్దవి అయితే విద్యుత్ తీగలకు తగిలి ప్రమాదాలు సంభవిస్తాయని, వేరే ప్రాంతాల్లో నాటేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రహదారి మార్గం భవిష్యత్‌లో విస్తరణ చేపడితే మొక్కల పరిస్థితి ఏమిటంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. మొక్కుబడిగా కాకుండా భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగని ప్రాంతాల్లో మొక్కలు నాటాలని ప్రజలు కోరుతున్నారు.

**వేరేచోట నాటిస్తాం**
**బి.రమేష్, ఏపీఎం**

ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలను రహదారికి మీటర్ దూరంగా నాటాలని, విద్యుత్ స్తంభాలకు, వైర్ల కింద నాటవద్దని సూచించాం. ఒక వేళ నాటినట్లైతే వాటిని అక్కడి నుంచి తొలగించి వేరొకచోట నాటిస్తాం.

## గీతామందిరంలో కృష్ణాష్టమి వేడుకలు 15న

**అవనిగడ్డ:** స్థానిక లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలోని గీతామందిరంలో ఈ నెల 15న కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త యర్రంశెట్టి శ్రీహరిబాబు శనివారం తెలిపారు. అదే రోజు ఉదయం 7 గంటల నుంచి అర్చకుడు దీవి నరసింహమూర్తి ఆధ్వర్యంలో స్వామివార్లకు సహస్రధారలతో పంచామృతాభిషేకం, సహస్ర కుంకుమార్చనలు, విశేష పూజలు నిర్వహిస్తారని చెప్పారు. 6 గంటలకు ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

**ముస్తాబవుతున్న శ్రీకృష్ణమందిరం**

**అవనిగడ్డ రూరల్:** కృష్ణాష్టమి వేడుకలకు పురస్కరించుకుని వేకనూరులో శ్రీకృష్ణమందిరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ప్రతి ఏడాది ఆలయ ప్రాంగణంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది.

## ఆకట్టుకున్న కృష్ణుడి వేషధారణలు

**అవనిగడ్డ:** స్థానిక శ్రీచైతన్య హైస్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గోపికలు, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో



కృష్ణుడి వేషధారణలో నృత్యం చేస్తున్న చిన్నారులు

అలరించాయి. ఉట్టి కొట్టేందుకు కృష్ణుడి వేషధారణలో పలువురు పోటీ పడ్డారు. తొలుత చిన్నారులు శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రిన్సిపాల్ ఫణికమలాకర్ పర్యవేక్షించారు.

## భక్తిశ్రద్ధలతో విష్ణుసహస్రనామ పారాయణ

**వేకనూరు (అవనిగడ్డరూరల్):** వేకనూరు సంతాన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో విష్ణుసహస్రనామ పారాయణం గావించారు. అర్చకుడు దీవి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. కాగా, శ్రీనివాస అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో 70 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. తుంగల శ్రీనివాస పెరుమాళ్లు పర్యవేక్షించారు.



పారాయణం చేస్తున్న మహిళలు

## సంప్రదాయబద్ధంగా సత్యసాయి వ్రతాలు

**అవనిగడ్డ:** స్థానిక ఏడో వార్డులోని సత్యసాయి భజన మందిరంలో శనివారం సామూహిక సత్యసాయివ్రతాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అవనిగడ్డకు చెందిన 60 మంది దంపతులు సత్యసాయివ్రతాలను నిర్వహించారు. బండి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి జిల్లా అధ్యక్షుడు మూర్తి, సనకా చెన్నకేశవయ్య, పలువురు భక్తులు పాల్గొన్నారు.



వ్రతంలో పాల్గొన్న దంపతులు

## అంధత్వ నిర్మూలనే ధ్యేయం

**చల్లపల్లి :** ప్రపంచ వ్యాప్తంగా అంధత్వ నిర్మూలనే ధ్యేయంగా లయన్స్‌క్లబ్ పనిచేస్తోందని క్లబ్ అధ్యక్షుడు అడపా గురవయ్య అన్నారు. శనివారం స్థానిక కోమలానగర్ లయన్స్ కార్యాలయంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. అడపా రాంబాబు, కుమార్తె రమ్యశ్రీ లక్ష్మీ ఆర్థిక సహకారంతో పాలకొల్లు రాధారమణ్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు 50 మంది రోగులకు కంటి పరీక్షలు చేశారు. ఆపరేషన్లు అవసరమైన 14 మందికి గూడూరులో ఉచితంగా చేయించనున్నట్లు గురవయ్య చెప్పారు. క్లబ్ కార్యదర్శి కిషోర్, ప్రసాద్, సాయిబాబు పాల్గొన్నారు.

## డీలర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ఘంటసాల:** మల్లంపల్లిలో రేషన్‌షాపు నిర్వహించేందుకు డీలర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు పేర్కొన్నారు. పోస్టును ఓసీ జనరల్‌కు కేటాయించినట్లు చెప్పారు. పదో తరగతి చదివి 18 సంవత్సరాలు పైబడి.. 40 సంవత్సరాల లోపు ఉన్న వారు అర్హులన్నారు. దరఖాస్తులు ఆగస్టు 26 తేదీలోగా తహసీల్దార్ కార్యాలయంలో స్వయంగా గానీ, రిజిస్టర్ పోస్టు ద్వారాగానీ అందజేయాలన్నారు. 30న మచిలీపట్నం ఆర్డీవో కార్యాలయంలో పరిశీలించటం జరుగుతుందన్నారు. 31న రాత పరీక్ష జరుగుతుందన్నారు.

## తీర ప్రాంతాలకు తాగు, సాగునీరు అందించండి

**కోడూరు:** కోడూరు, నాగాయలంక మండలాల పరిధిలోని సముద్రతీర ప్రాంత గ్రామాలైన ఊటగుండం, బసవన్నపాలెం, రామకృష్ణాపురం, హంసలదీవి, పాలకాయితిప్ప, సొర్లగొంది, సంగమేశ్వరం, గుల్లలమోద తదితర గ్రామాల ప్రజలకు తాగు, సాగునీరు పూర్తిస్థాయిలో అందించాలని జనసేన కార్యకర్త రాయపూడి వేణుగోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయా గ్రామాల్లో ప్రధాన పంటకాలువలు, సాగుభూములను పరిశీలించారు. ఈ సందర్భంగా రాయపూడి మాట్లాడుతూ, జూన్ మొదటివారంలోనే అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృత ప్రచారాలు చేసి ఎన్నడూ లేనివిధంగా పట్టిసీమ ద్వారా కాలువల చివరి భూములకు సైతం సాగునీరందిస్తామని ప్రగల్భాలు పలికారని అన్నారు. సాగునీటి మాట సంగతి అటుంచి తాగునీటికే ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధాన పంటకాలువల్లో సాగునీరు పంట భూములు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారయంత్రాంగం పూర్తిస్థాయిలో పరిశీలించి గ్రామాలకు సాగు, తాగునీరు అందేలాచర్యలు తీసుకోవాలని కోరారు.



ఈస్ట్‌చానల్ 14వ నెంబర్ పంటకాలువ దుస్థితిని చూపుతున్న రాయపూడి

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు, జరిమానా



వాహనదారులను పరీక్షిస్తున్న ఎస్సై సత్యనారాయణ

**ఘంటసాల:** మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేయటంతోపాటు జైలు శిక్ష, జరిమానా విధించటం జరుగుతుందని ఘంటసాల ఎస్సై సత్యనారాయణ పేర్కొన్నారు. ఘంటసాల సత్రం సెంటర్‌లో శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలైలో 27 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, 21 మందికి జైలు శిక్ష విధించారని తెలిపారు. ఆగస్టులో ఇప్పటికీ 28 మందిపై కేసులు నమోదు కాగా, 13 మందికి జైలు శిక్ష విధించారన్నారు. మద్యం తాగి వాహనం నడపటం చట్టరీత్యా నేరమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్నా, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# అట్టహాసంగా.. దసరా ఉత్సవాలు

- లక్ష కుంకుమార్చన టికెట్లు రుసుములో మార్పు లేదు
- నాలుగుకోట్లకు పైగా వ్యయం
- ఎక్కడా దుబారా చేసేది లేదు
- భక్తులకు అసౌకర్యం కలిగించం
- దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఏవో ఎ.సూర్యకుమారి

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** రానున్న దసరా ఉత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహిస్తామని దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎ.సూర్యకుమారి చెప్పారు. దసరా ఉత్సవాలలో నిర్వహించే ప్రత్యేక లక్ష కుంకుమార్చన రుసుములలో ఎటువంటి మార్పు లేదని తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఊరేగింపులలో ప్రత్యేకత కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. శనివారం ఆమె ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో దసరా ఉత్సవాలు, ఇతర అంశాలపై మాట్లాడారు...

**? ఈసారి దసరా ఉత్సవాల్లో ప్రత్యేకతలేమైనా ఉన్నాయా**

● ఈసారి దసరా ఉత్సవాలలో ప్రత్యేకతలు తప్పనిసరిగా ఉంటాయి. ఉత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ముఖ్యంగా ఈసారి కొండపై ఉన్న చండీశ్వరుడి ఉత్సవ మూర్తిని కూడా ఊరేగింపులోకి తీసుకురావాలని అనుకుంటున్నాం. ఇంతవరకు చండీశ్వరుడి ఉత్సవ మూర్తిని ఎవరూ ఊరేగింపులోకి తీసుకురాలేదు. ప్రత్యేకంగా ఊరేగింపులో వినియోగించేందుకు కంచి నుంచి ప్రత్యేకమైన గొడుగులు, పూణే నుంచి కూడా ప్రత్యేకమైన గొడుగులను తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. పశ్చిమబెంగాల్ నుంచి గర్బ నృత్య బృందాన్ని కూడా రప్పించి ప్రదర్శన ఇప్పించాలని చూస్తున్నాం. అర్జున వీధిలో ఉత్సవాన్ని ధూమ్ ధామ్‌గా నిర్వహించాలని అనుకుంటున్నాం. కోలాట బృందాలు, ఇతరత్రాకళాబృదాలను పెద్ద సంఖ్యలో రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం... తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అనుకుంటున్నాం, లేజర్‌షో నిర్వాహకులతో కూడా మాట్లాడుతున్నాం.

**? దసరా ఉత్సవాలలో లక్షకుంకుమార్చన రుసుములను నిర్ణయించారా**

● దసరా ఉత్సవాల్లో లక్ష కుంకుమార్చన రుసుములు కిందటేడాదివే. ఈ వారంలోనే ఆన్‌లైన్‌ద్వారా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించడానికి ప్రయత్నిస్తున్నాం. మరోవైపు మీ సేవా కేంద్రాల వారితో కూడా సంప్రదిస్తున్నాం. వారితో ఒప్పందం కుదిరితే, ఆలయంలో ప్రతి షిఫ్ట్‌కు ఎంతమంది భక్తులను అనుమతించగలమో చూసి ఆమేరకు టికెట్లను బుకింగ్‌కోసం విడుదల చేయాలని చూస్తున్నాం. టికెట్ బుకింగ్ కోసం భక్తులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటాం. దీని పై ఇంకా ఆలోచన చేస్తున్నాం. లక్ష కుంకుమార్చన ప్రత్యేక రుసుం సాధారణ రోజుల్లో రూ.3000. మూల నక్షత్రం నాడు రూ.5000 చొప్పున రుసుం ఉండనున్నది. ఒక్కో షిఫ్ట్‌కు 200 నుంచి 250మంది దంపతులను అనుమతించే అవకాశం ఉంటుంది.

**? దసరా ఉత్సవాలలో ఎంత మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు**

● సాధారణంగానే ఇప్పుడు రోజుకు 30 వేలమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఇటీవల ముగిసిన శాకంబరీ ఉత్సవాలలో చివరిరోజున 55 వేల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. శుక్ర, ఆదివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.ఈ దృష్ట్యా దసరా ఉత్సవాలలో కనీసం రోజుకు లక్షమంది వస్తారని అంచనా వేస్తున్నాం.

**?రూ.300 టికెట్ ధరను తగ్గిస్తున్నారా**

● ఇటీవల జరిగిన శాకంబరీ ఉత్సవాల సమయంలో కొందరు భక్తులు రూ.100 టికెట్ కొనుగోలు చేసి దర్శనం చేసుకుని, అమ్మవారిని మరింతగా చూడాలన్న ఆసక్తితో రూ.300 టికెట్ కొనుగోలు చేసి అమ్మవారి దర్శనానికి వెళ్ళారు. భక్తులు రూ.300 రుసుంకు అలవాటుపడ్డారు. వాస్తవంగా కిందటిసారి రుసుం రూ.500 చేయాలని అనుకున్నాం. అయితే ఒత్తిడి రావడంతో రూ.300 చేశాం. దీనిపై ప్రభుత్వమే ఉత్తర్వులు ఇచ్చింది. మేం పెం చింది కాదు. ఆనాడు ప్రిన్సిపల్ సెక్రటరీ కూడా నోటిమాటగా రూ.300కు ఆమోదం తెలిపారు. దానిపై ఇంతవరకు రాతపూర్వకంగా ఏదీ లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే రూ.300 టికెట్‌ను కొనసాగించాలనే అనుకు ంటున్నాం, భక్తులు కూడా అలవాటుపడ్డారు. ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటే దానిని అమలు చేస్తాం..

**?అమ్మవారి హుండీ ఆదాయం పెరిగిందా?**

● అమ్మవారి హుండీ ఆదాయం గతం కంటె పెరిగింది, వాస్తవంగా ఆలయానికి ఆదాయం హుండీ, టికెట్ దర్శనాల ద్వారానే ఎక్కువగా వస్తుంది. హుండీ ఆదాయం సగటున రోజుకు 5 నుంచి 6 లక్షల మేరకు వస్తోంది, దసరా ఉత్సవాలలో మరింత పెరగవచ్చు. శాకంబరి ఉత్సవాలలో టికెట్ దర్శనం ద్వారా రూ.20లక్షలు ఆదాయం వచ్చింది. దసరా ఉత్సవాలలో మరింతగా భక్తులు టికెట్ కొనుగోలు చేస్తారనుకోవచ్చు.

**?అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మార్పులున్నాయా**

● అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మార్పులు ఏమీ చేయడం లేదు. కిందటేడాది అన్నపూర్ణాదేవి అలంకారం రోజున 55 వేల మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈసారి మరింత మందికి అన్నప్రసాద వితరణ జరుగుతుంది. వాస్తవంగా ఎక్కువ మందికి భోజనం ఏర్పాటు చేయాలంటే ఇప్పుడు డిపాజిట్లపై వస్తున్న వడ్డీ సరిపోదు. అప్పటికి కిందటసారి నిధులను డైవర్ట్ చేశాం.

**? దసరా ఉత్సవాల వ్యయం నాలుగు కోట్లకు పైగా అంటున్నారు కదా**

● దసరా ఉత్సవాల వ్యయం నాలుగు కోట్ల రూపాయలకు పైగానే అవుతుంది. పోలీసు బందోబస్తుకు సుమారు కోటి రూపాయలు, కార్పొరేషన్ వారు పారిశుధ్యం నిర్వహించింది వారికి కోటి రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. మిగతావి క్యూలకని, ఇతరత్రా వాహనాల ఏర్పాటుకని ఉంటాయి. ఎక్కడా ఒక్క రూపాయి కూడా వృధా కానివ్వబోం. అన్ని విషయాలను కూడా ట్రస్ట్‌బోర్డుతో చర్చించాకే అమలు చేస్తాం. విజయవాడ ఆర్టీసీ బస్సుస్టేషన్‌లో ఎంక్వయిరీ ఆఫీసును పెట్టబోతున్నాం, అద్దె విషయంలో ఆర్టీసీ అధికారులతో చర్చిస్తున్నాం. దసరాలలో భక్తులను మహామండపంలోంచి కూడా కొండపైకి పంపించాలని అనుకుంటున్నాం. మహామండపంలో కొన్ని మార్పు లు చేస్తున్నాం. ఆరో ఆంతస్తును ఖాళీ చేయించి భక్తులు వచ్చేందుకు వీలుగా రూపొందిస్తున్నాం. హై స్పీడ్ లిఫ్టులు కూడా సిద్ధమవుతున్నాయి.

## పవిత్రోత్సవాలు ప్రారంభం



**వన్‌టౌన్ :** దుర్గగుడిలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. అందులో భాగంగా శనివారం ఆలయశుద్ధి, అమ్మవారి స్నపనాభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠాపన, మండప దేవతాహవనములు, కూష్మాండహోమాలు నిర్వహించగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.సూర్యకుమారి పవిత్రోత్సవ పూజాధికాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కె.సూర్యలత, సీహెచ్ సాంబసుశీలాదేవి, జి.పద్మశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశాలు

- 'డిక్కి' దక్షిణ భారత అధ్యక్షుడు రవికుమార్




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నల్లా రవికుమార్

**గుంటూరు (సంగడిగుంట):** దళితులు పారిశ్రామికంగా ఎదిగేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని డిక్కి (దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ) దక్షిణ భారత అధ్యక్షుడు నల్లా రవికుమార్ అన్నారు. శనివారం అరండల్‌పేటలో డిక్కీ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో దళితులకు ఉన్న వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ రాయితీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవికుమార్ మాట్లాడుతూ పట్టు పరిశ్రమలో ఉన్న పథకాలు దళితులకు ఉన్న అవకాశాలు, రాయితీలు, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లో వెండర్ రిజిస్ట్రేషన్ వలన దళితులకు కలిగే లాభాలు, ఉపయోగాలు తెలిపారు. జౌళిశాఖలో ఉన్న పథకాలు దళితులకు కోటి రూపాయల వరకు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా బ్యాంకులు ఎలా ఇస్తాయనేదానిపై వివరణ ఇచ్చారు. ప్రాజెక్టు రిపోర్టు ఎలా తయారు చేయాలి.. నాలుగు శాతం ప్రొక్యూర్‌మెంట్ పాలసీ దళితులకు ఏ విధంగా ఉపయోగపడేది పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల ఆనంద్ అధ్యక్షత వహించగా ఎన్‌ఎస్‌ఐసీ విజయవాడ మేనేజర్ రాఘవరావు, కె.చంద్రమౌళి, బాపూరావు, అజయ్‌కుమార్, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, 350 మంది దళిత ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఛార్జీలకు పార్శిల్, కొరియర్ సర్వీస్

**ఆర్టీసీ విజయవాడ జోన్ ఈడీ వెంకటేశ్వరరావు**

**బస్‌స్టేషన్ (వన్‌టౌన్) విజయవాడ :** ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ అభివృద్ధితో పాటు, ప్రజలకు తక్కువ ఛార్జీలతో వివిధ రకాల సరుకులు, కవర్లను ఆర్టీసీ పార్శిల్ కొరియర్ సర్వీస్ ద్వారా రవాణా చేస్తుందని ఆ సంస్థ విజయవాడ జోన్ ఈడీ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం నగరంలో రాజీవ్‌గాంధి హోల్‌సేల్ మార్కెట్‌లో రెండు బ్రాంచ్‌లు, ఆటోనగర్‌లో ఒక బ్రాంచ్, విద్యాధరపురం ఆర్టీసీ డిపో ఆవరణంలో ఒక నూతన కార్యాలయాన్ని ఇడి ఎన్.వెంకటేశ్వరరావు, ఆర్ఎం పి.వి.రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడీఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా రవాణాలో అగ్రగామి సంస్థయైన ఎపిఎస్ ఆర్టీసీ ఇప్పుడు తక్కువ చార్జిలకు సరుకులు, కొరియర్ రవాణాతో ప్రముఖ పాత్ర వహించబోతోందని అన్నారు. పార్శిల్స్, కవర్లు, వివిధ రకములైన సరుకులను అత్యంత పదిలంగా అతితక్కువ ఖర్చుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుందని తెలిపారు. పార్శిల్ రవాణాకు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉచిత బీమా సౌకర్యము కూడా కలదని, కాంట్రాక్ట్ పద్ధతిపై సూపర్ లగ్జరీ బస్సుల డిక్కీలు ఎసి బస్సులలో దిగువన గల లగేజి కంపార్ట్‌మెంట్లు, హైర్‌బస్సులు, తెలుగు, వెలుగు బస్సుల టాపులు సరుకుర వాణాకు లీజుకు ఇవ్వనున్నట్టు ఈడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపివి.రామారావుతో పాటు ఇడి (కమర్షియల్) ఆర్.శశిధర్, సీటీఎం (కార్గో), గోపినాథ్‌రెడ్డి, డీసీటీఎంలు నాగేంద్రప్రసాద్, మూర్తి, శ్రీరాములు, కార్గో ఏటీఎం అనగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఈడీ వెంకటేశ్వరరావు



పవిత్ర సంగమంలో నవహారతులిస్తున్న అర్చకులు



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా

# పవిత్ర సంగమంలో వైభవంగా నిత్య నవహారతులు

**పవిత్రసంగమం(ఇబ్రహీంపట్నం), ఆగస్టు 12 :** పవిత్ర సంగమంలో ప్రత్యేక నిత్య నవహారతులు వైభవంగా నిర్వహించారు. కృష్ణా, గోదావరి సంగమ ప్రదేశం వద్ద గత ఏడాది ఇదే రోజు పవిత్ర నవ హారతులు ప్రారంభించిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు విజయవాడ దుర్గామల్లేశ్వర దేవస్థానం పర్యవేక్షణలో శనివారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర సంగమం పవిత్ర నిత్య హారతులు సమీపంలో ఓంకారం, శివ లింగాకరంలో నూనె దీపాలు వెలిగించారు. 365 మంది మహిళలతో నృత్యాల కోలాటాల ప్రదర్శన నిర్వహించారు. దుర్గామాతకు కళాకారిణిలు పుష్పాంజలి సమర్పించారు. కూచిపూడి, భరతనాట్య నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు. పవిత్ర హారతులు వీక్షించేందుకు పరిసర గ్రామాల నుంచే కాకుండా విజయవాడ నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

### ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం ప్రాంతాన్ని భవిష్యత్తులో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు అన్నారు. ప్రత్యేక నవ హారతుల కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో పాటు ఆయన పాల్గొనారు. ఈ సందర్భంగా మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ త్వరలో పవిత్ర సంగమంలో టీడీడీ ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రంను కూడ నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను సంతరించే విధంగా తయారు చేయనున్నట్లు తెలిపారు. ఉత్తరాదిన గంగా, యుమన ప్రదేశాలకు ఎంతటి ప్రాముఖ్యత ఉందో అదే మాదిరిగా తయారు చేసేందుకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల నీటి ప్రాముఖ్యత పవిత్ర సంగమం విశిష్టతను ప్రజల్లోకి తీసుకవెళ్లే విధంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. నిత్య హారతులు అనేవి నిరాంటంకంగా కొనసాగుతాయని అన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు ముఖ్యమంత్రి అపరభగీరథుడుగా పట్టీసీమ పూర్తి చేసి గోదావరి జలాలు తీసుకురావటం వల్ల నేడు కృష్ణమ్మ కళకళ లాడుతూ ప్రజల దాహార్తిని, సాగు నీటి అవసరాలను తీర్చుతుందన్నారు. నదీమతల్లులకు నిత్య హారతులు కొనసాగించటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ, దుర్గామల్లేశ్వర దేవస్థాన చైర్మన్ గౌరంగబాబు, టీడీపీ నాయకులు జంపాల సీతారామయ్య, మల్లెల అనంత పద్మనాభరావు, దుర్గామల్లేశ్వర దేవస్థాన ఈవో సూర్యకుమారి పాల్గొన్నారు.

# చల్లపల్లికి ఢిల్లీ పోలీసులు

### క్రైమ్ బ్రాంచ్ అదుపులో మాతంగి కృష్ణమోహన్



చల్లపల్లి స్టేషన్ నుంచి మాతంగి కృష్ణమోహన్‌ను తీసుకువెళుతున్న ఢిల్లీ పోలీసులు (సర్కిల్‌లోని వ్యక్తి)

**చల్లపల్లి :** సైబర్ నేరం విచారణకు ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు శనివారం చల్లపల్లి వచ్చారు. నైజీరియన్ ఫ్రాడ్‌గా పిలవబడే ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి చల్లపల్లి మండలం రాముడుపాలెం దళితవాడకు చెందిన మాతంగి కృష్ణమోహన్‌ను అదుపులోకి తీసుకుని ఢిల్లీ తీసుకువెళ్లారు. రెండు కోట్ల రూపాయల స్కాంకు సంబంధించి కృష్ణమోహన్ బ్యాంక్ అకౌంట్ ద్వారా కొంత నగదు లావాదేవీలు జరగటం, స్నేహితులతో కలిసి ఢిల్లీలో కొన్ని రోజులు ఉండటం వంటి ఆధారాలతో క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నిందితుడి కోసం వచ్చినట్లు సమాచారం. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ఈ సైబర్ నేరంలో నిందితులుగా ఉండగా, ముంబయికి చెందిన వ్యక్తితో స్నేహం కారణంగా కృష్ణమోహన్ బ్యాంకు లావాదేవీలు జరిపినట్లు తెలుస్తోంది. ఢిల్లీ నుంచీ క్రైమ్ బ్రాంచ్ ఎస్‌ఐ, మరో ఇద్దరు పోలీసులు శనివారం చల్లపల్లి వచ్చి, స్థానిక పోలీసులతో కలిసి కృష్ణమోహన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకుంటున్నట్లు లిఖితపూర్వకంగా సమాచారం అందించి మచిలీపట్నం కోర్టులో హాజరుపరిచి అక్కడినుంచీ తీసుకువెళ్లారు. పదిమందికి పైగా కేసులో ఉన్నట్లు తెలుస్తోంది.

# పట్టిసీమతో డెల్టా రైతుల్లో సంతోషం

### పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని

**దుగ్గిరాల:** పట్టిసీమ కారణంగానే డెల్టా రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పేరు చెప్పుకొంటూ సంతోషంగా ఉన్నారని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని పేర్కొన్నారు. శనివారం దుగ్గిరాల మండలం మంచికలపూడిలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు. సాగర్ నుంచి నీరు రాకున్నా సీఎం చంద్రబాబు ముందుచూపు కారణంగా పట్టిసీమ నుంచి సకాలంలో నీరందించారని, డెల్టా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే నంద్యాలలో టీడీపీ అభ్యర్థిని గెలిపిస్తాయన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా చేస్తున్న జగన్ వాఖ్యలను ప్రజలు నమ్మబోరన్నారు. పొరుగు రాష్ట్రానికి చెందిన శశికళతో పోల్చుకుంటూ జగన్ చేసిన నేరాలకు ఆయనకు 400 ఏళ్ల జైలు శిక్షవేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న టీడీపీకి రానున్న అన్ని ఎన్నికల్లోనూ విజయం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

# ఆలయంలో అన్నదానానికి రూ.25 లక్షల విరాళం

● ప్రకటించిన నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ

**అమరావతి:** అమరేశ్వరాలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి నార్త్ అమెరికా తెలుగు సొసైటీ తరపున అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ రూ.25 లక్షల విరాళం ప్రకటించారు. ఆలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. గాలిగోపురం ఎదురుగా ఏర్పాటు చేసిన వాటర్ పౌంటేన్, భక్తుల విశ్రాంతి మందిరాన్ని ప్రారంభించి అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆదర్శవంతమైన రాజధానిని నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ అమరేశ్వరాలయంలో అన్నదానానికి విరాళం ప్రకటించిన మోహనకృష్ణ అభినందనీయులన్నారు. గుంటూరుకు చెందిన వ్యాపారవేత్త అడకా శ్రీనివాస్ రూ.లక్ష, మండల టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కొల్నాటి కోటయ్య రూ.లక్ష, విన్నకోట గోపాలరావు రూ.20వేలు ప్ర కటించారని తెలిపారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరెడ్డితో పాటు స్థానిక నాయకులు బలరాం, మల్లాది విష్ణు, జానీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పవిత్రోత్సవం..

అమరావతిలోని బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో శనివారం పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయినాయి. మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్ దంపతులు, నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ, ఈవో శ్రీనివాసరెడ్డితోపాటు ఆలయపాలక మండలి సభ్యుల పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.



వాటర్ ఫౌంటైన్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్, మోహనకృష్ణ తదితరులు

# రైతు సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి

### మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

**ఆంధ్రజ్యోతి, గుంటూరు:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలపై దృష్టి సారించి ఆత్మహత్యలను నిరోధించాలని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కోరారు. శనివారం గుంటూరులోని రైల్వే ఇనిస్టి ట్యూట్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు రణభేరీ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలోనే కాకుండా దేశ వ్యాప్తంగా రైతులు జీవనర్మరణ సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతోన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలకు ప్రస్తుత ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేసి రైతులకు అండగా నిలవాలన్నారు. ఆప్ రైతు సమస్యలపై దృష్టి పెట్టడం హర్షణీయమన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలకు రైతుల సమస్యలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు అప్పులు పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. అధికారంలోకి రాక ముందు ఒక మాట వచ్చాక మరో మాట మారుస్తూ రైతులను మోసగిస్తోన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నాయకుడు ఎర్నేని నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. మరో నాయకుడు కే విజయరావు మాట్లాడుతూ ఎంతో మంది నిపుణులు ఎన్నో రిపోర్టులు ఇచ్చినా వాటి అమలుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు సమస్యల కోసం తమ రైతు సంఘం న్యాయ పోరాటం చేస్తుందన్నారు. అనుమోలు గాంధీ మాట్లాడుతూ రాజధాని భూములపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కో-కన్వీనర్ పోతిన వెంకటరామారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సోమనాథ్ భారతి, కే రాధాకృష్ణ, చెవుల కృష్ణాంజనేయులు, డాక్టర్ టీ సేవకుమార్, జీ రంజిత్‌కుమార్, జయదేవ్, సత్యగాంధీ, శినిశెట్టి గుప్తా తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

# ఇస్కాన్ ఆలయంలో 15న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గాంధీనగర్(విజయవాడ) :** శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలు ఆగస్టు 15న ఉండవల్లి కరకట్ట వద్ద గల ఇస్కాన్ ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉపాధ్యక్షుడు శ్రీవాస్ నిమాయిదాసీ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవాల వివరాలను తెలియచేశారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారికి మంగళహారతి, శృంగారహారతి, శ్రీకృష్ణలీలామృత భాగవత ప్రవచనం, సంకీర్తనలు, రాజభోగ హారతి, ఫ్యాన్స్ డ్రస్ వేషధారణ, ఉట్టి ఉత్సవం, అభిషేకం, జన్మాష్టమి విశేష హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భారతదేశం సుసంపన్నంగా వుండాలని కోరుకుంటూ, సైనిక సోదరులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాధికదేవి దాసి, సురేంద్ర గోవింద దాసి పాల్గొన్నారు.



ఫార్మా విద్యార్థిని ప్రశ్నకు సమాధానం చెబుతున్న గౌతం సవాంగ్

## సాంకేతికత అందిపుచ్చుకోవాలి

- సీపీ గౌతం సవాంగ్

**జూపూడి(ఇబ్రహీంపట్నం) :** ఫార్మారంగంలో ఆధునిక సాంకేతికతను నేటి యువత అందిపుచ్చుకోవాలని విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ అన్నారు. టైకీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిమ్రా విద్యాసంస్థల ప్రాంగణంలో రెండోరోజు శనివారం సదస్సుకు గౌతంసవాంగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులనుద్ధేశించి ప్రసంగించారు. దేశంలో ఫార్మారంగం శరవేగంగా అభివృద్ధి చెందుతూ విద్యార్థులకు అపారమైన ఉపాధి అవకాశాలను కల్పించనున్నదన్నారు. ఏ రంగంలోనైనా వ్యక్తిగత సంరక్షణతో పాటు నిపుణుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇలాంటి ఫార్మోరియా సదస్సులు నిర్వహించిన టైకీ ఇన్నోవేషన్స్ నిర్వాహకులు అభినందనీయులన్నారు. సదస్సులో ఫార్మ రంగ నిపుణులు విద్యార్థులతో క్లినికల్ ఛాలెంజ్ తదితర అంశాలను చర్చించారు. ప్రముఖ ఆసుపత్రులు అపోలో, కేర్, దయానంద్ సాగర్, ఎంఎన్‌సీ కంపెనీలు ఉద్యోగ మేళా నిర్వహించారు. కార్యక్రమంలో టేకీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ భానుప్రతాప్, డాక్టర్ నరేన్, ఏసీపీ రామకృష్ణ, నిమ్రా విద్యాసంస్థల డైరెక్టర్ టి.నారాయణమూర్తి తదితరలు పాల్గొన్నారు.

## స్వర్ణభారత్ ట్రస్ట్‌లో కొత్త కోర్సులు

**ఆత్కూరు(ఉంగుటూరు) :** ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో యువతకు మూడు కొత్త కోర్సులు ఈ నెల 30న ప్రారంభించనున్నట్టు స్వశక్తి డైరెక్టర్ పి.శివకుమార్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ట్రస్ట్ ఆవరణలోని స్వశక్తి భవనంలో ఆంధ్రాబ్యాంక్, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణలో భాగంగా కొత్తకోర్సులకు బృందాలను ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. హోమ్ నర్సింగ్ కోర్సుకు పది ఉత్తీర్ణత ఉండి 18నుంచి 35 సంవత్సరాల వయస్సు యువతులు అర్హులన్నారు. శిక్షణ కాలం 60రోజులు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు ఇంటర్ ఉత్తీర్ణులైన 18నుంచి 30 సంవత్సరాల యువతీయువకులు అర్హులు. శిక్షణ కాలం 60రోజులు. కంప్యూటర్ హార్డ్‌వేర్ సర్వీసింగ్ కోర్సుకు పది ఉత్తీర్ణత ఉండి 18నుంచి35 సంవత్సరాల యువతి, యువకులు అర్హులన్నారు.శిక్షణకాలం 45రోజులు, ఉదయం 9.30నుంచి సాయంత్రం 5గంటలవరకు తరగతులు నిర్వహిస్తారనన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఆసక్తి గలవారు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమాచారం కోసం 08676-259665, 9440772382, 9440915708 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ఉద్దేశపూర్వకంగానే జగన్ అనుచిత వాఖ్యలు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్



**విజయవాడ :** విద్వేషాలను రెచ్చగొట్టేలా ముఖ్యమంత్రిపై ఉద్ధేశపూర్వకంగానే వైసీపీ అధినేత జగన్ అనుచిత వాఖ్యలు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నిక నేపథ్యంలో జగన్ వాఖ్యల వెనక కుట్ర దాగిఉందని అనుమానం వ్యక్తం చేశారు. నవ్యాంధ్ర రాజధాని శ్రామికుడిగా రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్న ముఖ్యమంత్రిపై కూట్రపూరిత వాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. జగన్ విద్వేషపూరిత వాఖ్యలపై సమగ్ర విచారణ చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు.

### వైసీపీ నేతలకు నైతిక విలువలు లేవు : లుక్కా

రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రులు దేవినేని ఉమా, యనలమలను విమర్శించే నేతిక విలువలు వైసీపీ నేతలకు లేదని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు లుక్కా సాయిరాం గౌడ్ అన్నారు. వైసీపీ నేతలు జోగి రమేష్, ఎమ్మెల్యే రోజా మంత్రులను విమర్శించి పబ్బం గడుపునే ప్రయత్నం చేస్తున్నరని మండిపడ్డారు. నిరంతరం ప్రజా సేవకు పాటు పడుతున్న తమ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర తెలుగు యవత కార్య నిర్వాహక కార్యదర్శి పోలవరపు చంద్రబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి కొత్తా నగేంద్రకుమార్, చందర్లపాడు నేతలు కట్టా అప్పారావు పాల్గొన్నారు.

భారీగా పోలీసులు.. రెవెన్యూ పహారా మధ్య..

# యాక్షన్ ప్లాన్..!



యంత్రాలతో ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

- భారీ బందోబస్తు నడుమ బందరు రోడ్డులో ఆక్రమణల తొలగింపు
- అధికారుల మూకుమ్మడి చర్యకు ఖంగుతిన్న బాధితులు
- రెండు రోజుల్లో తొలగింపు పూర్తి చేస్తామని ప్రకటన

**పెనమలూరు :** భూసేకరణ విషయమై బందరురోడ్డు విస్తరణలో భాగంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరను కాదని బాధితులు మొండిగా వ్యవహరించడంతో అధికార యంత్రాంగం శనివారం బలవంతంగా ఆక్రమణ తొలగింపు చేపట్టింది. భారీగా పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో పోరంకి నుంచి తాడిగడప వరకు బందరురోడ్డుకు ఇరువైపుల వున్న ఆక్రమణలు తొలగించారు. అధికారుల యాక్షన్ ప్లాన్‌కు ఖంగుతిన్న పలువురు బాధితులు కొందరు స్వార్థపరుల మాటలు నమ్మి మోసపోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పోరంకి గ్రామ పరిధిలో బందరురోడ్డు పక్కనున్న 383 మంది బాధితుల్లో ఎక్కువశాతం అధికారులతో చర్చలు జరిపి ప్రకటించిన ధర ప్రకారం నష్టపరిహారాన్ని అందుకున్నారు. వారిలో 108మంది మొండికేయడంతో జేసీ, సబ్‌కలెక్టర్, తాహసీల్దార్ పలు పర్యాయాలు వారితో చర్చలు జరిపారు. అయినప్పటికీ బాధితుల నుంచి వ్యతిరేకత రావడంతో యంత్రాంగం మొత్తం శనివారం ముకుమ్మడిగా వచ్చి ఆక్రమణలను తొలగించే పని చేపట్టారు. రెండ్రోజుల్లో తొలగింపు పనులు పూర్తిచేస్తామని ఎవరైనా స్వచ్ఛందంగా తొలగించుకొంటే మంచిదని అధికారులు పేర్కొన్నారు. నష్టపరిహారం పొందని బాధితులకు వారికి కేటాయించిన ధర ప్రకారం కోర్టులో జమ చేస్తామని బాధితులు కోర్టు నుంచే సొమ్ము తీసుకోవాల్సి ఉంటుందని తాహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు. తాడిగడప నుంచి సెంటర్ వద్ద తాతినేని గోపయ్య ట్రస్ట్ అకాడమి తొలగింపు వద్ద అధికారులతో కుటుంబ సభ్యులు వాదనకి దిగడంతో వారిని స్టేషన్‌కి తరలించారు. విధులకు అడ్డుతగిలితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ దామోదరావు హెచ్చరించారు.



తొలగింపును అడ్డుకుంటున్న యజమానులను నియంత్రిస్తున్న పోలీసులు

# రవాణా చేతికే.. ఆన్‌లైన్ ఫ్యాన్సీ నెంబర్లు

- ఈనెల 16 నుంచి 19 వరకు అందుబాటులో ప్రీమియం నెంబర్లు
- నిర్ణీత ఫీజు చెల్లించి నమోదు చేయించుకోండి : డీటీసీ మీరా ప్రసాద్

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ)**

ఆన్‌లైన్ సిరీస్ ప్రీమియం (ఫ్యాన్సీ) నెంబర్లు రవాణా శాఖ చేతికి చిక్కాయి. ప్రీమియం నెంబర్లను ఆన్‌లైన్ ద్వారా కేటాయిస్తుండటంతో సంస్థ భారీగా ఆదాయం కోల్పోతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల రవాణా అధికారుల విజ్ఞప్తులు ఎట్టకేలకు ఫలించాయి. ఆన్‌లైన్ సిరీస్ ప్రీమియం నెంబర్లను రవాణా శాఖ జారీచేసే అధికారాన్ని కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం కల్పించారు. బుధవారం నుంచి ఈ నెంబర్లను రవాణాశాఖ అధికారులు అందుబాటులో ఉంచుతున్నారు. ప్రీమియం నెంబర్ల పట్ల ఆసక్తి కలిగిన వాహనదారులు నిర్ణీత ఫీజు చెల్లించి నమోదు చేసుకోవచ్చని కృష్ణా డీటీసీ ఈ మీరా ప్రసాద్ తెలిపారు. పోటీ ఏర్పడితే మోటార్ వెహికల్ రూల్ 81 ప్రకారం ఆక్షన్ నిర్వహిస్తామని, అత్యధికం మొత్తం కోట్‌చేసిన వారికి నెంబర్‌ను కేటాయిస్తామని చెప్పారు. తేదీల వారీగా అందుబాటులో ఉండే నెంబర్లను ప్రకటిస్తున్నామని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

### కృష్ణాజిల్లాకు కేటాయించిన ప్రీమియం సిరీస్‌లు ఇవే ..

| | |
|---|---|
| విజయవాడ | - ఏపీ 16 డీఆర్ |
| గుడివాడ | - ఏపీ 16 డీఎస్ |
| నందిగామ | - ఏపీ 16 డీయూ |
| మచిలీపట్నం | - ఏపీ 16 డీటీ |
| నూజివీడు | - ఏపీ 16 డీవీ |
| జగ్గయ్యపేట | - ఏపీ 16 డీఎక్స్ |

- బుధవారం (16.08.2017) వచ్చే ప్రీమియం (ఫ్యాన్సీ) నెంబర్లు ఇవే : 1, 3, 5, 6, 7, 99, 111, 123, 222, 234, 306, 333, 369, 405, 555, 789
- గురువారం (17.08.2017) వచ్చే ప్రీమియం నెంబర్లు : 9, 666, 777, 888, 444, 567, 786, 818, 909, 1188, 1234, 1314, 1818, 1899, 2277, 2772
- శుక్రవారం (18.08.2017) వచ్చే ప్రీమియం నెంబర్లు : 999, 2222, 3333, 4444, 1111, 1116, 3366, 2345, 2727, 2799, 3636, 3699, 4545, 4554, 4567
- శనివారం (19.08.2017) వచ్చే ప్రీమియం నెంబర్లు : 9999, 5555, 6666, 7777, 8888, 3456, 4455, 4599, 5678, 6836, 6633, 6789, 7227, 7722, 8118, 8811, 9009, 9099

# మెట్ట రైతుకు మహర్దశ!

- త్వరలో చింతలపూడి లిఫ్ట్ పనులకు పైలాన్ ఆవిష్కరణ
- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి దేవినేని ఉమా



పైలాన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి ఉమా

**రెడ్డిగూడెం :** మెట్ట రైతుకు నిరంతరం సాగునీరందించే దిశగా ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన చింతలపూడి లిఫ్ట్ నిర్మాణ పనులకు సంబంధించి ఈనెల నాల్గవ వారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా పైలాన్‌ను ఆవిష్కరించనున్నట్టు రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని మద్దులపర్వలోని ఎన్ఎస్‌పీ కాల్వ వద్ద నిర్మించతలపెట్టిన పైలాన్ ప్రాంతాన్ని, ముఖ్యమంత్రి బహిరంగసభా ప్రాంతాన్ని మంత్రి ఉమా శనివారం పరిశీలించారు. పైలాన్ మ్యాప్, వివరాలను ఇరిగేషన్ అధికారులు మంత్రికి వివరించారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలన్నారు. అనంతరం మంత్రి ఉమా మాట్లాడుతూ చింతలపూడి ప్రాజెక్టు ద్వారా 6 నియోజకవర్గాల పరిధిలోని 33 మండలాల్లో 7లక్షల ఎకరాలకు సాగునీరు, 188 చెరువులను నీటితో నింపడమేకాకుండా 21లక్షలమంది ప్రజానీకానికి మంచినీరు అందించనున్నట్టు చెప్పారు. ప్రభుత్వ శాఖలు, రైతుల సహకారంతో ఈ ఏడాది లోపు ప్రాజెక్టును పూర్తిచేసి ఈప్రాంత రైతులకు నీరందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌పీ టీడీఎస్ వీర్రాజు, పోలవరం రైట్‌కెనాల్ ఎస్ఈ శ్రీనివాస్‌యాదవ్, పులిచింతల ఎస్ఈ వెంకటరమణ, ఈఈ అర్జునరావు, డి.ఆనంద్‌బాబు, అఫెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ళ గోపాలకృష్ణ, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పుల్లయ్యచౌదరి, విస్సన్నపేట 25 డీసీ చైర్మన్ నాదెళ్ళ కేశిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జీవన దాతలు




అన్ని దానాల్లో కన్నా మిన్న అవయవదానం. మనిషి చని పోయిన (బ్రెయిన్‌డెడ్) తరువాత శరీరం నుంచి ఎనిమిది రకాల అవయవాలను తీసుకోవచ్చు, వాటిని ఎనిమిది మందికి అమరిస్తే పునర్జన్మనిచ్చినట్లవుతుంది. దేశవ్యాప్తంగా గణాంకాలు పరిశీలిస్తే ఏటా ఐదు లక్షల మంది అవయవాలు పని చేయని కారణంగా మృత్యువాత పడుతున్నారు. అవయవ దానం చేస్తే వారి జీవితాల్లో వెలుగు నింపినట్టే. గుండె, లంగ్స్, కిడ్నీ, లివర్, పాంక్రియాస్, ఇన్‌స్టెంటైన్, కార్నియాలను. దానం చేయవచ్చు, మృత దేహాలను పరిశోధనల నిమిత్తం బోధనాసు పత్రులకు ఇవ్వవచ్చు. అవయవాలు పాడై బాధపడుతున్న వ్యక్తులకు వారికి అవసరమైన అవయవాలను ఇవ్వొచ్చు

అయితే ఇంకా ఎంతో మంది వీటి అవసరం ఉన్నవారు ఉన్నారు.అయితే ప్రస్తుతం అవయవాల కోసం నిరీక్షిస్తున్న వారి సంఖ్య చాలానే వుంది. వీరిని ఆదుకునే దేవుళ్ళకోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

మోహన్ ఫౌండేషన్, గిఫ్ట్ యువర్ ఆర్గాన్ ఫౌండేషన్, షతాయు, గిఫ్ట్ ఎ లైఫ్, ధధీచి మిషన్, నోట్టో వంటి సంస్థలు అవయవదానంపై విస్తృత ప్రచారం చేస్తున్నాయి.


అవయవ దాత మణికంఠ

- తాను మరణిస్తూ ఇంకొకరికి జీవితం
- దానాలలో కెల్లా అవయవదానమే మిన్న
- నేడు అవగాహన దినోత్సవం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అవయవదానం గొప్ప అవకాశం ఈ విషయంలో అనేక అపోహలు, అనుమానాలు వున్నాయి. వాటిని తొలగించడానికి ప్రతి ఒక్కరిని అవయవదానం చేసేవారిగా సమాయత్తం చేయడమే అవయవదాన దినోత్సవ లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా ఆగస్టు 13న అవయవదాన అవగాహన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అయితే అంతకు ముందు దీనిపై పెద్దగా దృష్టి ఉండేది కాదు, ఇప్పుడు అవయవదానం ఎంతో ప్రాముఖ్యత పొందింది. అవయవాలను అమర్చడం కూడా చాలా సులభమయ్యింది. ఇప్పుడున్న లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా సుమారు 4000 మందికి కిడ్నీలు, 500 మందికి లివర్లు వారి బంధవులు ఇచ్చినవి కావడం విశేషం.

విశాఖపట్నం కేంద్రంగా గూడూరు సీతామహలక్ష్మి అవయదానంపై సోషల్ మీడియా ద్వారా, ఇంకా ఇతరత్రా మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. 2009లో తమిళనాడులో కెడావర్ ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతం కావడంతో అవయవదానంపై విస్తృత స్థాయిలో ప్రచారం లభించింది. మూడు సంవత్సరాల క్రితం విజయవాడలో మణికంఠ అనే యువకుడు అవయవదానం చేయడం, అతని మృతదేహానికి భారీ స్థాయిలో అంత్యక్రియలు జరపడం, అతని శరీరం నుంచి తీసిన గుండెను తరలిస్తున్నపుడు అడుగడుగునా నీరాజనాలు పలకడం వంటి కార్యక్రమాల ద్వారా అవయవదానంపై మరింత మందికి స్ఫూర్తి నిచ్చింది..

## 330 కిడ్నీలు కావాలి



2015 మేలో జీవన్‌దాన్ ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 330 మంది కిడ్నీల కోసం, 46 మంది లివర్, 11 మంది హార్ట్ కోసం నిరీక్షిస్తున్నారు. అయితే 87 మంది దాతలు కూడా రిజిస్టరయ్యారు. కృష్ణా, గుంటూరు, ఒంగోలు జిల్లాల్లో కిడ్నీలు 123, లివర్ 20, హార్ట్ 9 మందికి కావాలని రిజిస్టర్ అయ్యారు. తూర్పు ,' ఎశ్చిమ గోదావరి, విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో కిడ్నీలు 135, లివర్ 26, గుండె ఇద్దరికి కావాలని రిజిస్టరయ్యారు. నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో కిడ్నీలు 72 మందికి కావాల్సి ఉంది, గతం కంటే కూడా ఇప్పుడు అవయవదానంపై బాగా అవగాహన వచ్చింది, సాంకేతికత పెరగడం, పెద్ద ఎత్తున ప్రచారం జరగడం వల్ల అవయవాలు కావాల్సిన వారికి మేలు చేకోరుతోంది.

**కృష్ణమూర్తి**
**(జీవన్‌దాన్ కేంద్ర నిర్వాహకులు)**

### అవయవదానం ఎవరి దగ్గర తీసుకోవాలి

దగ్గరి బంధువులు, బంధువులు కాకపోయినా బాగా తెలిసిన వ్యక్తులు, స్వచ్ఛందంగా దానమిచ్చేవారి నుంచి అవయవాలను తీసుకోవచ్చు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తులకైతే వైద్యుల బృందం పలుసార్లు పరీక్షలు నిర్వహిస్తోంది. పూర్తిగా బ్రెయిన్‌డెడ్ అయిన తరువాత ఆ వ్యక్తికి చెందిన సమీప బంధువుల అనుమతి మేరకు అవయవాలను తీసుకోవచ్చు.. బ్రెయిన్‌డెడ్‌ను నిర్ధారించేందుకు ఆరు గంటలకొకసారి నిపుణులైన బృందం పలు పరీక్షలు చేస్తుంది. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్ యాక్ట్ పరిధిలో వైద్యుడు, ట్రాన్స్‌ప్లాంట్ కో ఆర్డినేటర్, కౌన్సిలర్‌లు బంధువులను ఒప్పించాల్సి ఉంటుంది. జీవన్‌దాన్ ద్వారా అవయవదానం జరగాలి.

### తగిన సమయంలోనే అమర్చాలి

గుండెను 4 నుంచి 6 గంటల లోపల, లంగ్స్‌ను 4 నుంచి 8 గంటల లోపల, ఇనిస్టెంటైన్ 6 నుంచి 10 గంటల లోపల, లివర్‌ను 12 నుంచి 24 గంటలలోపు, కిడ్నీలను 24 నుంచి 48 గంటల లోపు వేరొకరికి అమర్చాల్సి ఉంటుంది, అవి పనిచేసేలా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటారు.

### టిష్యూల దానం

కణాల (సెల్స్) సమూహాన్ని టిష్యూగా పరిగణిస్తారు. ఇవి మనిషి శరీరంలో ఒక్కో ప్రత్యేక విధానంలో పని చేస్తాయి. కార్నియా, ఎముకలు, చర్మం, బ్లడ్ వెస్సల్స్, నరాలు, టెండన్ తదితర టిష్యూలను ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్న వ్యక్తుల జీవనం సాఫీగా సాగిపోతోందని వైద్యులు చెబుతున్నారు.

### లివింగ్ ఆర్గాన్ డొనేషన్

18 సంవత్సరాల వయస్సు తక్కువ గాని వ్యక్తులు స్వచ్ఛందంగా కొన్ని ఆర్గాన్‌లను తొలగించు కునేందుకు చట్ట ప్రకరాం అవకాశం ఉంది. ఒక కిడ్నీ, లివర్ పార్ట్, పాంక్రియాస్‌లో భాగం దానం చేయొచ్చు. లివర్ విషయానికివస్తే దానమిచ్చిన వ్యక్తికి, దానం తీసుకున్న వ్యక్తికి కూడా కొంతకాలం తరువాత లివర్ రీ జనరేట్ అవుతుంది, ఇదే విధంగా పాంక్రియాస్‌లో సగ భాగం కూడా బాగా పనిచేస్తుంది.

# ఆటో లైసెన్స్ ఎల్ఎల్ఆర్ మేళా

- జిల్లా వ్యాప్తంగా ఈ నెల 19 నుంచి 24 వరకు
- ఎనిమిదో తరగతి సర్టిఫికెట్ లేదా సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి
- లైసెన్స్‌లేని వారు పట్టుబడితే జైలు , జరిమానా తప్పదు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లు ఎల్ఎల్ఆర్‌లు తీసుకునేలా ' ఆటో లైసెన్స్ ఎల్ఎల్ఆర్ మేళా' నిర్వహించనుంది. ఈ నెల 19వ తేదీ నుంచి 24 వరకు జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయాల పరిధిలో ఈ మేళాలు నిర్వహిస్తారు. లైసెన్స్ లేని వారు పట్టుబడితే కోర్టుకు పంపిస్తారు. లైసెన్స్ లేని వాహన చోదకులు, వాటి యజమానులకు కూడా మూడు రోజుల జైలు, జరిమానాలు విధిస్తున్నాయి. లైసెన్స్‌లు లేని ఆటో డ్రైవర్లకు మరో అవకాశం ఇవ్వాలని రవాణా శాఖ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ క మిషనర్ (డీటీసీ) మీరా ప్రసాద్ 'ఆటో లైసెన్స్ ఎల్ఎల్ఆర్ మేళా' నిర్వహించాలని నిర్ణయించారు. గత అనుభవాలను దృష్టిలో వుంచుకుని ఈ సారి జిల్లా వ్యాప్తంగా ఆయా రవాణా శాఖ కార్యాలయాల పరిధిలో మేళాలు నిర్వహించాలని నిర్ణయించారు.

నాన్ ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్ ఏడాది పూర్తి చేసుకుని 20 సంవత్సరాల వయస్సు కలిగిన వారు, ట్రాన్స్‌పోర్ట్ ఆటో లైసెన్స్ ఎల్ఎల్ఆర్ కోసం వచ్చే వారు 8వ తరగతి పాసైన సర్టిఫికెట్‌ను తీసుకు రావాలి. సర్టిఫికెట్ లేకపోతే పాసైనట్టు స్వయంగా ఒక డిక్లరేషన్‌ను ఇవ్వాల్సి ఉంటుంది.

**ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించే తేదీలు**

| క్ర.సంఖ్య | కార్యాలయం | నిర్వహించు తేదీ |
|---|---|---|
| 1. | విజయవాడ | 19.08.2017 |
| 2. | గుడివాడ | 21.08.2017 |
| 3. | మచిలీపట్నం/ఉయ్యూరు | 22.08.2017 |
| 4. | నూజివీడు | 23.08.2017 |
| 5. | నందిగామ/జగ్గయ్యపేట | 24.08.2017 |

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట అధ్యక్షుడుగా షేక్ అన్వర్


కృష్ణయ్యకు పుష్ప గుచ్ఛం ఇస్తున్న షేక్ అన్వర్

కబేళా : బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా విద్యాధరపురం చెరువు సెంటర్‌కు చెందిన షేక్ అన్వర్ నియమితులయ్యారు.తన నివాసంలో ఆయన విలేకరులతో మాటాడారు. బీసీ సంక్షేమం సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కేశవ శంకర రావు నుంచి ఢిల్లీలో మంగళవారం నియామక పత్రం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల డిజిటలైజేషన్, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు

# ఎన్ఆర్ఐల సహకారం

## కోమటి జయరాం



**పామర్రు :** ప్రాథమికోన్నత పాఠశాలల్లో డిజిటలైజేషన్, భవన నిర్మాణం, శ్మశానవాటికల అభివృద్ధికి ప్రవాస భారతీయులు సహకరించేలా చూస్తున్నామని ఉత్తర అమెరికాలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం తెలిపారు. అడ్డాడలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఏపీలోని 13 జిల్లాల నుంచి సుమారు నాలుగు లక్షల కుటుంబాలు అమెరికాలో ఉంటున్నాయని, స్వగ్రామాల అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేసేందుకు అనుసంధానకర్తగా తాను వ్యవహరిస్తానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు ఐదు వేల హైస్కూల్స్ ఉండగా, ఇప్పటివరకు 2400 పాఠశాలల్లో డిజిటలైజేషన్ పూర్తి చేశామన్నారు. మరో ఏడాదిలో అన్ని పాఠశాలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించు కున్నామన్నారు. అడ్డాడలో శ్మశానవాటిక అభివృద్ధికి అనిల్ వీరపనేని విరాళ మిచ్చారని, పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. సుమారు 100 గ్రామాల్లో శ్మశానవాటికల అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన వివరించారు. ప్రవాస భారతీయులు ఒక్కొక్కరి నుంచి ఐదు వేల డాలర్లు సేకరించి, వారి సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# పీఓడబ్ల్యూ ధర్నా



రేషన్ కార్డుల రద్దు యోచన నిరసిస్తూ లెనిన్ సెంటర్‌లో ధర్నా చే స్తున్న పీఓడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ నేతలు

**విజయవాడ సెంట్రల్ :** చంద్రబాబు ప్రభుత్వం రేషన్ కార్డులు, రేషన్ దుకాణాలు రద్దుకు యత్నిస్తున్నారని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు నూతలపాటి విష్ణు ఆరోపించారు. రేషన్ కార్డుల సమస్యపై పీవోడబ్ల్యూ, భారత కార్మిక సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) నగర కమిటీల ఆధ్వర్యంలో శనివారం లెనిన్ సెంటర్‌లో ధర్నా చేశారు. విష్ణు మాట్లాడుతూ గత రెండు నెలలుగా పంచదార, కిరోసిన్ సరఫరా నిలిపివేశారని, బియ్యం కూడా ఆపివేసి డబ్బులు బ్యాంకుల్లో జమ చేస్తారని తెలుస్తోం దనీ, దీని వెనుక రేషన్ కార్డులు, షాపుల రద్దు ఆలోచన ఉందని ఆమె తెలిపారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రామారావు మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో వేలిముద్రలు పడటంలేదన్నారు. మూడు సార్లు రేషన్ తీసుకోని కార్డులు రద్దు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఎల్.వి. కుటుంబరావు, పీఓడబ్ల్యూ నగర అధ్యక్షురాలు కె. విజయ, కార్యదర్శి పి.ప్రేమలత, నేతలు పి.వెంకటేష్, వంశీకిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 18న కలెక్టరేట్‌ల వద్ద ధర్నా

**విజయవాడ సెంట్రల్ :** రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రుణ మాఫీ నిధులు వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామచంద్రయ్య,ప్రసాద్‌లు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 2017-18 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రుణ మాఫీ కోసం రూ. 3600 కోట్లు కేటాయించిందనీ, ఇంతవరకు నిధులు విడుదల చేయలేదన్నారు.

## రోజా క్షమాపణ చెప్పాలి

**విజయవాడ :** నైతిక విలువలు మరిచి ప్రభుత్వంపై టీడీపీ నేతలపై తప్పుడు విమర్శలు చేస్తున్న వైసీపీ ఎమ్మెల్యే రోజా బహిరంగ క్షమాపణలు చెప్పాలని టీడీపీ నగర అర్బన్ మహిళా అధ్యక్షురాలు తాడి శకుంతల డిమాండ్ చేశారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విలువలు లేని వైసీపీలో కొన సాగుతున్న రోజా విలువల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందన్నారు.



# అందం అదిరిపోవాలి...

## పురుషుల్లో పెరుగుతున్న ఆసక్తి

నేను కొంచెం అలా బ్యూటీ పార్లర్‌కు వెళ్లి వస్తాను. ఇల్లు జాగ్రత్త అని చెప్పే రోజులు పోతున్నాయి. నేను బ్యూటీ పార్లర్‌కు వెళ్తున్నా.. మీరూ వస్తారా....అని భర్తను భార్య అడిగే రోజులు వస్తున్నాయి. యువతీయువకులకే కాదు ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న భర్తలకూ అందంపై మమకారం పెరుగుతోంది. ఆ ఆసక్తి బ్యూటీపార్లర్ల వైపు అడుగులు వేయిస్తోంది. ఈ ట్రెండ్ ఇప్పుడు నెమ్మది నెమ్మదిగా పెరుగుతోంది. పురుషుల్లో పెరుగుతున్న అందాల ఆసక్తిపై ఆంధ్రజ్యోతి ఈవారం 'సండే స్పెషల్'...



(ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్)

ఎవరైనా సినీ నటి, రాజకీయ నాయకుడి పక్కన నిలబడే అవకాశం వచ్చినప్పుడు.. ఏదైనా ఫంక్షన్‌లో ప్రముఖులకు షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు... అరచేతిలో ఆండ్రాయిడ్‌తో అందరూ తీసుకునేది సెల్ఫీ. ఇటీవల ఈ సెల్ఫీ ట్రెండ్ కుర్రకారును మాత్రమే కాదు పెద్దలకూ ఇది పెరిగిపోయింది. సెల్ఫీలు తీయించుకుంటున్నారు సరే... అంతటితో ఆగకుండా స్నేహితులు, బంధువులకు వాట్సాప్ ఫేస్ బుక్‌ల్లో పోస్ట్ చేస్తున్నారు. ఇక ఆ తర్వాత పోస్టయిన కామెంట్లు చదువుకుని ముఖం చిన్నబుచ్చుకుంటున్నారు. కొంతమంది టేకిట్ ఈజీ అను కుంటున్నారు. షోరూం ప్రారంభానికి వచ్చిన నటులతోనో... మార్నింగ్‌వాక్‌కు వచ్చిన అధికారితోనో.. పాదయాత్రకు వచ్చిన రాజకీయ ప్రముఖుడితోనో.. సెల్ఫీ తీయించుకోవడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. ఇలాంటి వాళ్ల పక్కన నిలబడి సెల్ఫీ తీసుకుంటున్నప్పుడు ఇంకాస్త అందంగా ఉంటే ఎంత బాగుంటుంది అనుకుంటున్నారు సెల్ఫీ ప్రియులు. అందు కోసం అందానికి మెరుగులు పెట్టుకుంటున్నారు. వాస్తవానికి అందానికి మగువలే అధిక ప్రాధాన్యమిస్తారు. ఇప్పుడు ఈ ట్రెండ్ పురుషులను తాకుతోంది. వారిలోనూ అందంపై ఆసక్తి పెరుగుతోంది. పట్టణాలు, నగరాల్లో మహిళలకే కాకుండా పురుషులూ బ్యూటీపార్లర్ల వైపు అడుగులు వేస్తున్నారు. ముఖంపై ఉన్న చిన్నచిన్న మచ్చలు (డార్క్‌సర్కిల్స్), డబుల్ చిన్, ముడతలను పోగొట్టుకోవాలనుకుంటున్నారు.

### పెరుగుతున్న తపన

ఆహారపు అలవాట్లు... నిరంతర వ్యాయామం వల్ల కొంతమంది వయస్సు పెరిగినా ఆరోగ్యంగా కనిపిస్తారు. కానీ స్మార్ట్‌గా, అందంగా మాత్రం కనిపించలేరు. సినీతారల్లా కాకపోయినా ఎంతో కొంత అందంగా కనిపిస్తే బాగుంటుందనుకుంటున్నారు. ఇలాంటి ఆసక్తి ఉన్న వాళ్లంతా క్లీన్‌షేవ్, షార్ప్ జా లైన్, వాక్స్‌డ్‌చెస్ట్, సిక్స్ ప్యాక్ అబ్స్, ఫెయిర్ స్కిన్ వంటి ట్రీట్‌మెంట్‌ల వైపు చూస్తున్నారు. పురుషుల్లో అందంగా కనిపించాలనే తపన పెరగడంతోపాటు స్కిన్‌కేర్ ఉత్పత్తులకు సంబంధించి సెలబ్రిటీలు చేస్తున్న ప్రచారమూ తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి.

### ఉల్‌థెరపి

సాధారణంగా వయస్సు మీద పడుతున్న వారికి డబుల్ చిన్ లక్షణాలు కనిపిస్తాయి. జీవనవిధానంలో వచ్చిన మార్పులు, ఉద్యోగాల్లో ఒత్తిడి కారణంగా మధ్య వయస్కుల్లోనూ ఇది ఎక్కువగా కనిపిస్తోంది. ఈ సమస్యను తగ్గించుకోవడానికి ఉల్‌థెరపి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. ఇది డబుల్ చిన్‌ను పోగొట్టి సరైన ఆకృతిని తీసుకొస్తోంది. హీట్, అల్ట్రా సౌండ్ వేవ్స్ ద్వారా మెడ దగ్గర ఎక్కువగా పెరిగిన చర్మంతోపాటు దవడల దగ్గర పెరిగిన చర్మాన్ని ఇది బిగువుగా చేస్తోంది. ఈ వేవ్స్ చర్మంలోనికి చొచ్చుకుపోయి నిర్మాణ కణాలపై ప్రభావాన్ని చూపుతాయి. ఈ ట్రీట్‌మెంట్ ఫలితం రెండు నెలల తర్వాత కనిపిస్తుంది.



# పోషకాల విందు

● ప్రకృతి ప్రసాదితం.. ఆరోగ్యానికి పె'న్నిధి'

● ఆహారంలో సగం ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం

● ఎంత ఎక్కువ తింటే అంత మంచిది

● వ్యాధుల ముప్పును తప్పించే దివ్యౌషధాలు



కూరగాయలు.. ప్రకృతి ప్రసాదితాలు. అపురూపమైన రంగుల, అనిర్వచనీయమైన రుచుల, అసమానమైన పోషకాల సమన్వితాలు. మార్కెట్ల నిండా కనువిందు చేస్తాయి. దండిగా పోషకాల విందు చేస్తాయి. ప్రతి కూరగాయకూ ఓ ప్రత్యేకత ఉంది. రుచిలో దేనికదే సాటి. పోషకాల పరంగా దేనికదే ఓ నిధి. శాస్త్ర పరిశోధనల్లోనూ ఇదే తేటతెల్లమైంది. కానీ మన పళ్లెంలో కూరలకు తగిన చోటు ఉండటం లేదని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఇందుకు పల్లె, పట్నం తేడా ఉండటం లేదు. రోజువారీ తినాల్సినన్ని కూరగాయలు తినకపోవడం వలన వ్యాధులు మనల్ని చుట్టుముడుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కూరలు ఎక్కువగా తినాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ ఆంధ్రజ్యోతి కథనం మీకోసం..

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

రోజులో కూరగాయలు కనీసం 400 గ్రాములు తినాలనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన. మనలో ఎంత మంది ఇలా తింటున్నామని లెక్కిస్తే ఎక్కడా ఏ వయస్సు వారూ ఈ స్థాయిలో తినడం లేదని భారతీయ వృక్ష సంబంధ పోషకాహార నివేదిక పేర్కొంది. ఎవరూ 280 గ్రాములకు మించి కూరగాయలు తినడం లేదని ఈ అధ్యయనంలో తేలింది. దీని ప్రభావం వల్లే మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, గుండె జబ్బులు, క్యాన్సర్ల వంటి వ్యాధులు పెచ్చుమీరుతున్నాయని నిపుణుల విశ్లేషణ. మన జీవనశైలితో పాటు ఆహారపు అలవాట్లు కూడా మారిపోతున్నాయి. మన ఆహారంలో అనర్థదాయక కొవ్వు, తీపి, పిండిపదార్థాలు అధికంగా ఉండే చిరుతిండ్లు, ఫాస్ట్‌ఫుడ్స్, పెరిగిపోతున్నాయి. ఆరోగ్యకరమైన కూరగాయలు తగ్గిపోతున్నాయి. మనం రోజూ కూరగాయలు ఎంత ఎక్కువగా తింటే వ్యాధుల ముప్పును అంతగా తప్పించుకోవచ్చని ప్రపంచ ప్రఖ్యాత వైద్య విశ్వవిద్యాలయాల నిపుణులు తమ పరిశోధనల్లో గుర్తించారు.

### అంతా మంచే..

చక్కటి ఆరోగ్యానికి ఏది అవసరమో అదే కూరగాయల్లో ఉంటుంది. అనవసర క్యాలరీలు రావు. వీటిలో కొవ్వు ఉండదు. కొలెస్ట్రాల్ అసలే ఉండదు. పిండి పదార్థం చాలా కొద్ది పరిమాణంలో ఉంటుంది. కాబట్టి వీటి నుంచి అదనంగా శక్తి రాదు. అదే సమయంలో మన శరీరానికి అవసరమయ్యే విటమిన్లు ఖనిజాలు దండిగా లభిస్తాయి.

మనకు మరెక్కడా లభించని సూక్ష్మపోషకాలు, పీచు వంటి వన్నీ కూరగాయల ద్వారా లభిస్తాయి. అందుకే వీటిని పోషకగనులుగా పిలుస్తారు. మనకు అవసరమైన పిండిపదార్థాలు ధాన్యాల నుంచి లభిస్తాయి. పప్పులు, మాంసం, పాల పదార్థాల నుంచి మాంసకృత్తులు లభిస్తాయి. రోజూ 400 గ్రాములు తినాలి

### కూరలు తినాల్సిందే ..

ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత వైద్య పరిశోధన మండలి సిఫార్సుల ప్రకారం ప్రతి ఒక్కరూ రోజూ 400 గ్రాముల కూరగాయలు తినాలి. ప్రతి రోజూ ఆహారంలో దుంప కూరలు, ఆకుకూరలు, కాయగూరలు మూడూ ఉండేలా చూసుకోవాలి. భోజనం ప్లేటులో సగం కూర ఉండేలా చూసుకోవాలనేది వారి సూచన.

అన్నంతో పాటు ఏదో పొడి, పచ్చడి వంటివి వేసేసుకుని పూట గడిపేవారెందరో.. ఇది సరికాదనేది నిపుణుల మాట. ఆహారంలో బియ్యం, పప్పు, పాలు, నెయ్యి, ఎంత ముఖ్యమో కూరగాయలూ అంతే ముఖ్యం. ఉదయం అల్పాహారం నుంచే వీటికి ప్రాధాన్యమివ్వాలి. ప్రతి పూటా ప్రతి మీల్‌లోనూ ఏదో రూపంలో వీటిని భాగం చేసుకోవడానికి ప్రయత్నిస్తే మంచిదని సూచిస్తున్నారు.

## ప్రతి కూరలోనూ పోషకాలు..



ప్రతి కూరగాయా ప్రత్యేకమే. ఒక్కో దానిలో ఒక్కో ప్రత్యేకత. ఏ కూరగాయల్లో ఏ పోషకాలు లభిస్తాయో తెలుసుకుందామా..

**ఇనుము:** మన ఆహారంలో ఇనుము లోపిస్తే రక్తహీనత సమస్య వస్తుంది. ఆకుకూరలు, కాయగూరలు, బీట్‌రూట్ వంటి వాటిలో ఇనుము అధికంగా లభిస్తుంది.

**విటమిన్ సి:** ఎముకలు, దంతాల చిగుళ్ల ఆరోగ్యానికి రోగనిరోధక శక్తి చెక్కుచెదరకుండా ఉండటానికి సి విటమిన్ అత్యవసరం. శరీరం ఇనుమును గ్రహించుకోవడానికి ఇది తోడ్పడుతుంది. విటమిన్ సి లోపం రాకుండా ఉండాలంటే టమోటా, తాజా ఉసిరి, వంటివి తీసుకోవాలి.

**క్యాలరీలు :** కూరగాయల నుంచి లభించే క్యాలరీలు చాలా తక్కువ. వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఊబకాయం, మధుమేహం అధిక బరువులను నియంత్రించుకోవచ్చు.

**వృక్ష రసాయనాలు :** కూరగాయల్లోని వృక్ష రసాయనాలు ప్రధానంగా పీచు, యాంటీ ఆక్సిడెంట్ల వంటివి. త్వరగా ముసలితనం ముంచుకురాకుండా కాపాడతాయి. శుక్లాలు, గుండెజబ్బులు, మధుమేహం, కీళ్లనొప్పులు.. క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా రక్షణ ఇస్తాయి.



**విటమిన్ ఏ :** కంటి చూపు బాగుండటానికి, రక్తనాళాల లోపలి గోడలు అవయవాల పైపొరలు ఆరోగ్యంగా ఉండటానికి విటమిన్ ఏ కీలకం. ఇది లోపిస్తే ఇన్ఫెక్షన్లు వేధిస్తాయి. అందుకే విటమిన్ ఏ సమృద్ధిగా ఉండే ముదురు ఆకుపచ్చ, పసుపు, నారింజ రంగుల్లో ఉండే కూరలు తినాలి. ఆకుకూరలు, క్యారెట్లు, టమోటాలు, చిలగడదుంపలు, బొప్పాయి వంటివి తీసుకోవాలి.

**పీచు :** కూరగాయలన్నింటిలోనూ దండిగా లభించే పీచు ఆహారం నిదానంగా జీర్ణమయ్యేలా చూస్తుంది. పేగుల కదలికలను మెరుగుపరిచి మలబద్ధకాన్ని దరిచేరనివ్వదు. మొలలు, పెద్దపేగుల్లో బుడిపెలు, క్యాన్సర్ కణుతులు పెరగకుండా రక్షణ ఇస్తుంది. గుండెజబ్బులు, మధుమేహం, ఊబకాయం రాకుండా దోహదపడుతుంది.



**ఫోలిక్ యాసిడ్ :** రక్తకణాల తయారీకి కీలకమైన పోషకమిది. ఇది లోపిస్తే రక్తంలో హోమోసిస్టీన్ స్థాయి పెరిగి, గుండెజబ్బులు ముంచుకొచ్చే ప్రమాదం ఉంది. రక్తహీనత వేధిస్తుంది. పిల్లల్లో పుట్టుకతో నాడీలోపాలు రాకుండా ఉండాలంటే గర్భిణిలకు ఫోలిక్ యాసిడ్ అత్యంత అవసరం. ఆకుకూరలు, చిక్కుడు రకాలు, పప్పులు, ఎండు పప్పులు, వంటి వాటిలో ఇది దండిగా ఉంటుంది.



**పొటాషియం :** ఇది రక్తపోటును నియంత్రణలో ఉచండానికి కిడ్నీలో రాళ్ల ముప్పు, ఎముక క్షీణత తగ్గడానికి తోడ్పడుతుంది. బంగాళదుంప, చిక్కుళ్లు, టమోటా, సోయాబీన్, పాలకూర వంటి వాటిలో ఎక్కువగా లభిస్తుంది.

**ఫ్లేవనాయిడ్స్ :** రోజూ ఏదో ఒక కూరగాయే తీసుకుంటే కావాల్సిన పోషకాలు అందవు. రకరకాల కూరగాయలు తినాలి. క్యారెట్, టొమోటా, ఇలా రంగురంగుల కాయగూరలను ఎంపిక చేసుకుంటే వీటిలోని రంగులో ఫ్లేవనాయిడ్‌లు ఉంటాయి. ఈ రంగు పదార్థాలు శరీరానికి ఉపయోగపడతాయి. శరీరంలోని కణాలను దెబ్బతీసే విశృంఖల కణాలను(ఫ్రీ రాడికల్స్) నియంత్రించే స్వభావం వీటి సొంతం. దెబ్బతిన్న కణజాలం మరమ్మతుకు, క్యాన్సర్ కణాల నియంత్రణకు ఈ రంగు పదార్థాలు బాగా ఉపయోగపడతాయి.

### కూరగాయలతో చిన్నారుల ఎదుగుదల



**డాక్టర్ మాగంటి శ్రీనివాస్, చిన్న పిల్లల వైద్య నిపుణుడు**

పిల్లలకు చిన్ననాటి నుంచే కూరగాయలను అలవాటు చేయాలి. అన్ని రకాల కాయగూరలను వివిధ రూపాల్లో అందిస్తే చక్కగా ఎదుగుతారు. వాటిలో ఉండే పోషకాలు వేటిలోనూ దొరకవు. రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జంక్‌ఫుడ్ జోలికి వెళ్లకుండా చూడాలంటే కూరలనే వైవిధ్యభరితమైన రుచుల్లో సహజమైన రంగులు ప్రతిబింబించేలా అందించాలి.

### మధుమేహం వంటి వ్యాధులు దూరం




**డాక్టర్ ఎన్.ఆర్.ఎస్.వర్ధన్, ఎండీ జనరల్ మెడిసిన్**

మధుమేహం, ఊబకాయం, గుండెజబ్బులు, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధుల నివారణలో కూరగాయలు పోషించే పాత్ర అద్భుతం. కొవ్వు, క్యాలరీలు తక్కువగా అందిస్తూ శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు అందించే శక్తి వీటికి ఉంది. కూరగాయల్లోని ఫైటోకెమికల్స్ శరీరాన్ని వ్యాధుల బారి నుంచి కాపాడతాయి.



## ఇలా చేస్తే మంచిది..

- ప్రతి కూరగాయకూ ప్రత్యేకమైన రంగు, రుచి, వాసన ఉంటాయి. వాటి కంటూ ఒక రకమైన ఆమ్ల, క్షార స్వభావం ఉంటుంది. వీటి వల్ల రుచి మాత్రమే కాదు, జీర్ణప్రక్రియ కూడా చక్కబడుతుంది. కూగాయలను ఎక్కువ సమయం వండటం, వాటిలో మసాలాలు ఎక్కువ వేయడం చేస్తే వాటికి ఉండే సహజసిద్ధమైన రుచి, సువాసన నశిస్తుంది.
- ప్రతి కాయగూరనూ వండుకుని తినాలని రూలేం లేదు. కొన్నింటిని సలాడ్ల రూపంలో, పచ్చి కూర ముక్కల మాదిరి తీసుకుంటే మంచిది. ప్రధానంగా దోస, కీర, టమోటా, క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, క్యాప్సికం వంటివి అలా తీసుకోవచ్చు.
- క్యాబేజీ ఆకులు, కాలీఫ్లవర్, పచ్చి బఠాణీ, బీన్స్ వంటివి ఒక్కసారి బాగా మరిగిన వేడి నీటిలో వేసి రెండు నిమిషాల పాటు ఉంచి తీసుకుని తినొచ్చు.
- కాయగూరలను ఎక్కువగా ఉడకబెట్టడం బాగా వేపుడుగా చేయడం మంచిదికాదు. దాని వల్ల వాటిలోని పోషకాలు పోతాయి. కాయగూరల్లో సహజంగానే నీరు ఉంటుంది. ఉడికించడానికి అది సరిపోతుంది. కూరలు వండే సమయం ఎంత తగ్గిస్తే అంత పోషకాల నష్టాన్ని తగ్గించవచ్చు.
- చిక్కుళ్లు, క్యారెట్లు, బీట్‌రూట్‌లను చాలా మంది నూనె వేసి, చాలా సేపు వేయిస్తుంటారు. వాటిని ముందే ఒక్కసారి ప్రెజర్ కుక్కర్లో ఉడికించి, చాలా కొద్ది నూనెలో తాలింపు పెట్టుకుంటే ఎక్కువ పోషకాలు పోకుండా ఉంటాయి.
- కూరగాయలు తరిగిన తర్వాత కడిగితే పోషకాలు పోతాయి. శుభ్రంగా కడిగిన తర్వాతే కోయాలి. చిన్న ముక్కలుగా కోయడం, మందంగా చెక్కులు తీసెయ్యడం సరికాదు. పొట్టు కింద పొరల్లోనూ బి విటమిన్లు, పీచు, బీటాకెరొటిన్ ఎక్కువగా ఉంటాయి. ఇవి రోగనిరోధకశక్తిని పెంచుతాయి.
- బీర, సొర, దోస, పొట్ల, క్యాప్సికం, చిక్కుడు వంటి కాయగూరల్లో గింజలు తీసేయడం సరికాదు. ఈ గింజల్లో మంచి ప్రొటీన్లు, పీచు, ఒమేగా ఆమ్లాలు, కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. కాబట్టి గింజలను తియ్యకుండానే వండుకోవాలి.
- కూరగాయలను ఎక్కువ నీళ్లలో ఉడికించి ఆ నీళ్లను వంచేయడం కూడా వాంఛనీయం కాదు. దాని వల్ల ఫోలిక్ ఆమ్లం, కొన్ని రకాల ఖనిజాలు వృధాగా పోతాయి.
- దొండ, బెండ వంటి కూరలతో వేపుడు చేసుకోవాలనుకుంటే చాలా మంది నేరుగా వాటిని మూకుడులో వేసి వేయించుతారు. దీనికంటే ముందు కొద్దిసేపు మైక్రోవేవ్ ఓవెన్‌లో ఉంచి మెత్తబడిన తర్వాత కొద్ది నూనెలో వేపుకోవచ్చు. దానివల్ల పోషకనష్టం తగ్గుతుంది.









# అభివృద్ధికి శాఖల పనితీరే తలమానికం

## సమీక్షా సమావేశంలో కలెక్టర్ లక్ష్మీకాంతం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)
జిల్లా అభివృద్ధికి శాఖల పనితీరే తలమానికం అని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. శనివారం స్థానిక జిల్లాపరిషత్ సమావేశపు హాలులో ఆర్‌డబ్ల్యుఎస్, డీఆర్‌డీఏ, హౌసింగ్, డ్వామా, తదితర శాఖల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వేగవంతం చేయాలన్నారు. ఇందుకోసం నిర్ధేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గత మూడు నెలలుగా శాఖల పనితీరుపై నిరంతర సమీక్షలు చేపట్టడం వల్ల సత్‌ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఉపాధి హామీపై సమీక్ష నిర్వహిస్తూ.. పంట కుంటల లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. జిల్లాలో 12 వేల పంట కుంటలు లక్ష్యం కాగా, ఇప్పటికి 5వేల కుంటలు పూర్తి చేసి రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉన్నామన్నారు. మరో రెండు వేల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన 5వేల పంటకుంటలను ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వీటితో పాటు శ్మశాన వాటికలు, సాలెడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

### లింకేజి రుణ పంపిణీలో మనమే టాప్

మహిళలకు బ్యాంకు ద్వారా అందించే లింకేజి రుణ పంపిణీలో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. అలాగే పించన్ల పంపిణీలోను జిల్లానే ముందంజలో ఉందన్నారు. డీఆర్‌డీఏ సమీక్షలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, చంద్రన్న బీమా పథకాన్ని మరింత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయాలన్నారు. పెండింగ్‌కు ఆస్కారం లేకుండా బాధితులకు న్యాయం చేయాలన్నారు. చంద్రన్న బీమా పథకం అమలులో జిల్లా నాల్గవ స్థానంలో ఉందన్నారు. ప్రథమస్థానానికి చేరుకునే విధంగా పనితనాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు.

### ఆశాజనకంగా లేని గృహనిర్మాణం

జిల్లాలో గృహనిర్మాణ పథకం పనులు ఆశాజనకంగా జరగడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆశాఖ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, హౌసింగ్ ఈఈ, డీఈలు క్షేత్రస్థాయి పర్యటనలు పెంచాలన్నారు. నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ గృహనిర్మాణాలు వేగవంతం కావడానికి కృషి చేయాలన్నారు. అలసత్వం వహించే ఇంజనీర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అర్బన్ హౌసింగ్ కోసం గుర్తించిన స్థలాలను ఆంధ్రప్రదేశ్ టౌన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంజనీర్లకు బదలాయించాలన్నారు. మునిసిపాలిటీల పనితీరు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. పురపాలక సంఘాల్లో ప్రభుత్వం నిర్ధేశించిన 11 అంశాలలో రాష్ట్రంలో గల 110 మునిసిపాలిటీలలో నూజివీడు మునిసిపాలిటీకి 13వ స్థానం దక్కిందన్నారు. గుడివాడ 30, ఉయ్యూరు 42, జగ్గయ్యపేట 55, నందిగామ 59, తిరువూరు 71, మచిలీపట్నం 77, విజయవాడ కార్పొరేషన్ 95వ స్థానంలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశాల్లో జడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎంవివి సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు, హౌసింగ్ పీడీ శరత్‌బాబు, ఎంపీడీవోలు, ఆయా శాఖల క్షేత్రస్థాయి సిబ్బంది, ఇంజనీర్లు పాల్గొన్నారు.

### కల్తీపై అలసత్వం వద్దు

ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే కల్తీ ఆహార పదార్థాల నియంత్రణ విషయంలో అలసత్వం లేకుండా అధికారులు పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశించారు. జడ్పీ సీఈవో ఛాంబర్‌లో శనివారం సాయంత్రం జరిగిన సమావేశంలో విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులతో కల్తీ విక్రయాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, షాపింగ్‌మాల్స్, కిరణాషాపులతో పాటు సినిమా థియేటర్లు తదితర హోటళ్లు, బేకరీలు సమస్థ తినుబండరాలపై నిఘా కొనసాగించాలన్నారు. పెట్రోలు బంక్‌లు, చౌక ధరల దుకాణాలలో కొలతలు సక్రమంగా ఉండటం లేదనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. వీటిని అరికట్టేందుకు అధికారులు నిరంతరం దాడులు నిర్వహించాలన్నారు. కల్తీ అమ్మకాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జిల్లాలో మొదలైందన్నారు. జిల్లా వ్యాప్తంగా గత వారం రోజుల్లో తూనికలు, కొలతలకు సంబంధించి 53 కేసులు నమోదు కాగా, 51 లక్షల విలువైన కల్తీ ఆయిల్‌ను సీజ్ చేశామన్నారు. అనేక హోటళ్లలో డొమస్టిక్ సిలెండర్లు వినియోగిస్తున్నారని, ఇందుకు సంబంధించిన దాడుల్లో 37 గ్యాస్ సిలెండర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ తరహా దాడులను ఇంకా ఉధృతం చేయాలన్నారు. సీఈవో సత్యనారాయణ, డీఎస్‌వో నాగే శ్వరరావు, తూనికలు, కొలతలశాఖ అధికారులు పాల్గొన్నారు.



# చిన్నాపురానికి వరాల జల్లు


బీసీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

**మచిలీపట్నం- రూరల్ :** ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలనే ధ్యేయంతో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్టు కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. పల్లెనిద్రలో భాగంగా శనివారం చిన్నాపురం గ్రామంలో పర్యటించారు. జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు వర్తింపు చేయడానికే కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా జిల్లాస్థాయి అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలన్నారు. ప్రతి గురువారం ఆ గ్రామంలో పల్లెనిద్ర చేయాలని సూచించారు. జిల్లాలో 100 మంది జిల్లాస్థాయి అధికారులు 50 మండలాలోనూ పర్యటించి అక్కడ సమస్యలను పరిష్కారించాలన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు తనీఖీ చేసి నాణ్యత, తదితర అంశాలను పరిగణించాలన్నారు. చిన్నాపురంలో ఫాంపాండ్స్, వర్మీకంపోస్టు యూనిట్లు, గుండేరు వంతెన పనులు, శారదా నగర్ నుంచి చిన్నాపురం వరకు జరుగుతున్న రోడ్డు పనులు, గ్రామంలోని వీధి లైట్లు, పీహెచ్‌సీలో టెక్నిషియన్ లేకపోవడం తదితర అంశాలను పరిశీలించారు.

గ్రామంలో 516 వీధిలైట్లు తక్షణమే ఏర్పాటు చేయుటకు మంజూరు తెలిపారు. గుండేరు డ్రెయిన్ నీరు రైతులకు ఉపయోగపడే విధంగా ఎత్తిపోతల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారించేందుకు పోరంబోకు స్థల సమస్య పరిష్కారించి సిపిడబ్ల్యూ స్కీమ్ ద్వారా తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. ఉపాధి కూలీలందరికి పనుల కల్పించేలా జాబ్‌కార్డులు ఇస్తామన్నారు. సైకిళ్లు పంపిణీ జరిగాయా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు రక్త పరీక్షలు జరిపి గ్రామంలో ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చలమలశెట్టి నాగేశ్వరమ్మ గ్యాస్ కనెక్షన్ లేదని చెప్పడంతో రెవెన్యూ అధికారులను పిలిచి వెంటనే గ్యాస్ కనెక్షను ఇప్పించడని ఆదేశించారు. పింఛన్ వస్తున్నా, ప్రయాణించటానికి ఇబ్బందిగా వుందని ఓ వికలాంగుడు తెలపడంతో తక్షణమే ట్రైసైకిల్ ఇవ్వండని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పక్కా ఇళ్లు ఎంతమందికి లేవని ప్రశ్నించగా ముగ్గురు మాత్రమే ఇళ్లు లేవని చేతులు ఎత్తడంతో ఆ ముగ్గురికి వెంటనే గృహాలు మంజూరు చేయాలన్నారు. పశుగ్రాస క్షేత్రాల ద్వారా గడ్డిపెంచుకునేందుకు సొసైటీ అధ్యక్షుడు, రైతు చలమలశెట్టి వెంకటరమణ ముందుకు రావడంతో ఆ శాఖ నుంచి 49 వేల రూపాయాల చెక్కును అందజేశారు. వెటర్నరీ డాక్టర్ దీపక్, రమేష్‌లను అభినందించారు. వర్మీకంపోస్టు ద్వారా చెత్తా నుంచి సంపదను సృష్టించిడం అద్భుత పథకమన్నారు. ప్రతి గ్రామంలో పదిహేను ఫాంపాండ్స్ ఉంటే వర్షపు నీటి ఒడిసి పట్టడంతోపాటు భూగర్భజాలాల వృద్ధి పూర్తి స్థాయిలో సాధ్యమవుతుందన్నారు. పంట పొలాలను పరిశీలించారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహం పరిశీలించారు. స్వీకారం కార్యక్రమం ద్వారా వసతి గృహంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. భోజనం, పుస్తకాలు, దుస్తుల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాత్రికి వసతి గృహంలో కలెక్టర్ బస చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

### చక్కగా చదవాలి..

చక్కగా చదవాలని వసతిగృహ విద్యార్థులకు చెప్పారు. తరగతి వారీగా వారితో ముచ్చటించారు. తమకు స్పోర్ట్స్ పరికరాలు కావాలని ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌ను కోరారు. వాలీబాల్, షటిల్ తదితర పరికరాలు సమకుర్చాల న్నారు. వాటిని సోమవారం నాటికి ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సత్యనారాయణ, ఆర్‌డీవో సాయిబాబు, డ్వామా పీడీ రాజగోపాలరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఎంపీడీవో జివి సూర్యనారాయణ, నెంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు లంకే నారాయణ ప్రసాద్, తలారి సోమశేఖరరావు, తహసిల్దార్ నారదముని, ఆర్ఐ బొర్రా అనురాధ, ఎంఈవో దుర్గాప్రసాద్, ఏఈలు సుగుణ, అనిల్‌కుమార్, నాగబాబు పాల్గొన్నారు.

## టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

## ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



## సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

## రంగులు వేయండి



## జంతర్‌మంతర్

1. కా్ప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

## జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸.....................
2. YRAE ▸.....................
3. TECU ▸.....................

## పదాలు కనుక్కోండి

### APRIL
### WORD SEARCH

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| a | d | x | a | l | i | p | c | w | a | i |
| y | i | g | b | e | e | d | u | j | n | s |
| k | a | a | i | o | l | a | v | t | h | s |
| u | m | e | o | h | o | f | d | u | o | e |
| f | b | z | i | i | u | f | h | l | i | m |
| a | n | c | k | j | a | o | i | i | i | y |
| h | d | b | n | g | r | d | o | p | u | i |
| a | e | e | e | l | b | i | i | o | j | v |
| m | a | g | f | o | o | l | u | d | p | a |
| e | a | s | t | e | r | v | i | k | e | x |
| p | s | a | l | m | e | o | i | o | u | a |
| b | v | t | o | u | u | n | c | t | o | t |
| c | u | n | d | e | r | g | r | a | d | s |
| p | a | s | s | o | v | e | r | u | u | e |
| e | s | h | o | w | e | r | s | r | y | i |
| d | a | t | a | b | f | e | d | u | r | n |
| v | b | l | o | o | m | q | f | s | a | i |
| e | s | h | p | f | g | z | v | w | x | a |

WORDS
- showers
- underground
- daffodil
- tulip
- bloom
- taurus
- diamond
- earth
- easter
- passover
- fool

కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

# పార్క్ కోసం పాప పోరాటం




**పా**ర్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.




### ప్రజల డబ్బు దుర్వినియోగం

**న**వ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా' అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

## బొమ్మ గీయండి





## దారి కనుక్కోండి



## నవ్వుల్ నవ్వుల్

**టీచర్ :** మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?
**బంటి :** తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.
**టీచర్ :** !!!!!!!!

## చుక్కలు కలపండి



## చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## జవాబులు

చెప్పగలరా?: విలోమం జంతర్‌మంతర్: 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్: 1. WOOL 2. YAER 3. CUTE

# స్వల్ప వివాదంతో దంపతుల ఆత్మహత్య

**చందర్లపాడు:** మండలంలోని కోనాయ పాలెం గ్రామంలో కుటుంబ కలహాలతో పురుగు మందు తాగి దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామానికి చెందిన కన్నెకంటి దాసు (40), కన్నెకంటి బుజ్జి (36) శుక్ర వారం రాత్రి గొడవ పడి పురుగుమందు తాగి మృతి చెందారు. వారికి ఒక ఆడపిల్ల, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. సొంతంగా అర ఎకరం పొలం ఉన్న దాసు మరో మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. వ్యవసాయంలో కలసి రాక అప్పుల పాలయ్యారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం భార్యాభర్తల మధ్య చెలరేగిన చిన్న వివాదం వారి ఆత్మహత్య లకు దారి తీసింది. భార్యతో గొడవ పడిన దాసు ఇంట్లో ఉన్న పురుగుమందు తాగే ప్రయత్నం చేయడంతో చిన్న కుమారుడు వంశీ అడ్డుకున్నాడు. అంతలోనే భార్య బుజ్జి హఠాత్తుగా పురుగుమందు తాగింది. దీంతో పిల్లలు ముగ్గురు తల్లిని రక్షించుకొనే ప్రయత్నం చేస్తుండగా, తండ్రి కూడా పురుగు మందు తాగాడు. ఇరువురినీ నంది గామ ప్రభుత్వాసుపత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. ఇరువురూ మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. తల్లిదం డ్రుల మరణంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. కుమార్తె స్నేహ డిగ్రీ పూర్తి చేసి టైలరింగ్ చేస్తోంది. పెద్ద కుమా రుడు నవీన్ ఇంటర్ పూర్తి చేయగా, చిన్న కుమారుడు వంశీ ఇంటర్ చదువుతున్నాడు. మృతదేహాలను శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసా ద్‌లు సందర్శించి నివాళులర్పించారు.



ఆత్మహత్య చేసుకున్న కన్నెకంటి దాసు. బుజ్జి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య



## రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**గుడివాడ (రాజేంద్రనగర్):** రైలుకింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. గుడి వాడ రైల్వే పోలీసుల కథనం ప్రకారం, సుమారు 35-40 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తి శనివారం వడ్లమన్నాడు - పెడన రైల్వేస్టేషన్ మధ్య రైలుకింద పడి మృతి చెందాడు. మృతు డు ఎరుపురంగుపై నలుగు, తెలుపు చారల పొడవు చేతుల చొక్కా, ఖాకీ ప్యాంట్ ధరించి మెడలో శిలువ గుర్తుగల దండ వేసుకొని ఉన్నాడు. మృతుని వివరాలు తెలిసిన వారు 9490617075 నంబరును గాని, 08674-244352 నెంబరును గాని సంప్రదించాలని పోలీసులు తెలిపారు. రైల్వే పోలీసు ఎస్సై ఆరేపల్లి వెంకటేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**అవనిగడ్డ:** అవనిగడ్డ ఎనిమిదో వార్డు కిచెన్ సెంటర్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేక నూరుకు చెందిన మాదివాడ వీరరాఘవయ్యకు గాయాల య్యాయి. అవనిగడ్డ నుంచి వేకనూరుకు వీరరాఘవయ్య మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న మరో బైక్‌ను ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగింది. వీరరాఘ వయ్య తలకు తీవ్రగాయం కావటంతో స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన వీరరాఘవయ్య

## కాపుసారా విక్రయిస్తున్న మహిళకు రిమాండ్

**చాట్రాయి:** మండలంలోని చిన్నంపేట గ్రామంలో కాపుసారా విక్రయిస్తున్న శ్యామల మహే శ్వరిని అరెస్టు చేసి రెండు లీటర్ల కాపుసారా స్వాధీనం చేసుకున్నట్లు విస్సన్నపేట ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ తెలిపారు. నిందితురాలిని శనివారం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ చెప్పారు.

## తోటమూలలో చోరీ

**తోటమూల - గంపలగూడెం:** ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా దొంగలు చొరబడి రూ.75వేల నగదు, రెండు సెల్‌ఫోన్‌లు దొంగిలించారు. పెదకొమిర గ్రామపంచాయతీ పరిధిలో గల తోట మూల రింగ్‌సెంటర్ సమీపంలో నివాసం ఉంటున్న పంబిన హరికృష్ణ గృహంలో శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులంతా నిద్రిస్తున్న సమయంలో దొంగలు చొరబడి నగదు, సెల్‌ఫోన్‌లు దొంగిలించారు. హరికృష్ణ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## ఆశాజనకంగా పంటలు

**పత్తి చేలు కళకళ • పెసర కోతలు ప్రారంభం • ఏపుగా మొక్కజొన్న**

**కంచికచర్ల:** వాతావరణం అనుకూలంగా ఉండటంతో నందిగామ సబ్ డివిజన్‌లో పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. పత్తి చేలు కళకళలాడుతున్నాయి. చేలు పూత, పిందె దశకు చేరుకున్నాయి. పెసర కోతలు ప్రారంభ మయ్యాయి. వరినాట్లు నామమాత్రంగా ప్రారంభమయ్యాయి.

వాతావరణం మెట్ట పంటలకు అనుకూలంగా ఉంది. భారీ వర్షాలు లేకపోయినప్పటికీ అడపాదడపా పడుతున్న జల్లులకు పంటలు కళకళలాడుతున్నాయి. డివిజన్ పరిధిలో గల నాలుగు మండలాల్లో ఈ ఏడాది 40 వేల ఎకరాల్లో పైగా రైతులు పత్తి పంట వేశారు. పూత, పిందెలతో చేలు ఆశాజనకంగా ఉన్నాయి. జూన్ నెల మొదటివారంలో సాగు చేసిన చేలల్లో కాయలు కూడా పడ్డాయి. ఇప్పటి వరకు చీడపీడలు పెద్దగా ఆశించలేదు. ఇటీవల పలువురు శాస్త్రవేత్తలు పత్తి చేలను పరిశీలించారు. శనగ పచ్చ పురుగు ఆనవాళ్లు లేవని చెప్పారు. కర్నూల్ జిల్లాలో పురుగు ఆనవాళ్లు కనిపించినందున ఎప్పటికప్పుడు తోటలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. కాపు దిగుతున్న సమయంలో వాతావరణం అనుకూలంగా ఉండటంతో ఆశించిన దిగుబడులు వస్తాయన్న సంతోషంతో రైతులు ఉన్నారు. పెసర కోతలు ప్రారంభమయ్యాయి. డివిజన్‌లో నాలుగు వేల ఎకరాల్లో రైతులు పెసర పంట వేశారు. రెండు మూడు రోజుల నుంచి కోతలు జరుగుతున్నాయి. పలువురు రైతులు యంత్రాలతో కోయిస్తున్నారు. దిగుబడులు ఆశాజనకంగానే ఉన్నాయి. ఎకరానికి మూడు నుంచి నాలుగు బస్తాలు వస్తున్నాయి. పెసల నాణ్యత కూడా బాగుంది. వాతావరణం అనుకూలిస్తే వారం పది రోజుల్లో పెసర పంట చేతికి దక్కనున్నది. ఈఏడాది మొక్కజొన్న విస్తీర్ణం పెరిగింది. ప్రస్తుతం మొక్కజొన్న చేలు ఏపుగా పెరిగాయి. కండెల దశకు చేరింది. పశువుల మేత కోసం గింజలు గట్టిపడక ముందే మొక్కజొన్న చేలను కొనేందుకు వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు.



పూత, పిందె దశకు చేరుకున్న పత్తి చేను

# భూ వివాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు

**నందివాడ:** భూమి విషయమై తలెత్తిన వివాదంలో రెండు వర్గాలు పరస్పరం కర్రలతో దాడులు చేసుకోవడంతో ఏడుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన మండ లంలోని కుదరవల్లి గ్రామంలో శుక్రవారం అర్ధ రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన గుజ్జుల మోజేష్, పశ్చిమ గోదావరి జిల్లా పెదపాడు మండలం రాళ్ళపల్లివారిపాలెంకు చెందిన పండు రాజు బంధువులు. పండు రాజు 2010లో కుదవరల్లి గ్రామంలో 3.60 సెంట్ల భూమిని కొనుగోలు చేశాడు. దానిని తన చుట్టమైన మోజేష్‌కు లీజుకు ఇచ్చాడు. రాజు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. రాజు పొలం 3.60 సెంట్లను తనకు అమ్మాడని ఈ ఏడాది జూన్ 30న మోజేష్ గ్రామ వీఆర్వో బ్రహ్మేశ్వరరావుకు చెప్పి దస్తావేజులు చూపి పొలానికి శిస్తులు కట్టాడు. విషయం తెలుసు కున్న రాజు తన పొలం ఎవరికి అమ్మలేదని, దొంగ డాక్యుమెంట్లు చూపి తన పొలాన్ని మొజేష్ కాజేయాలని చూస్తున్నాడని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై ఇరువర్గాలు కోర్టుకెక్కాయి. ఇది ఇలా ఉండగా హైదరాబాద్ నుంచి కుదరవల్లికి శుక్రవారం రాజు కుటుంబ సభ్యులు పొలం విషయమై మాట్లాడడానికి వచ్చారు. రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. వివాదం ముదిరి పరస్పరం కర్రలతో తలపడ్డారు. గుజ్జుల మోజేష్, అతని తండ్రి నాగభూషణం, తల్లి కనకమ్మకు తలపై తీవ్ర గాయాలయ్యాయి.



తీవ్రంగా గాయపడిన గుజ్జుల నాగభూషణం, కనకమ్మ



గుజ్జుల మోజేష్, పండు రాజు

భార్య సుధారాణి చెయ్యి విరిగింది. పండు రాజుకు తలపై తీవ్ర గాయం కాగా అతని భార్య సూర్యలక్ష్మి, తండ్రి మోహన్‌రావుకు తల లపై గాయాలయ్యాయి. స్థానికులు గొడవను నివారించి 108కు సమాచారం అందించడంతో క్షతగాత్రులను గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి తీవ్రంగా ఉండడంతో గుజ్జుల మోజేష్, గుజ్జుల సుధారాణి, గుజ్జుల నాగభూ షణం, గుజ్జుల కనకమ్మ, పండు రాజును మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ ప్రభు త్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసు కున్న గుడివాడ డీఎస్పీ పి.మహేష్, గుడివాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై పి. రాంబాబు గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందు తున్న వారిని పరామర్శించారు. మోజేష్, రాజు ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసినట్టు ఎస్సై రాంబాబు తెలిపారు.

## యువకుడిపై దాడి

**పామర్రు:** తమకు దారి వదలలే దంటూ ద్విచక్ర వాహనంపై వెళుతున్న యువకుడిపై ఇరువురు దాడి చేశారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి స్థానిక చల్లపల్లి రోడ్డులో జరిగింది.

మువ్వల బాలవెంకటమురళీకృష్ణ (26) బైక్‌పై నాలుగురోడ్ల కూడలివైపు వెళుతుండగా, తమకు దారి వదల లేదంటూ వెనుక నుంచి బైక్‌పై వస్తున్న ఆంజనేయులు, పవన్ అతనితో ఘర్షణ పడ్డారు. స్థానికులు వారించినా విన కుండా మురళీకృష్ణపై వారు దాడిచేయ డంతో, అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై బి. అభిమన్యు కేసు నమోదు చేశారు.

## లారీ ఢీకొని యువకుడి మృతి

**విస్సన్నపేట:** లారీ ఢీకొనడంతో బైక్‌పై వెళుతున్న వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి తెల్లదేవరపల్లి గ్రామం వద్ద జరిగింది. విస్సన్నపేట నుంచి మోటారుసైకిల్‌పై తెల్లదేవ రపల్లి దళితవాడకు వెళుతున్న బొల్లిపోగు రాజును తిరువూరు వైపు నుంచి విస్సన్నపేట వైపు వస్తున్న లారీ ఢీకొంది. లారీ వెనుకచక్రాలు రాజు పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విస్సన్నపేట ఎస్సై ఎం.చిరంజీవి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. లారీని విస్సన్న పేట స్టేషన్‌కు తరలించారు. శనివారం తిరువూరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చిరంజీవి తెలిపారు.



మృతిచెందిన రాజు (ఫైల్ ఫొటో)

## పేకాట శిబిరంపై దాడి: రూ.99,100 స్వాధీనం

**జి.కొండూరు:** మండల పరిధిలోని పికపాక శివారు కడింపోతవరం గ్రామం సమీపంలో జామాయిల్ తోటలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పేకాటపై ఎస్సై డి.రాజేష్ శుక్రవారం అర్ధరాత్రి సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు. 11 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.99,100 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

## కరెంట్ అఫైర్స్


రామచంద్రారెడ్డి ఉప్పుల

### నియామకం

## ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

**గు**జరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

## నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



**నీ**తి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

## 45వ సీజేగా దీపక్ మిశ్రా

**సు**ప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

## ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

**భా**రత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

## తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

**దే**శంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

### అవార్డులు

## గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

**సి**నీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

## భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

**జా**తీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

## దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



**స్ల**మ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సౌనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

### క్రీడలు

## పరుగుకు బోల్ట్ వీడ్కోలు



**ది**గ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

## టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

**ఐ**సీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

## ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

**ముం**బైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

## విజేందర్ జైత్రయాత్ర

**భా**రత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

### స్వయం ఉపాధి


మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

**దుస్తులను** ఉతకడానికి సబ్బు, పౌడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

## లిక్విడ్ డిటర్జెంట్స్



**తక్కువగా ఉన్న తలసరి వినియోగం:** అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**ద్రవరూప డిటర్జెంట్స్:** మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పౌడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

**పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు:** ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

**మధ్యస్థ ధర ఉత్పత్తులు:** వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

**ప్రీమియం ఉత్పత్తులు:** వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పౌడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

**లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం:** ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

**యంత్ర పరికరాలు:**
- స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ ఫెజ్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

**ముడి పదార్థాలు**
- పాలిమర్
- ఎఒఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఎస్
- ఎస్ఎల్ఇఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్‌ఫ్యూమ్స్
- కలర్స్

**తయారీ విధానం:** ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

**మార్కెటింగ్:** లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

**పరిశ్రమ వివరాలు:**

**ఉత్పత్తి సామర్థ్యం:** 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

**పరిశ్రమ వ్యయం:** రూ.45 లక్షలు

# How much did the member gain?

## QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40 (4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days (5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour (4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50 (5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

**Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.**
**Pie-chart show the percentage distribution of number of students who likes different subject**
**Total number of students = 1800**




6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69% (5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998 (5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15 (5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM (4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25 (5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours (4) 1 hours (5) 5 hours



**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

## RRB, PO's & Clerks Special

## Answers With Explanation

1. (1) C.I − S.I = $P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow P = ₹1600$
When interest compounded half-yearly,
C.I = $1600\left[\left(1+\frac{5}{100}\right)^4-1\right]$
$= 1600\times\left(\frac{194481}{160000}-1\right)$
$= 1600\times\frac{34481}{160000} = ₹\,344.81$
S.I = $\frac{1600\times2\times10}{100} = ₹\,320$
∴ Required difference
= 344.81 − 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.
Let Alka $x$ days to complete the work.
$\frac{x}{20}+5\left(\frac{1}{20}+\frac{1}{25}\right)=1$
$\Rightarrow \frac{x}{20}+5\times\frac{9}{100}=1$
$\Rightarrow \frac{x}{20}=1-\frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20}=\frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be $x$ hours.
$\frac{600}{x}-\frac{600}{x+\frac{1}{2}}=200$
$\Rightarrow \frac{600}{x}-\frac{1200}{2x+1}=200$
$\Rightarrow 2x^2+x-3=0$
$\Rightarrow 2x^2-2x+3x-3=0$
$\Rightarrow 2x(x-1)+3(x-1)=0$
$\Rightarrow (2x+3)(x-1)=0 \Rightarrow x=\frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of $x$.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}}=\frac{4}{9}$
$\frac{\text{Oil}}{\text{Tea}}=\frac{1.5}{14}=\frac{3}{28}$
$\frac{\text{Tea}}{\text{Coffee}}=\frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg = $\frac{462}{11}$ = ₹ 42
∴ Cost of 2.5 kg wheat
= $\frac{42}{168}\times20\times2.5$ = ₹ 12.5

5. (5) Required probality
= $\frac{6c_1\times24c_1}{30c_2}+\frac{6c_2}{30c_2}$
= $\frac{6\times24}{435}+\frac{15}{435}=\frac{48}{145}$

**(6-10):**

6. (1) No. of male who likes Physics
= $1800\times\frac{17}{100}\times\frac{7}{9}=238$
Total no. of students who like Chemistry = $1800\times\frac{23}{100}=414$
∴ Required % = $\left(\frac{238}{414}\times100\right)$%
= 57.48% ≈ 57%

7. (2) Required total
= $1800\times\left(\frac{23+12+27}{100}\right)$
= $1800\times\frac{62}{100}=1116$

8. (2) Total no. of students who like English and Physics together
= $1800\times\left(\frac{27+17}{100}\right)=792$
Total no. of students who like Mathematics and Biology together
= $1800\times\left(\frac{13+12}{100}\right)=450$
∴ Required difference
= 792 − 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics
= $1800\times\frac{13}{100}\times\frac{150}{100}$
= 351
No. of students who like Hindi
= $1800\times\frac{8}{100}\times\frac{75}{100}=108$
∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet $t$ hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
= $150t$ km
Distance travelled by second train
= $200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t+200(t-3)=2375$
$\Rightarrow 350t=2375+600$
$\Rightarrow 350t=2975$
$\Rightarrow t=8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
= $2\pi r=\pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
= $\frac{7700}{3500}=\frac{11}{5}$ m.
$\Rightarrow \pi d=\frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7}\times d=\frac{11}{5}$
$\Rightarrow d=0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P = $50000\times\frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
= $47{,}500\times\frac{85}{100}$ = ₹40,375
and additional discount for cash payment
= $40{,}375\times\frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 − 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
= $\left(\frac{1}{6}+\frac{1}{10}\right)=\frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
= $\left(\frac{1}{10}+\frac{1}{15}\right)=\frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
= $\frac{4}{15}+\frac{1}{6}=\frac{13}{30}$
Then, in 4 hours = $2\times\frac{13}{30}$
= $\frac{13}{15}$
∴ Empty part = $1-\frac{13}{15}=\frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time = $\left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$
= $\frac{1}{2}$ hours
∴ Total time taken = $4+\frac{1}{2}=4+\frac{1}{2}$ hours

## ఉద్యోగాలు

### ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
**మొత్తం ఖాళీలు:** 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
**ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు:** ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
**టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
**పరీక్ష ఫీజు:** రూ.100
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 2
**వెబ్‌సైట్:** www.mha.nic.in

## అడ్మిషన్స్

### తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
**కోర్సు కాలవ్యవధి:** మూడేళ్లు
**గవర్నమెంట్ సంస్థలు - సీట్లు:** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
**అర్హత:** 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా
**గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 18
**ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** అక్టోబరు 7
**క్లాసులు ప్రారంభం:** అక్టోబరు 21 నుంచి
**రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.200
**రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 24
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 28
**ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 4
**వెబ్‌సైట్:** http://dme.telangana.gov.in

## సినిమాలు

| | |
|---|---|
| నటరాజ్ | : ఇదేం దెయ్యం |
| రేవతి | : దువ్వాడ జగన్నాథం |
| మినీ రేవతి | : నక్షత్రం |
| వినాయక్ | : దర్శకుడు |
| సిరికృష్ణ | : గౌతమ్‌నంద |
| సిరి వెంకట్ | : ఫిదా |
| వెంకటేశ్వర | : రాజు నేనే మంత్రి నేనే |
| రామ్‌శాంతి | : గ్రీన్‌కార్డ్ |
| బృందావన్ | : శమంతకమణి |
| రామరాజు | : వాసుకి |

# ఏజే కళాశాలకు కొత్త సొగసులు

**శిథిలావస్థలో ఉన్న భవనాల పునర్నిర్మాణం**

**కూలిపోయిన షెడ్ల స్థానంలో కొత్తవి నిర్మాణం**

**రూ.25 లక్షలతో కెమిస్ట్రీ సెక్షన్ భవనాల పునరుద్ధరణ**



ఆంధ్ర జాతీయ విద్యాపరిషత్ సంస్థల ముఖద్వారం

**మచిలీపట్నం-టౌన్:** ఆంధ్ర జాతీయ విద్యాపరిషత్ పరిధిలోని విద్యా సంస్థల భవనాలు కొత్త సొగసులు సంతరించుకుంటున్నాయి. శిథిలమైన ఆంధ్ర జాతీయ కళాశాల, ఐటీఐ భవనాల పైకప్పులను పునర్నిర్మించారు. ఐటీఐ కళాశాలలో కూలిపోయిన రేకుల షెడ్లను, పెంకుటిళ్ల పైకప్పులను తొలగించి నూతనంగా షెడ్లు నిర్మించారు. దాదాపు 20 లక్షల వ్యయంతో భవన నిర్మాణాలు పూర్తి చేశారు. కృష్ణా పుష్కరాల సందర్భంగా రూ.25 లక్షల వ్యయంతో కెమిస్ట్రీ సెక్షన్ భవనాలను పునరుద్ధరించారు. విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం వారు కళాశాల భవనాలకు రూ.16.5 లక్షలు విడుదల చేశారు. మళ్లీ కళాశాల అనుబంధ సంస్థలకు పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు యాజమాన్యం కృషి చేస్తోంది. నాక్ నుంచి బి++ గుర్తింపు వచ్చింది. కళాశాల ఆడిటోరియం, ఏజే బీఈడీ కళాశాల ముందు గ్రీనరీ పెంచుతున్నారు.

### 10 లక్షలతో ఐటీఐకి పరికరాలు

### కె.ఎన్.వి.డి.ప్రసాద్, ఈవో



గతంలో పరిషత్ ఆదాయం రూ.8 లక్షలు ఉండేది. నేను కరస్పాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆదాయాన్ని రూ.35 లక్షలకు పెంచాం. కళాశాలలకు ఉన్న పొలాలకు కౌలు పాటలు నిర్వహించి ఆదాయపు వనరులు పెంచాం. ఏజే ఐటీఐకి రూ.10 లక్షలతో పరికరాలు కొనేందుకు ప్రణాళిక రూపొందించాం. కళాశాలలో ఖాళీగా ఉన్న ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులను ముందుగా భర్తీ చేయదలిచాం. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు, పాటలు నేర్పుతున్నాం. స్వర్గీయ కోపల్లె హనుమంతరావు ఆశయాల మేరకు కళాశాలను శక్తి వంచన మేరకు తీర్చిదిద్దుతున్నాం.



ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన గ్రీనరీ, పాత షెడ్లకు కొత్తగా వేసిన రేకుల పైకప్పులు

## నేడు విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు

**మచిలీపట్నం-టౌన్:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవోపా ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు విద్యార్థులకు దేశభక్తి గీతాలు, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్టు పాలకుర్తి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పాలకుర్తి సూర్యవరప్రసాద్ తెలిపారు. 5, 6, 7 తరగతుల విద్యార్థులకు దేశభక్తి గేయాల పోటీలు, 8, 9, 10 తరగతులకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. కాగా ఆదివారం సాయంత్రం బృందావన గోసంరక్షణ సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానం హాలులో పదేళ్లలోపు బాలికలకు పవిత్ర వేషధారణ పోటీలు నిర్వహిస్తామని వరప్రసాద్ తెలిపారు.

## కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేయండి

**మచిలీపట్నం-టౌన్:** టీటీడీ కల్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి జరిగే కృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేయాలని ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం కోరారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శనివారం కృష్ణాష్టమి వాల్‌పోస్టర్లు, కరపత్రాలను భక్తులతో కలసి ఆవిష్కరించారు. గోపూజలు, కోలాటాలు, బాలగోపాలం, ఉట్టి మహోత్సవాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. గొరిపర్తి పాపరాజు, నాగబోయిన రవి, శేకుబోయిన సుబ్రహ్మణ్యం, గోళ్ళ బాబూరావు, భట్రాజు రాంబాబు, జి.రాజు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 80 శాతం ఉత్తీర్ణత సాధించిన హర్ష విద్యార్థులు

**మచిలీపట్నం-టౌన్:** కృష్ణా విశ్వవిద్యాలయం 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో హర్ష కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. బీకాంలో 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కె.సురేష్ తెలిపారు. బీఎస్సీ గణితంలో 100 శాతం ఉత్తీర్ణులయ్యారని, వచ్చే నెల నుంచి ఇంటర్ విద్యార్థులకు ఎంసెట్‌లో శిక్షణ ఇస్తారన్నారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు నగీనాబేగం, కొండాలమ్మను డైరెక్టర్ ఈశ్వర్ సుహాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వి.నాగబాబు, జ్ఞానకుమారి, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండ చంద్రన్న బీమా

### ఎంపీటీసీ కొల్లూరి సురేష్

**మచిలీపట్నం-రూరల్:** పేదలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎస్.ఎన్.గొల్లపాలెం ఎంపీటీసీ కొల్లూరి సురేష్ అన్నారు. మండల పరిధిలోని ఎస్.ఎన్.గొల్లపాలెంలో ఇటీవల బొర్రా బాలకృష్ణ మరణించారు. బాలకృష్ణ భార్యకు శనివారం చంద్రన్న బీమా సొమ్ము రూ.5 వేలు బీమా మిత్ర సరళాదేవి, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు సుదగాని వెంకటదుర్గారావు, బొర్రా రాజేష్, రాజులపాటి వెంకన్న, మురారి ప్రసాద్‌తో కలిసి ఎంపీటీసీ అందజేశారు. మిగిలిన 25 వేల రూపాయల మొత్తాన్ని ఆమె ఖాతాలో వేస్తారని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



బీమా సొమ్ము అందజేస్తున్న ఎంపీటీసీ సురేష్

## ఆనందాల ఆదివారంలో పాల్గొననున్న మంత్రి, కలెక్టర్

**మచిలీపట్నం-టౌన్:** బందరు కోనేరుసెంటర్‌లో ఆదివారం నిర్వహించనున్న ఆనందాల ఆదివారం కార్యక్రమాలకు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, కలెక్టర్ లక్ష్మీకాంతం హాజరవుతారని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ శనివారం తెలిపారు.

## రంగనాథన్ సేవలు మరువలేం

**మచిలీపట్నం-టౌన్:** గ్రంథాలయాలకు డా.ఎస్.ఆర్.రంగనాథన్ చేసిన సేవలు మరువలేమని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉప గ్రంథ పాలకుడు ఎం.వి.డి.టి.నగేష్ అన్నారు. స్థానిక జిల్లా గ్రంథాలయంలో శనివారం లైబ్రేరియన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నగేష్ ప్రసంగిస్తూ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రంలో నూతన వర్గీకరణ విధానాన్ని తీసుకు వచ్చారన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరునికి విశేష అర్చనలు

**మచిలీపట్నం-టౌన్:** చిలకలపూడి పాండురంగస్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి శనివారం నమకచమకాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేదపండితులు విష్ణుభొట్ల రామశర్మ ఆధ్వర్యంలో భక్తులు సుబ్రహ్మణ్య హోమం నిర్వహించారు.



విజయగణపతి స్వామి ప్రతిష్ఠా కార్యక్రమంలో పూజలు చేస్తున్న భక్తులు

## విజయగణపతి స్వామి ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం

**మచిలీపట్నం-టౌన్:** బందరు కాలేఖాన్‌పేటలో విజయగణపతి స్వామి వారి ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమం శనివారం వైభవంగా ప్రారంభమైంది. పంచాహ్నిక దీక్షలు ప్రారంభమయ్యాయి. శైవాగమ సంప్రదాయ ప్రకారం 16న స్వామి వారిని ప్రతిష్ఠించనున్నారు. మాజీ కౌన్సిలర్ యర్రా శ్రీనివాస్ దంపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.4.22 కోట్ల స్త్రీ నిధి రుణాల పంపిణీ లక్ష్యం

### స్త్రీనిధి ఏజీఎం శశికుమార్

**మచిలీపట్నం-టౌన్:** స్త్రీ నిధి కింద బందరు పట్టణంలోని స్వయం సహాయక సంఘాలకు రూ.4.22 కోట్ల రుణాలు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని స్త్రీనిధి ఏజీఎం శశికుమార్ పేర్కొన్నారు.

చిలకలపూడిలోని మహిళా సమాఖ్య కార్యాలయం సమావేశపు హాలులో శనివారం రుణాల పంపిణీ, రికవరీ తదితర అంశాలపై సమాఖ్య ప్రతినిధులు, సీవోలతో ఏజీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు మహిళా సమాఖ్యల సభ్యులకు ఇప్పటికి రెండు కోట్ల 25 లక్షల రుణాలు అందించామన్నారు. మహిళా సమాఖ్యల నుంచి కనీసం 75 శాతం రుణాలు రికవరీ అయితేనే తిరిగి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

రెండో మహిళా సమాఖ్య నుంచి 79 శాతం రికవరీ జరిగిందని, అందువల్ల ఈ సమాఖ్య సభ్యులకు రుణాలు అందిస్తామన్నారు. మొదటి సమాఖ్య సభ్యులు 67 శాతం మాత్రమే చెల్లించినందున రుణాలు పొందలేరన్నారు. 95 శాతం రికవరీకి సభ్యులు కృషి చేయాలన్నారు.

రుణాలు తీసుకున్న డ్వాక్రా మహిళలు స్వయం సంవృద్ధి కావాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మేనేజరు యర్రంశెట్టి రాజ్‌గోవింద్, సీవోలు శ్రీనివాస్, బోగేశ్వరరావు, మమత, తదితరులు పాల్గొన్నారు.

# దినఫలాలు

**అదృష్టసంఖ్యలు: 3, 4**

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమాను బంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఏదో వెలితి బాధిస్తుంది.

**మిథునరాశి: (మే21-జూన్21):** బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

**సింహారాశి:(జూలై24-ఆగస్టు23):** సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

**కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23):** సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్స్, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

## బ్రాయిలర్ ధరలు

**అమరావతి (రూ.లలో)**

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 82, 89, 99 |
| చికెన్ విత్ స్కిన్ | 158 |
| చికెన్ స్కిన్‌లెస్ | 168 |

## బ్రాయిలర్ ధరలు

**వెన్‌కాబ్ (రూ.లలో)**

| | |
|---|---|
| ఫారం ధర | 78 |
| రిటైల్ ధర | 92 |
| చికెన్ విత్ స్కిన్ | 129 |
| చికెన్ స్కిన్‌లెస్ | 152 |

## బులియన్

| | |
|---|---|
| బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం | రూ.3,00,000 |
| 22 క్యారెట్లు (10 గ్రా) | రూ.27,900 |
| వెండి (కిలో) | రూ40,600 |
| వెండి (10 గ్రా) | రూ.406 |

## గన్నవరం నుంచి విమాన వేళలు

| ఎయిరిండియా | సమయం |
|---|---|
| ఢిల్లీ | 9.05 (మంగళవారం మినహా) |
| | 17.20, 20.40(ప్రతిరోజూ) |
| హైదరాబాద్ | 12.10 (బుధవారం) |
| | 17.20 (ప్రతిరోజూ) |
| విశాఖపట్నం | 10.55(బుధవారం మినహా) |
| | 15.35 (బుధవారం) |
| తిరుపతి | 7.55(బుధవారం మినహా) |
| **స్పైస్‌జెట్** | |
| హైదరాబాద్ | 9.35 (ప్రతిరోజూ) |
| | 17.35 (ప్రతిరోజూ) |
| చెన్నై | 14.00 (మంగళవారం) |
| | 17.20 (మంగళ మినహా) |
| బెంగళూర్ | 14.00 (మంగళ మినహా) |
| | 20.00 (ప్రతిరోజూ) |
| **ట్రూజెట్** | |
| హైదరాబాద్ | 21.55 (ప్రతిరోజూ) |
| చెన్నై | 7.55 (ప్రతిరోజూ) |
| | 17.15 (మంగళ,బుధ, గురు) |

## నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.52

## నూజివీడు ట్రిపుల్‌ఐటీలో యువజన వారోత్సవాలు 18న

**నూజివీడు రూరల్:** యువజనసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన నూజివీడు ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లోని ఎన్‌ఏసీ భవనంలో యువజన వారోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తారని నూజివీడు ఎంపీడీవో పి.అనురాధ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణాజిల్లా యువజనసంక్షేమశాఖ రెవెన్యూ డివిజన్‌స్థాయి యువజనోత్సవాల్లో (2017) పాల్గొనే వారు 15 నుంచి 29సంవత్సరాల్లోపు ఉండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలైన హిందుస్థానీ, కర్నాటక, సంగీతాలతో పాటు సితార్, వీణ, తబలా, ఫ్లూట్, మృదంగం, హార్మోనీ, గిటార్ వాయిద్యకారులు కూచిపూడి, భరతనాట్యం, కథక్, మణిపూరి, ఒడిస్సీ నృత్యకారులు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఇతర వివరాలకు 0866-2452722 నంబర్‌కు సంప్రదించాలని ఎంపీడీవో తెలిపారు.

## సీతారామాంజనేయ స్వాములకు జలాధివాసం

**జగ్గయ్యపేటరూరల్:** తక్కెళ్లపాడు గ్రామంలో లక్ష్మణ సమేత సీతారామాంజనేయ దేవాలయంలో ప్రతిష్ఠలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం గణపతిపూజ, జలాధివాసం నిర్వహించారు. పాలేరు నుంచి మహిళలు జలబిందెలతో జలాలను తీసుకువచ్చి శుద్ధి చేశారు. అనంతరం విగ్రహాలు, ధ్వజస్తంభానికి గ్రామోత్సవం నిర్వహించారు. పై కార్యక్రమాలను వావిలాల లక్ష్మీనారాయణ శర్మ, కోదండ రామశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


పాలేరు నది నుంచి నీరుతీస్తున్న మహిళలు


ధ్వజస్తంభానికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

## దేశ నేతల పట్ల ఉన్నత అభిప్రాయాలను పెంచాలి

**డీఈవో దేవానందరెడ్డి**


దేశభక్తి గేయానికి నృత్య ప్రదర్శన తిలకిస్తున్న డీఈవో దేవానందరెడ్డి

**గుడివాడ (రాజేంద్రనగర్) :** మన దేశ స్వాతంత్ర్య సముపార్జనకు ప్రాణాలుసైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన జాతి నేతల జీవిత చరిత్రలను చిన్నారులకు తెలిపి వారిలో స్ఫూర్తి నింపాలని డీఈవో దేవానందరెడ్డి అన్నారు. ఆగస్టు 15న మచిలీపట్నం పోలీస్‌పెరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు విద్యార్థుల ప్రదర్శన దృష్ట్యా ఎంపిక చేసిన విద్యార్థుల ప్రదర్శనను శనివారం సాయి ఉషోదయ పాఠశాలలో తిలకించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నృత్యాలను చూసి వారిని అభినందించారు. గుడివాడ నుంచి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, సాయి ఉషోదయ హైస్కూల్ విద్యార్థులను స్వాతంత్ర్య సంబరాల్లో ప్రదర్శన ఇవ్వడానికి ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో కమలకుమారి, ఎంఈవో గంటా చినవెంకటేశ్వరరావు, ఉషోదయ ప్రిన్సిపాల్ తుమ్మల రత్న, గరల్స్ హైస్కూల్ హెచ్‌ఎం పుట్టి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి లక్ష్యాలను సాధించాలి


ఐటీ, కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల నృత్యాలు


మెకానికల్ విద్యార్థి నృత్య ప్రదర్శన

**గుడ్లవల్లేరు :** ప్రతి ఒక్క విద్యార్థి 21, 22 సంవత్సరాల వరకు కష్టపడి తమ లక్ష్యాలను సాధిస్తే వారి జీవితకాలం సంతోషంగా గడపగలరని గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీంద్రబాబు అన్నారు. శనివారం గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం, ఐటీ విభాగం, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం(ఫ్రెషర్స్ డే) నిర్వహించారు. విభాగాధిపతులు, లెక్చరర్ల పర్యవేక్షణలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వారికి ధైర్యం కలిగించే విధంగా వారితో కలిసి ఆటపాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మెకానికల్ హెచ్‌వోడీ శాస్త్రి, ఐటీ హెచ్‌వోడీ కవిత, కంప్యూటర్ సైన్స్ హెచ్‌వోడీ నారాయణ, ఆయా విభాగాల మెంటార్‌లు, జవహర్‌బాబు, రాజారావు, బాబురావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వరుస సెలవులతో కిక్కిరిసిన ఆర్టీసీ


బస్సు ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు

**కంచికచర్ల:** వరుస సెలవులు,,,, వివాహది శుభకార్యాలతో ఆర్టీసీ పంట పండింది. శనివారం బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడాయి. నిలబడేందుకు వీలుపడకపో వటంతో ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. వరుసగా నాలుగు రోజులు సెలవులు రావటంతో విద్యార్థులు, ఉద్యోగులు స్వగ్రామాలకు బయలుదేరారు. ఈ రోజు శుభకార్యాలు ముఖ్యంగా పెళ్లిళ్లు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ప్రయాణికుల తాకిడి ఎక్కువైంది. కంచికచర్ల, నందిగామ బస్‌స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసాయి. ప్రతి బస్సు కూడా కిటకిటలాడింది. నిలబడేందుకు కూడా ఖాళీ లేకపోవటంతో బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది.

## స్వాతంత్ర్య దిన వేడుకలు అలరించాలి

**కలెక్టర్ లక్ష్మీ కాంతం**

**మచిలీపట్నం- కల్చరల్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, ఈసందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు అలరింపచేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించనున్న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్‌ను కలెక్టర్ శనివారం సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు సూచించారు. నిర్వహణకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.


పోలీసు పెరేడ్ గ్రౌండ్‌ను సందర్శించి సూచనలు ఇస్తున్న కలెక్టర్

# చింతలపూడితో ఏడాదిలోగా గోదావరి జలాలు

## ముఖ్యమంత్రి సభావేదిక, ఎత్తిపోతల పథకం శిలాఫలకాన్ని పరిశీలించిన మంత్రి దేవినేని ఉమా

**విస్సన్నపేట:** చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని సంవత్సరంలోగా పూర్తిచేసి గోదావరి జలాలను ఈ ప్రాంతంలో ప్రవహించేలాగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. విస్సన్నపేట సమీపాన ఎన్ఎస్పీ కాలువవద్ద శనివారం మంత్రి దేవినేనిఉమ పర్యటించి ముఖ్యమంత్రి ప్రసంగించనున్న సభావేదిక స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఈ నెల నాలుగవ వారంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న చింతలపూడి ఎత్తిపోతల పథకం శిలాఫలకాన్ని, పైలాన్ ఆవిష్కరణ స్థలాన్ని అధికారులతో కలిసి మంత్రి ఉమా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డిగూడెం నుంచి 106 కిలోమీటర్ల దూరం ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటుచేశారన్నారు. ఈ పథకం పరిధిలో తెలంగాణాకు చెందిన 20 ఎకరాల ఆయకట్టుకు కూడా గోదావరి జలాలు వెళ్లనున్నా యన్నారు. సంవత్సర కాలంలో ఈ పథకాన్ని పూర్తిచేసి ఈ మెట్టప్రాంత రైతాంగానికి వరప్రసాదంగా చింతలపూడి ఎత్తిపోతల ద్వారా గోదావరిజలాలను ఇస్తామన్నారు. 7వేల క్యూసెక్కుల నీటిని ఈ పథకం ద్వారా ఇవ్వనున్నామని, 7లక్షల ఎకరాల ఆయ కట్టుకు 34మండలాల్లో 21లక్షలమంది రైతులకు ఈ పథకం ద్వారా నీళ్ల అందిస్తామని, ఈ ప్రాంతంలో 188 చెరువులకు నీరు ఇవ్వనున్నామని తెలిపారు. విస్సన్నపేట మండలంలోని మెట్టప్రాంతాలైన నరసాపురం, తాతకుంట్ల, మారేమండ, మిట్టగూడెం, విస్సన్నపేట, కొండపర్వ మెట్టప్రాంతాలకు కూడా ఎత్తిపోతల ద్వారా నీరందించే కార్యక్రమాన్ని ఏకకాలంలో నిర్వహిస్తామని తెలిపారు. కృష్ణాజలాలు కూడా మరో మూడువారాల్లో మనకు రానున్నాయని తెలిపారు. ఈ పథకం సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు కృషికి ఈ ప్రాంత రైతాంగమంతా రుణపడి ఉంటుందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణాజిల్లాల్లో ఈ పథకం ద్వారా నీరందింది డెల్టాను మరిపించేరీతిలో అన్నిరంగాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం ఖరీఫ్‌సీజన్‌లో చాలావరకు నాట్లు కొనసాగాయన్నారు. ఎన్ఎస్పీ సీఈ వీర్రాజు, ఎస్ఈ వెంకటరమణ, ఈఈ అర్జున్‌రావు, డీఈ ఆనంద్‌బాబు, టీడీపీ రాష్ట్రనాయకులు నెక్కళపు వెంకటేశ్వరరావు, జలవనరులశాఖ ఎఫెక్స్ కమిటీసభ్యులు ఆళ్ళ వెంకటగోపాలకృష్ణ, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వై.పుల్లయ్యచౌదరి, విస్సన్నపేట డీసీ ఛైర్మన్ నాదెండ్ల చెన్నకేశవరావు (కేశబాబు), పుత్రేల ఎన్.ఎస్పీ నీటిసంఘం అధ్యక్షులు రాయలకిట్టు, విస్సన్నపేట మండల టీడీపీ అధ్యక్షులు నెక్కళపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి సభా వేదిక స్థలాన్ని టీడీపీ నాయకులతో కలిసి పరిశీలిస్తున్న మంత్రి ఉమా

# కార్మిక వ్యతిరేక విధానాలతో ఇబ్బందులు

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి చలసాని వెంకట రామారావు

### రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు ప్రారంభం

**నందిగామ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల దేశ వ్యాప్తంగా కార్మికులు ఇబ్బందులకు గురౌతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి చలసాని వెంకట రామారావు విమర్శించారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో శనివారం ఏఐటీయూసీ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చలసాని మాట్లాడుతూ, గ్లోబలైజేషన్ పేరుతో కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల వెన్ను విరుస్తున్నారన్నారు. కార్మిక చట్టాలలో సవరణలు తీసుకువచ్చి పెట్టుబడిదారులకు లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ చేసిన ఉద్యమాల ఫలితంగా ఎనిమిది గంటల పని సమయం అమలులోకి వచ్చిందన్నారు. కార్మిక హక్కుల సాధనే ధ్యేయంగా పని చేస్తున్న ఏఐటీయూసీ ఈ కుటిల రాజకీయాలపై నిర్మాణాత్మక పోరాటాలు చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో పెద్దయెత్తున ఉద్యమాలు చేసి కార్మికుల హక్కులు పరిరక్షిస్తామన్నారు. ఏఐటీయూసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జరబన నాగేశ్వరరావు మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడిదారుల రాజ్యం వచ్చిందన్నారు. వామపక్షాల పోరాటాల ఫలితమైన కార్మిక చట్టాల పట్ల నిర్లక్ష్య దోరణి అవలంభిస్తున్నారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అవలంభిస్తుందన్నారు. కార్మికులు సంఘటితమై నిరంతర పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలన్నారు. కార్మికుల ఆందోళనలకు ఏఐటీయూసీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మన్నెం నాగేశ్వరరావు, చుండూరు సుబ్బారావు, బండారు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. తొలుత కార్యాలయం వద్ద అరుణపతాకాన్ని ఎగురవేశారు. సీపీఐ నాయకుడు సూర్యదేవర విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

# తారాస్థాయికి టీడీపీ విభేదాలు

- ఎంపీ బాబు దిష్టిబొమ్మ దహనం
- నూజివీడులో దిగజారిన పరిస్థితులు

(నూజివీడు)

నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గ్రూపు విభేదాలు తారా స్థాయికి చేరాయి. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూలేని విధంగా స్థానిక నాయకుల దిష్టిబొమ్మలు దహనం చేయడంతో ప్రజలు విస్మయం చెందారు. జిల్లా టీడీపీ నేతలు, మంత్రులు, నియోజకవర్గ నాయకుల మధ్య విభేదాలను పట్టించుకోనందున ఈ పరిస్థితి దాపురించింది. గత ఏడాది నుంచి నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ళు సామాజిక వర్గాల పేరుతో విమర్శించుకునే స్థాయికి వెళ్ళారంటే పరిస్థితులు ఎంత దిగజారాయో అర్థం అవుతుందని సీనియర్ నాయకులు ఆవేదన చెందుతున్నారు.

ఎన్నికలు ముగిసిన అనంతరం కొన్నాళ్లపాటు ఎంపీ బాబు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముద్దరబోయిన సఖ్యతగానే ఉన్నారు. మరి ఎందుకు వారి మధ్య విభేదాలు ఏర్పడ్డాయో, వారి మధ్య ఎవరు చిచ్చుపెట్టారో కాని నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ళు ఎంపీ మాగంటి బాబు, ముద్దరబోయిన వర్గాలుగా విడిపోయారు. కొందరు స్థానిక నాయకులు తమ పట్టు నిలుపుకోవడానికి ఎంపీ బోళాతనాన్ని అడ్డం పెట్టుకుని ఆయనను పావుగా ఉప యోగిస్తున్నారనే ప్రచారం ఉంది. బాబు, ముద్దరబోయిన మధ్య తలెత్తిన విభేదాలు ముఖాముఖి వారిద్దరి మధ్య ఏర్పడినవి కావు. తన వర్గం మనుషులకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ ఎంపీ పట్టుబట్టడంతో వచ్చినవే. జిల్లా పార్టీ నేతల వద్దకు ఇరువర్గాల పలు మార్లు పంచాయతీకి వెళ్లినా అదిగో, ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్య పరిష్కారం గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.

ముద్దరబోయిన, కాపాకు మధ్య ఎన్నికల సమయంలో ఏర్పడినవే. ఎంపీ నూజివీడు నియోజకవర్గానికి పంపిన సొమ్ము విషయంలో ఏర్పడిన అపోహలే. ముద్దర బోయినకు టీడీపీ టిక్కెట్టు ఖరారు చేసినప్పుడు మేళతాళాలతో ఊరేగింపుతో కాపా వర్గం స్వాగతం పలికింది. ముద్దరబోయినకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించింది కాపా శ్రీనివాసరావే. మరి అంతటి మిత్రులకు మధ్య ఎన్నికల ఫలితాల అనంత రం విభేదాలు పొడచూపాయి. ఈ విభేదాలతో జిల్లా పార్టీ వద్దకు రెండు వర్గాలు వెళ్లినప్పుడే ఎంపీ సమక్షంలో పరిష్కరించి ఉంటే విభేదాలు పెరిగేవి కావు. మూడేళ్లుగా ఈ విభేదాలు పెరుగుతూ ఇప్పుడు నిలువునా పార్టీ స్థానికంగా చీలే దాకా వెళ్ళింది.

### దొందూ దొందే..

నియోజకవర్గంలో రెండు వర్గాలు స్థానిక పార్టీ నిర్మాణంపై కన్నా, ఆర్థిక వనరులు పెంపొందించుకునే విషయంపైనే ఎక్కువ దృష్టి పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ముద్దరబోయిన కార్యాలయంలో ఉండే 'ఫోర్‌మెన్ గ్యాంగ్' వల్ల ఆయన అప్రతిష్ఠపాలవుతున్నారు. నలుగురిలో ముగ్గురు ప్రజా బలం లేనివ్యక్తులు. వీరు వివిధ కాంట్రాక్ట్‌లు, చెరువులో మట్టి అమ్మకాలు, తవ్వకాలు, బలవంతపు రిజిస్ట్రేషన్లు, ప్రైవేట్ పంచాయతీలు నిర్వహిస్తూ తరచూ వివాదాల్లోకి వెళుతున్నారు. పార్టీ కార్యాలయానికి వచ్చే నాయకులు ఫోర్‌మెన్ గ్యాంగ్ దర్శనం చేసుకోకపోతే వారిపై ముద్దరబోయినకు ఫిర్యాదులు చేస్తారు. ఈ విషయమై పలు మార్లు వివాదాలు చోటు చేసుకున్నాయి. ఎంపీ బాబువర్గానికి చెందిన కొంత మంది నాయకులు చెరువులు, మట్టి తవ్వకాలు, కాంట్రాక్ట్ పనులతో పాటు ఉద్యోగాలు ఇప్పిస్తామనే సాకుతో సొమ్ము కూడా వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గంలో విభేదాలు తెలిసి కూడా ఏఎంసీ పదవిని కాపాకు ఇవ్వడానికి రంగం సిద్ధం చేయడంతో విభేదాలు తారా స్థాయికి చేరాయి.

### పార్టీకి ఇబ్బందికర పరిస్థితులే

కాపా శ్రీనివాసరావు రావిచర్ల గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. ఒకే వ్యక్తి రెండు పదవులు నిర్వహించ కూడదనే పార్టీ నిబంధనల ప్రకారం, ఇప్పుడు కాపా ఏఎంసీ ఛైర్మన్ పదవిని చేపట్టాలంటే సర్పంచ్ పదవికి రాజీనామా చేయాలి. సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తే ఆ గ్రామంలో టీడీపీకి వార్డులు తక్కువగా ఉండటమే కాక, ఉప సర్పంచ్‌గా వైసీపీ చెందిన వ్యక్తి ఉన్నాడు. దీంతో నిబంధనల ప్రకారం సర్పంచ్ రాజీనామా చేయగానే ఉప సర్పంచ్ తాత్కాలిక సర్పంచ్‌గా మారడంతో ఆ పంచాయతీ వైసీపీ ఖాతాలోకి వెళుతుంది.

పార్టీకి ఎనలేని కృషి చేసిన కాపా శ్రీనివాసరావు ఏఎంఎసీ ఛైర్మన్‌పదవి ఇచ్చే ముందు ముద్దరబోయినకు చెప్పి ఉంటే దాన్ని అంగీకరించటం మినహా ఆయనకు మరోమార్గం ఉండేది కాదు. అది జరగకపోవడంతో ఇప్పుడు గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. నియోజకవర్గంలో బీసీలకు అన్యాయం జరుగుతోందనే ప్రచారం రెండేళ్లుగా ముద్దరబోయిన బలంగా తీసుకెళ్ళారు. దాని పర్యవసానమే శనివారం బీసీ నాయకుల ఆధ్వర్యంలో ఎంపీ బాబు దిష్టిబొమ్మ దహనం ఘటనం. ఇది పైకి చిన్న విషయంగా కనిపించినా, పార్టీని నష్టపరిచే చర్యే. టీడీపీ అధిష్ఠానం ఇకనైనా మేల్కొని రెండు వర్గాలను సమన్వయపరిచి ఏకతాటిపైకి తేవాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

## ప్రత్తిపాటి వద్ద ముద్దరబోయిన పంచాయితీ

**నూజివీడు :** నూజివీడు ఏఎంసీ ఛైర్మన్ పదవిని కాపాశ్రీనివాసరావుకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నాలుగు మండలాలు, నూజివీడు పట్టణ పార్టీ కార్యవర్గ నాయకులు, ఇతర నాయకులను వెంట పెట్టుకుని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వద్ద శనివారం పంచాయతీ పెట్టారు. ఎవరినీ సంప్రదించకుండా నిర్ణయం చేయడం సరికాదని అందరూ ముక్తకంఠంతో ప్రత్తిపాటికి స్పష్టం చేశారు. దీంతో మంత్రి పుల్లారావు వారంలోపు సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గ పార్టీ కార్యవర్గం, సమన్వయ కమిటీలతో సంప్రదించి అందరి అభిప్రాయాలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గర పెడతానని చెప్పారు. ముఖ్యమంత్రి తీసుకునే నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని ముద్దరబోయిన వర్గానికి చెప్పినట్లు సమాచారం. దీంతో ఏఎంసీ ఛైర్మన్ పదవి నిర్ణయం తాత్కాలికంగా వాయిదా పడి తిరిగి సీఎం దగ్గరకు చేరింది.


గుంటూరులో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌-చార్జ్ ముద్దరబోయిన తదితరులు

# యువకవుల్లో రచనా దీప్తికి కృషి

**ముక్కాలు కవితా సంపుటి ఆవిష్కరించిన కేంద్ర సాహిత్య అకాడమీ (న్యూఢిల్లీ) కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు**

**అవనిగడ్డ :** యువకవుల్లో రచన దీప్తిని కలిగించి వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర సాహిత్య అకాడమీ నిరంతరం కృషి చేస్తుందని కేంద్ర సాహిత్య అకాడమీ (న్యూఢిల్లీ) కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం అవనిగడ్డ గాంధీక్షేత్రంలో దివిసీమ సాహితీ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ జి.వి.పూర్ణచంద్ రచించిన ముక్కాలు కవితా సంపుటిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృత్తివెంటి మాట్లాడుతూ 2016-17 ఆర్థిక సంవత్సరంలో అకాడమీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ భాషల్లో 640 కార్యక్రమాలు నిర్వహించి 640 పుస్తకాలను ప్రచురించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సాహిత్య కార్యక్రమం చేసిన వారికి అకాడమీ ఆర్థిక చేయూతనిస్తుందన్నారు. యువ కవులను ప్రోత్సహించేందుకు వారి తొలిరచనకు రూ.15 వేలు ఆర్థిక సాయమందిస్తోందన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి గుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల నుంచి సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తెలుగుభాషను, సంస్కృతిని డాక్టర్ జి.వి.పూర్ణచంద్ సుసంపన్నం చేశారన్నారు. అనేక సాహిత ప్రక్రియల్లో రచనలు చేసి పలు గ్రంథాలను రచించిన పూర్ణచంద్‌ను యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ మాట్లాడుతూ కవిగా, రచయితగా డాక్టర్ పూర్ణచంద్ 100కుపైగా గ్రంథాలను రచించటం ముదావహమన్నారు. 60వ దశకంలో ముక్కాలు అన్న కవితా ప్రక్రియను మూడు భాషల్లో రాయించి గ్రంథావిష్కరణ చేయటం నూతన ఒరవడికి నాంది అన్నారు. ముక్కాలు అంటే మూడు పాదాలు అని, ఈ మూడు పాదాలను చదివిన పాఠకులు భాష, సంస్కృతిలో త్రివిక్రముడిలా విజృంభిస్తాడన్నారు. తాను కూడా సంస్కృతంలో ముక్కాలు అనువాదం చేస్తానని ఆయన ప్రకటించారు. మాదిరాజు రామలింగేశ్వరరావు మాట్లాడుతూ యువతరం పాఠ్యపుస్తకాలకు పరిమితమై మంచి సాహిత్యానికి దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముక్కాలు లాంటి కొత్త ప్రక్రియను యువతరం పఠించాలని సూచించారు. గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ తెలుగులో వచ్చిన హైకూ ప్రక్రియ విఫలమైందన్నారు. దానిలోని అంతర్యాన్ని గుర్తించిన పూర్ణచంద్ ముక్కాలు అనే నూతన ప్రక్రియకు నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సమితి సీఈవో డా.విజయభాస్కర్ మాట్లాడుతూ ముక్కాలు గ్రంథంలోని పలు కవితలను ప్రేక్షకులకు చదివి వినిపించారు. నా భావాలకు ముక్కాలు భావాలు అతిదగ్గరగా ఉన్నాయని ప్రశంసించారు. తెలుగులో ద్విపద నాణిలాగే ముక్కాలు ప్రక్రియ కూడా పాఠకాదరణ పొందుతుందన్నారు. చిన్నచిన్న పదాలతో లోతైన భావాలను వెల్లడించిన పూర్ణచంద్ కలం నుంచి మరెన్నో రచనలు రావాలన్నారు. జే.ఎస్.మూర్తి (విహారి) మాట్లాడుతూ తెలుగులో వస్తున్న రచనలకు అనువాదం లేకపోవటంతో తెలుగు రచయితలు, కవులు ఎదగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనువాద రచయితలను ప్రోత్సహించాలని కోరారు.

తొలుత ఈ కార్యక్రమానికి సాహితీ మిత్రులు డాక్టర్ గుడిసేవ విష్ణుప్రసాద్ అతిథులను వేదికపై ఆహ్వానించి పరిచయం చేశారు. అనంతరం గ్రంథకర్త డాక్టర్ జి.వి.పూర్ణచంద్‌ను డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు, డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ తదితరులు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.


:గ్రంథావిష్కరణ సభలో మాట్లాడుతున్న కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు

## తెలుగులో అనువాద ప్రక్రియ పెద్ద ఎత్తున చేపట్టాలి

**ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్**

తెలుగుభాషలో అనువాద ప్రక్రియను పెద్ద ఎత్తున చేపట్టాలని ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఈ అనువాద ప్రక్రియను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. తెలుగులో ఎన్నో సాహితీ ప్రక్రియలు వెలువడినా అనువాద ప్రక్రియ లేకపోవటంతో తెలుగు భాష, సంస్కృతి గురించి జాతీయంగా గుర్తింపు లేదన్నారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ రచించిన వెయ్యి పడగలు అన్న గ్రంథాన్ని పూర్వ ప్రధాని పి.వి.నరసింహరావు సహస్రాఫ్ అన్న పేరుతో అనువాదం చేయటంతో వెయ్యి పడగలకే జాతీయంగా ఎంతో గుర్తింపు వచ్చిందన్నారు. మరో జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి రచించిన పలు గ్రంథాలు ఇతర భాషల్లోకి అనువాదం చేయటంతో తెలుగులో ఆయన గొప్పకవిగా కీర్తి ప్రతిష్ఠలు అందుకున్నారన్నారు. బహుభాష కోవిదుడు, భాష, సంస్కృతుల పరిశోధకుడు డాక్టర్ జి.వి.పూర్ణచంద్ మూడు భాషల్లో రచించిన ముక్కాలు అన్న గ్రంథం జాతీయంగా మంచి పేరు తెస్తుందని మండలి ఆకాంక్షించారు.


గుడివాడలోని రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు


పెనుగంచిప్రోలులోని శ్రీ తక్షశిల పబ్లిక్ స్కూల్‌లో ..


గోవింద నామాలు చదువుతున్న బాలాజీ విద్యాలయం విద్యార్థినులు , చిత్రంలో ఆకట్టుకున్న వినాయకుడు, సరస్వతిదేవి వేషధారులు

# విలువలతో కూడిన విద్య అందించాలి

**బాలాజీ విద్యాలయం అవార్డుల ప్రదానోత్సవ సభలో చైర్మన్ బాబాప్రసాద్**

**మచిలీపట్నం-టౌన్ :** విలువలతో కూడిన విద్యను అందిస్తూ బాలాజీ విద్యాలయం విద్యార్థులకు చదువుతో పాటు సత్ సంప్రదాయాలను నేర్పడం ముదావహమని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. బాలాజీ విద్యాలయం అవార్డుల ప్రదానోత్సవ సభ స్థానిక హిందూ కళాశాల ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ గల విద్యార్థులకు నగదు బహుమతులిచ్చారు. ఈ సభలో చైర్మన్ మాట్లాడుతూ, దివంగత కొమరగిరి కృష్ణమోహనరావు స్థాపించిన ఈ సంస్థ 37 ఏళ్ళు అయినా ఆయన ఆశయాలను కొనసాగించడం ముదావహమన్నారు. డీఈవో దేవానందరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు బాలాజీ విద్యాలయంలో ఆట పాటలకు కూడా తగిన ప్రాధాన్యత కల్పించడం అభినందించదగిన విషయమన్నారు. ప్రభుత్వ పరీక్షల డిప్యూటీ కమిషనర్ ఎం.వెంకట కుమారస్వామి మాట్లాడుతూ, దేశభక్తి, పితృభక్తి బాల్యం నుంచి నేర్పాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కొమరగిరి చంద్రశేఖర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గిరీష్‌బాబు, కె.శ్యాంప్రసాద్, న్యాయవాది కూనపరెడ్డి శ్రీనివాసరావు, బి.సత్యనారాయణసింగ్, మాధవశర్మ, కొమరగిరి జయప్రద ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు జానపద, దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.


గోపికల వేషధారణలో తిరువూరు శ్రీనిధి చిన్నారులు


నర్సరీ విద్యార్థుల నృత్యాలు


బాలాజీ విద్యాలయం చిన్నారుల నృత్యప్రదర్శన


శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో జగ్గయ్యపేట భాష్యం చిన్నారులు

## సినిమాలు

| | |
|---|---|
| నటరాజ్ | : ఇదేం దెయ్యం |
| రేవతి | : దువ్వాడ జగన్నాధం |
| మినీ రేవతి | : నక్షత్రం |
| వినాయక్ | : దర్శకుడు |
| సిరికృష్ణ | : గౌతమ్‌నంద |
| సిరి వెంకట్ | : ఫిదా |
| వెంకటేశ్వర | : రాజు నేనే మంత్రి నేనే |
| రామ్‌శాంతి | : గ్రీన్‌కార్డ్ |
| బృందావన్ | : శమంతకమణి |
| రామరాజు | : వాసుకి |

# ఏజే కళాశాలకు కొత్త సొగసులు

శిథిలావస్థలో ఉన్న భవనాల పునర్నిర్మాణం

కూలిపోయిన షెడ్ల స్థానంలో కొత్తవి నిర్మాణం

రూ.25 లక్షలతో కెమిస్ట్రీ సెక్షన్ భవనాల పునరుద్ధరణ



ఆంధ్ర జాతీయ విద్యాపరిషత్ సంస్థల ముఖద్వారం

**మచిలీపట్నం-టౌన్:** ఆంధ్ర జాతీయ విద్యాపరిషత్ పరిధిలోని విద్యా సంస్థల భవనాలు కొత్త సొగసులు సంతరించుకుంటున్నాయి. శిథిలమైన ఆంధ్ర జాతీయ కళాశాల, ఐటీఐ భవనాల పైకప్పులను పునర్నిర్మించారు. ఐటీఐ కళాశాలలో కూలిపోయిన రేకుల షెడ్లను, పెంకుటిళ్ల పైకప్పులను తొలగించి నూతనంగా షెడ్లు నిర్మించారు. దాదాపు 20 లక్షల వ్యయంతో భవన నిర్మాణాలు పూర్తి చేశారు. కృష్ణా పుష్కరాల సందర్భంగా రూ.25 లక్షల వ్యయంతో కెమిస్ట్రీ సెక్షన్ భవనాలను పునరుద్ధరించారు. విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం వారు కళాశాల భవనాలకు రూ.16.5 లక్షలు విడుదల చేశారు. మళ్లీ కళాశాల అనుబంధ సంస్థలకు పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు యాజమాన్యం కృషి చేస్తోంది. నాక్ నుంచి బి++ గుర్తింపు వచ్చింది. కళాశాల ఆడిటోరియం, ఏజే బీఈడీ కళాశాల ముందు గ్రీనరీ పెంచుతున్నారు.

**10 లక్షలతో ఐటీఐకి పరికరాలు**

**కె.ఎస్.వి.డి.ప్రసాద్, ఈవో**



గతంలో పరిషత్ ఆదాయం రూ.8 లక్షలు ఉండేది. నేను కరస్పాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆదాయాన్ని రూ.35 లక్షలకు పెంచాం. కళాశాలలకు ఉన్న పొలాలకు కౌలు పాటలు నిర్వహించి ఆదాయపు వనరులు పెంచాం. ఏజే ఐటీఐకి రూ.10 లక్షలతో పరికరాలు కొనేందుకు ప్రణాళిక రూపొందించాం. కళాశాలలో ఖాళీగా ఉన్న ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులను ముందుగా భర్తీ చేయదలిచాం. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు, పాటలు నేర్పుతున్నాం. స్వర్గీయ కోపల్లె హనుమంతరావు ఆశయాల మేరకు కళాశాలను శక్తి వంచన మేరకు తీర్చిదిద్దుతున్నాం.


ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన గ్రీనరీ, పాత షెడ్లకు కొత్తగా వేసిన రేకుల పైకప్పులు

## నేడు విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు

**మచిలీపట్నం-టౌన్:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవోపా ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు విద్యార్థులకు దేశభక్తి గీతాలు, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్టు పాలకుర్తి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పాలకుర్తి సూర్యవరప్రసాద్ తెలిపారు. 5, 6, 7 తరగతుల విద్యార్థులకు దేశభక్తి గేయాల పోటీలు, 8, 9, 10 తరగతులకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. కాగా ఆదివారం సాయంత్రం బృందావన గోసంరక్షణ సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానం హాలులో పదేళ్లలోపు బాలికలకు పవిత్ర వేషధారణ పోటీలు నిర్వహిస్తామని వరప్రసాద్ తెలిపారు.

## కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేయండి

**మచిలీపట్నం-టౌన్:** టీటీడీ కల్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి జరిగే కృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేయాలని ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం కోరారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం కృష్ణాష్టమి వాల్‌పోస్టర్లు, కరపత్రాలను భక్తులతో కలిసి ఆవిష్కరించారు. గోపూజలు, కోలాటాలు, బాలగోపాలం, ఉట్టి మహోత్సవాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. గొరిపర్తి పాపరాజు, నాగబోయిన రవి, శేకుబోయిన సుబ్రహ్మణ్యం, గోళ్ళ బాబూరావు, భట్రాజు రాంబాబు, జి. రాజు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 80 శాతం ఉత్తీర్ణత సాధించిన హర్ష విద్యార్థులు

**మచిలీపట్నం-టౌన్:** కృష్ణా విశ్వవిద్యాలయం 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో హర్ష కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. బీకాంలో 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కె.సురేష్ తెలిపారు. బీఎస్సీ గణితంలో 100 శాతం ఉత్తీర్ణులయ్యారని, వచ్చే నెల నుంచి ఇంటర్ విద్యార్థులకు ఎంసెట్‌లో శిక్షణ ఇస్తారన్నారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు నగీనాబేగం, కొండాలమ్మను డైరెక్టర్ ఈశ్వర్ సుహాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వి.నాగబాబు, జ్ఞానకుమారి, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథన్ సేవలు మరువలేం

**మచిలీపట్నం-టౌన్:** గ్రంథాలయాలకు డా.ఎస్.ఆర్.రంగనాథన్ చేసిన సేవలు మరువలేమని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉప గ్రంథ పాలకుడు ఎం.వి.డి.టి.నగేష్ అన్నారు. స్థానిక జిల్లా గ్రంథాలయంలో శనివారం లైబ్రేరియన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నగేష్ ప్రసంగిస్తూ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రంలో నూతన వర్గీకరణ విధానాన్ని తీసుకు వచ్చారన్నారు.


విజయగణపతి స్వామి ప్రతిష్ఠా కార్యక్రమంలో పూజలు చేస్తున్న భక్తులు

## విజయగణపతి స్వామి ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం

**మచిలీపట్నం-టౌన్:** బందరు కాలేఖాన్‌పేటలో విజయగణపతి స్వామి వారి ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమం శనివారం వైభవంగా ప్రారంభమైంది. పంచాహ్నిక దీక్షలు ప్రారంభమయ్యాయి. శైవాగమ సంప్రదాయ ప్రకారం 16న స్వామి వారిని ప్రతిష్ఠించనున్నారు. మాజీ కౌన్సిలర్ యర్రా శ్రీనివాస్ దంపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదలకు అండ చంద్రన్న బీమా

**ఎంపీటీసీ కొల్లూరి సురేష్**

**మచిలీపట్నం-రూరల్:** పేదలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎస్.ఎన్.గొల్లపాలెం ఎంపీటీసీ కొల్లూరి సురేష్ అన్నారు. మండల పరిధిలోని ఎస్.ఎన్.గొల్లపాలెంలో ఇటీవల బొర్రా బాలకృష్ణ మరణించారు. బాలకృష్ణ భార్యకు శనివారం చంద్రన్న బీమా సొమ్ము రూ.5 వేలు బీమా మిత్ర సరళాదేవి, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు సుదగాని వెంకటదుర్గారావు, బొర్రా రాజేష్, రాజులపాటి వెంకన్న, మురారి ప్రసాద్‌తో కలిసి ఎంపీటీసీ అందజేశారు. మిగిలిన 25 వేల రూపాయల మొత్తాన్ని ఆమె ఖాతాలో వేస్తారని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


బీమా సొమ్ము అందజేస్తున్న ఎంపీటీసీ సురేష్

## సుబ్రహ్మణ్యేశ్వరునికి విశేష అర్చనలు

**మచిలీపట్నం-టౌన్:** చిలకలపూడి పాండురంగస్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి శనివారం నమకచమకాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేదపండితులు విష్ణుభొట్ల రామశర్మ ఆధ్వర్యంలో భక్తులు సుబ్రహ్మణ్య హోమం నిర్వహించారు.

## ఆనందాల ఆదివారంలో పాల్గొననున్న మంత్రి, కలెక్టర్

**మచిలీపట్నం-టౌన్:** బందరు కోనేరుసెంటర్‌లో ఆదివారం నిర్వహించనున్న ఆనందాల ఆదివారం కార్యక్రమాలకు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, కలెక్టర్ లక్ష్మీకాంతం హాజరవుతారని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ శనివారం తెలిపారు.

# రూ.4.22 కోట్ల స్త్రీ నిధి రుణాల పంపిణీ లక్ష్యం

**స్త్రీనిధి ఏజీఎం శశికుమార్**

**మచిలీపట్నం-టౌన్:** స్త్రీ నిధి కింద బందరు పట్టణంలోని స్వయం సహాయక సంఘాలకు రూ.4.22 కోట్ల రుణాలు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని స్త్రీనిధి ఏజీఎం శశికుమార్ పేర్కొన్నారు.

చిలకలపూడిలోని మహిళా సమాఖ్య కార్యాలయ సమావేశపు హాలులో శనివారం రుణాల పంపిణీ, రికవరీ తదితర అంశాలపై సమాఖ్య ప్రతినిధులు, సీవోలతో ఏజీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు మహిళా సమాఖ్యల సభ్యులకు ఇప్పటికి రెండు కోట్ల 25 లక్షల రుణాలు అందించామన్నారు. మహిళా సమాఖ్యల నుంచి కనీసం 75 శాతం రుణాలు రికవరీ అయితేనే తిరిగి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

రెండో మహిళా సమాఖ్య నుంచి 79 శాతం రికవరీ జరిగిందని, అందువల్ల ఈ సమాఖ్య సభ్యులకు రుణాలు అందిస్తామన్నారు. మొదటి సమాఖ్య సభ్యులు 67 శాతం మాత్రమే చెల్లించినందున రుణాలు పొందలేరన్నారు. 95 శాతం రికవరీకి సభ్యులు కృషి చేయాలన్నారు.

రుణాలు తీసుకున్న డ్వాక్రా మహిళలు స్వయం సంవృద్ధి కావాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మేనేజరు యర్రంశెట్టి రాజ్‌గోవింద్, సీవోలు శ్రీనివాస్, బోగేశ్వరరావు, మమత, తదితరులు పాల్గొన్నారు.

## మార్జిన్ లేని రోడ్డు

**మచిలీపట్నం-టౌన్:** పట్టణంలోని చింత గుంటపాలెంలో నాగులేరుకు ఎదురుగా ఉన్న సిమెంటు రోడ్డు మార్జిన్ లేక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మార్జిన్ నిర్మించాలని కోరుతున్నా మునిసిపల్ అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.



చింతగుంటపాలెం మంచినీటి కాల్వ వద్ద మార్జిన్ లేని రోడ్డు



స్వాతంత్ర్య దిన వేడుకలకు ఎంపిక ప్రదర్శనలు చేస్తున్న పాఠశాలల విద్యార్థులు

# స్వాతంత్ర్య దినోత్సవ ప్రదర్శనకు ఎంపికలు

**మచిలీపట్నం-కల్చరల్:** స్వాతంత్ర్య దిన వేడుకల నిర్వహణలో భాగంగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ప్రదర్శించేందుకు గాను ఉత్తమ ప్రదర్శనలను శనివారం ఎంపిక చేశారు.

జిల్లా విద్యా శాఖాధికారి డి.దేవానంద రెడ్డి ఆధ్వర్యంలో సీఈ బోర్డు సెక్రటరీ లలితా మోహన్, సీవో రాంబాబు స్థానిక నిర్మలా హైస్కూల్ ఆవరణలో వివిధ పాఠశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించి ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేశారు.

డీఈవో విద్యార్థుల ప్రదర్శనలను మెచ్చుకుని ప్రోత్సహించారు.

హైనీ, నిర్మల, ఆర్సీయం, నారాయణ, జవహర్, లిటిల్ ఫ్లవర్, సాహితీ విద్యానికేతన్, చైతన్య, బల్లిపర్రు రెసిడెన్షియల్, పల్లోటి పాఠశాలల విద్యార్థుల దేశభక్తి గేయాలకు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

## డీలర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ఘంటసాల:** మల్లంపల్లిలో రేషన్ డీలర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దారు శివరామకృష్ణారావు పేర్కొన్నారు. పోస్టును ఓసీ జనరల్‌కు కేటాయించినట్టు చెప్పారు. పదో తరగతి చదివి 18 పైబడి 40 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులన్నారు. దరఖాస్తులు ఆగస్టు 26లోగా తహసీల్దారు కార్యాలయంలో స్వయంగా గానీ, రిజిస్టర్‌పోస్టు ద్వారా గానీ అందజేయాలన్నారు. 31న రాత పరీక్ష జరుగుతుందన్నారు.

## గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 12 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 12 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 12 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 12 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

**ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి**

### ఇంటర్వ్యూ

## ఆక్రమణదారులకు వారం రోజులు గడువు

**ఎం.జస్వంతరావు, మునిసిపల్ కమిషనర్**



**ప్ర.** పట్టణంలో పుట్‌పాత్‌లు, రోడ్డు మార్జిన్లు ఆక్రమిస్తున్నారు కదా

**జ.** ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలని నోటీసులు జారీ చేశాం. స్పందన లేకపోతే చర్యలు తీసుకుంటాం.

**ప్ర.** ఆక్రమణదారులకు గడువు ఇచ్చామంటున్నారు

**జ.** వారం రోజులు గడువు ఇచ్చాం

**ప్ర.** ఎలాంటి ఆక్రమణలు తొలగిస్తారు

**జ.** ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని మునిసిపల్ డ్రైనేజీకి ఇవతల ఉండే ఆక్రమణలను తొలగించదలిచాం

**ప్ర.** ఆక్రమణలు తొలగింపునకు పోలీసుల సాయం తీసుకుంటారా

**జ.** ట్రాఫిక్ పోలీసులు, రెవెన్యూ అధికారులు, మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులందరు కలసి రోడ్డు మార్జిన్లు తొలగించేందుకు వెళతాం. అవసరమైతే జేసీబీ వినియోగిస్తాం

**- మచిలీపట్నం-టౌన్**

## చెట్లను దేవతలుగా పూజిద్దాం

**మచిలీపట్నం-టౌన్:** చెట్లను దేవతలుగా పూజిద్దామని భవిష్య టెక్నో స్కూలు కరస్పాండెంట్ ఎం.రమేష్ అన్నారు. బైపాస్ రోడ్డులోని భవిష్య టెక్నో స్కూలులో శనివారం వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, మిషన్ హరితాంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ మొక్కలు నాటాలన్నారు. జిల్లా ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సెక్షన్ ఫారెస్టు ఆఫీసర్ వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆదివారం కోనేరు సెంటర్**

# అటు విజ్ఞానం.. ఇటు పచ్చదనం



ఆదివారం వచ్చిందంటే కోనేరు సెంటర్ మొక్కలతో కళకళ లాడుతుంటుంది. పెద్ద సంఖ్యలో ప్రజలు మొక్కలు కొనుక్కునేందుకు వస్తుంటారు. వర్షాకాలం కావడంతో మొక్కలు పెరటిలో నాటేందుకు పలువురు ముందుకు వస్తున్నారు. పూల మొక్కలే కాకుండా పళ్ల మొక్కలను కూడా ఇక్కడ విక్రయి స్తున్నారు. కాగా కోనేరు సెంటరులో ఆదివారం పాత పుస్తకాలు విక్రయిస్తుంటారు. వీటిని కొనుక్కునేందుకు పుస్తక ప్రియులు, విద్యార్థులు వస్తుంటారు. ఆనందాల ఆదివారం కార్యక్రమానికి వచ్చినవారు వీటిని కొంటున్నారు **- మచిలీపట్నం-కల్చరల్**

**లైసెన్సు లేకుండా వాహనం నడిపితే**

## కోర్టులో జరిమానా కట్టాలి

**చల్లపల్లి:** లైసెన్సు లేకుండా వాహనం నడిపితే జరిమానా చెల్లించేందుకు ఇకపై కోర్టుకు రావాల్సి ఉంటుందని మచిలీపట్నం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) పి.సీతాపతి స్పష్టం చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం చల్లపల్లి, నడకుదురు కరకట్ట, అవనిగడ్డ తదితర ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేసి 8 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మే నుంచి లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన వారిని కోర్టుకు రప్పించి కోర్టు ద్వారా జరిమానాలు విధిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 160 మందికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఏ వాహనం అయినా లైసెన్సు లేకుండా నడపరాదని, అలా నడిపితే డ్రైవరుతోపాటు యజమానిపై సైతం కేసునమోదు చేస్తామని, ఇరువురూ కోర్టుకు రావాల్సి ఉంటుందన్నారు. గతంలో వాహన తనిఖీ సమయంలోనే జరిమానాలు విధించేవారమని చెప్పారు. స్కూల్ బస్సులు అటెండర్ లేకుండా నడిపితే డ్రైవర్‌పైనా, యాజమాన్యం పైనా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్లకు పరజాలు కట్టకుండా వెళితే రూ.1000 నుంచి రూ.2000 వరకు అపరాధ రుసుం విధిస్తున్నట్లు తెలిపారు. లైసెన్సులు లేకుండా ట్రాక్టర్ నడుపుతున్నందుకు నాలుగు కేసులు, అధికంగా ప్రయాణికులను ఎక్కించుకున్నందుకు, లైసెన్సులు లేనందుకు మరో నాలుగు ఆటోలపై కేసులు నమోదు చేసినట్లు ఎంవీఐ వివరించారు.

## వైభవంగా ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

**మచిలీపట్నం-టౌన్:** బందరు సర్కిల్‌పేటలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శనివారం వైభవంగా ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది. వేలాది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నసమారాధన చేశారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అమ్మవారిని సందర్శించి మొక్కుబడులు సమర్పించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కొలుసు హరనాధ్‌బాబు, అందే శ్రీనివాస్ (చిన్నా), అడపా ఉదయ్‌కుమార్, ఆరెపు వెంకటేశ్వరరావు, కృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు.




ముత్యాలమ్మ అమ్మవారు, అమ్మవారిని దర్శించుకున్న మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

# How much did the member gain?

## QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these
2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these
3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour
4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these
5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

**Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.**
**Pie-chart show the percentage distribution of number of students who likes different subject**
**Total number of students = 1800**




6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these
7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these
8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these
9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above
10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these
11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM
12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m
13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170
14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours




**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.


### RRB, PO's & Clerks Special

## Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P \times \left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600 \times \frac{34481}{160000} = ₹\ 344.81$

$S.I = \frac{1600 \times 2 \times 10}{100} = ₹\ 320$

∴ Required difference

$= 344.81 - 320 = ₹\ 24.81$

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25 \times \frac{4}{5} = 25$ days.
Let Alka $x$ days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5 \times \frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be $x$ hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of $x$.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{Wheat}{Oil} = \frac{4}{9}$

$\frac{Oil}{Tea} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{Tea}{Coffee} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\ 42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168} \times 20 \times 2.5 = ₹\ 12.5$

5. (5) Required probality

$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6 \times 24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

**(6-10) :**

6. (1) No. of male who likes Physics

$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414} \times 100\right)\%$

$= 57.48\% \approx 57\%$

7. (2) Required total

$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$

$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$

∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet $t$ hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
$= 150t$ km
Distance travelled by second train
$= 200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7
= 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P

∴ S. P = $50000 \times \frac{95}{100}$
= ₹ 47,500

S.P of members

$= 47{,}500 \times \frac{85}{100} = ₹40{,}375$

and additional discount for cash payment

$= 40{,}375 \times \frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15} \times \frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4 + \frac{1}{2} = 4 + \frac{1}{2}$ hours

## ఉద్యోగాలు

### ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
**మొత్తం ఖాళీలు:** 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
**ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు:** ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
**టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
**పరీక్ష ఫీజు:** రూ.100
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 2
**వెబ్‌సైట్:** www.mha.nic.in

## అడ్మిషన్స్

### తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
**కోర్సు కాలవ్యవధి:** మూడేళ్లు
**గవర్నమెంట్ సంస్థలు - సీట్లు:** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
**అర్హత:** 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా
**గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 18
**ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** అక్టోబరు 7
**క్లాసులు ప్రారంభం:** అక్టోబరు 21 నుంచి
**రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.200
**రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 24
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 28
**ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 4
**వెబ్‌సైట్:** http://dme.telangana.gov.in



పద్మనాభరాజు కు వినతిపత్రం సమర్పిస్తున్న బుడగ జంగం కులస్తులు

## 144 జీవో రద్దు చేయండి..

**పెడన :** బుడగజంగాల పాలిట శాపంగా పరిణమించిన 144 జీవోను రద్దు చేయాలని కోరుతూ ఆ కులస్తులు శనివారం బీజేపీ గిరి జనమోర్చా జిల్లా అధ్యక్షుడు పద్మనాభరాజుకు వినతిపత్రం సమర్పించారు. గతంలో 84 జీవో ద్వారా బుడగజంగాలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చే వారన్నారు. అనంతరం ఆంధ్రాలో బుడగ జంగాలు లేరన్న కారణంగా ఎస్సీ కులధృవీకరణ పత్రాలు ఇవ్వడాన్ని రద్దుచేసి 144 జీవోను విడుదల చేశారన్నారు. ఈ జీవో కారణంగా కుల ధృవీకరణపత్రాలు పొందలేకపోతున్నామన్నారు. బుడగ జంగ కులస్తుల సంఘ నేత పస్తం మహాలక్ష్ముడు ఆధ్వర్యంలోవినతిపత్రం సమర్పించారు. బందరు పార్లమెంటరీ నియోజకవర్గ బిజెపి విస్తారక్ ఆంజనేయులు, పెడన నియోజకవర్గ నేత వాకావాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న అతిథులు

## విజ్ఞానం పెంచిన ప్రదర్శన

**బంటుమిల్లి :** స్థానిక సెయింట్‌జాన్స్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగాయి. విద్యార్థులు గుండె, ఊపిరితిత్తులు పనిచేసే విధానంతో పాటు అనేక సైన్సు ప్రయోగాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంకు మేనేజరు సురేష్‌బాబు, డైరెక్టర్లు సాబూజాన్, ఝాన్సీ సాబూ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

12 ఎంటిఎం 40 : భక్తి మండపంలో గణపతి పూజ చేస్తున్న సర్వేశ్వరరావు, జ్ఞాన ప్రసూనాంబ దంపతులు

## భక్తి మండపం ప్రారంభం

**పెడన :** పట్టణంలోని శ్యామలాంబతల్లి ఆలయ ప్రాంగణంలో కొలుకుల వంశీయుల ఆధ్వర్యంలో నిర్మించిన భక్తి మండపం శనివారం ప్రారంభించారు. కొలుకుల సర్వేశ్వరరావు, జ్ఞాన ప్రసూనాంబ దంపతులు ఉదయం 9.15 గంటలకు మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, పుణ్యాహవచనం, మండపారాధన, వాస్తు పూజ, నవగ్రహ మండపారాధన తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామివారి శాంతి కల్యాణం అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ వూటుకూరి శ్రీగిరి, సభ్యులు భట్ట శంకరరావు, కర్ణ మోహనరావు, బుద్దే నాగమల్లేశ్వరరావు, మునిసిపల్ ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్, శివాలయం ట్రస్టు బోర్డు ఛైర్మన్ బళ్ళ ప్రసాద్, బండారు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.





# భయం గుప్పెట్లో..

- పెచ్చులూడుతున్న మండల పరిషత్ కార్యాలయం
- ఆందోళనలో ఉద్యోగులు

మండల పరిషత్ కార్యాలయ స్లాబ్ పెచ్చులూడి పడటంతో ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. కార్యాలయ మీటింగ్ హాలుతో పాటు, ఎన్‌ఆర్‌ఈజీఎస్, వ్యవసాయ శాఖల గదులు, ఇతర విభాగాల్లో స్లాబ్ పెచ్చులూడటంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఏక్షణం ఏ విపత్తు సంభవిస్తుందోనన్న భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వస్తే గదుల్లోకి నీరు లీకవుతుందని, ఉద్యోగులు చెబుతున్నారు. సత్వరం శిథిలావస్థలో వున్న స్లాబ్‌లకు మరమ్మతులు చేపట్టి తమకు రక్షణ కల్పించాలని ఉద్యోగులు కోరుతున్నారు. **కృత్తివెన్ను**





మండలపరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో, ఎన్ఆర్ఈజీఎస్ గదిలో, వ్యవసాయ శాఖ గదిలో పెచ్చులూడుతున్న స్లాబ్ పెచ్చులూడుతున్న స్లాబ్; మండల పరిషత్ కార్యాలయ బీమ్ నుంచి బయటపడిన ఐరన్ (కింద)

# నిఘా నేత్రంలో పెడన పోలీస్ స్టేషన్






**పెడన :** పెడన పోలీస్‌స్టేషన్‌లో శనివారం నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటును ఎస్సై గణేష్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీ కెమెరాల ద్వారా స్టేషన్‌కు ఎవరెవరు వస్తున్నారు.. వారి పట్ల సిబ్బంది ప్రవర్తన తదితర విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు. స్టేషన్ వద్ద ఆందోళనలు చేసేవారి వివరాలు సీసీ కెమెరాల ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

**● వాహన తనిఖీల్లో ఐదు కేసులు**

పెడన పోలీస్‌స్టేషన్‌లో మరో ఐదు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఎస్సై గణేష్‌కుమార్ శుక్రవారం రాత్రి సిబ్బందితో కలసి స్థానిక గుడివాడరోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.

## జాతీయ రహదారిపై నాకాబందీ



**కృత్తివెన్ను :** ఓవర్ లోడ్‌తో ప్రవహాదాలనం కొని తెచ్చుకోవద్దని ఆటో డ్రైవర్లను ఎస్సై లోవరాజు హెచ్చరించారు. శనివారం 216 జాతీయ రహదారిపై సిబ్బందితో కలిసి నాకబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై వాహనాలను తనిఖీ చేసి, ధృవీకరణ పత్రాలు లేకుండా, రూల్స్ అతిక్రమించిన 16 మంది వాహనదారులకు 2400 జరిమానాలు విధించినట్లు లోవరాజు తెలిపారు. అనంతరం ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న ఆటో వాలలకు కౌన్సిలింగ్ చేశారు. నిభందనలను అతిక్రమించి, మితిమీరిన వేగం, అధిక లోడ్‌లతో వెళ్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో చోరీల నియంత్రణ

**పెడన :** తాళం వేసి ఉన్న గృహాల్లో చోరీలు అరికట్టేందుకు పోలీసుశాఖ టెక్నాలజీతో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంను ప్రవేశపెట్టిందని ఎస్సై గణేష్ కుమార్ తెలిపారు. ఈ సిస్టంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం సాయంత్రం ఆయన కౌన్సిలర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో గణేష్‌కుమార్ మాట్లాడుతూ, ఇంటి యజమానులు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు యాప్ ద్వారా సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. పోలీసు సిబ్బంది ఆ ఇంటికి వచ్చి ప్రత్యేక పరికరాలు అమరుస్తారని, పరికరాలు చోరీ జరగకుండా అనుక్షణం ఇంటిని పరిశీలిస్తాయన్నారు. ఈ సిస్టం ద్వారా ఇళ్ళలో చోరీలు జరగకుండా చూసే బాధ్యత పోలీసులదేనన్నారు. దీనిగురించి ప్రజలకు తెలియజేయాలని ఎస్సై కౌన్సిలర్లకు సూచించారు. సదస్సులో ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్, కౌన్సిలర్లు యర్రా నాగరాజు, పిచ్చుక సతీష్, కటకం ప్రసాద్, శానాపతి భిక్షం, బూసం దుర్గాంబ, అమీనాబీ, తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గణేష్‌కుమార్

## 'మధ్యాహ్న' బియ్యంలో పురుగులు!

**పెడన-రూరల్ :** మధ్యాహ్న భోజనం బియ్యంలో పెంకు పురుగులతో పాటు మట్టిగడ్డలు ఉండటంతో పాఠశాల విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో నిర్వాహకులు వాటిని శుభ్రం చేస్తున్నారు. ప్రభుత్వం అందించే కోటా బియ్యంలో పురుగుల వల్ల పిల్లలకు అనారోగ్యం కలుగుతుందని భయపడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు ఈ బియ్యంతోనే వండి వడ్డిస్తున్నారు. రుచికరంగా లేని ఈ అన్నంతో పాఠశాలలో కొంత మంది విద్యార్థులు భోజనం చేయడంలేదని సమాచారం. పౌష్టికాహారం కోసం ప్రభుత్వం సన్న రకం బియ్యాన్ని అందించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు కోరుతున్నారు.



బియ్యం శుభ్రం చేస్తున్న మహిళలు

## కుంగుతోన్న రహదారి!

- తాత్కలిక మరమ్మతులతో సరి
- రక్షణగోడ నిర్మించాలని వినతి



**కృత్తివెన్ను :** పంటకాలువలోకి కుంగుతున్న రహదారికి శనివారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. మండలంలో పంటకాలువ-రహదారికి మధ్య రక్షణగోడ నిర్మించకపోవటంతో కాలువలోకి కుంగిపోతున్న రహదారి, ప్రయాణికుల ఇబ్బందులపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో 'ప్రమాదకరంగా ప్రయాణం' ప్రత్యేక కథనం ప్రచురితమయ్యింది. దీనిపై స్పందించిన అధికారులు తాత్కలిక మరమ్మతులు చేయించారు. అయితే రహదారిపై భారీ లోడ్ వాహనాల రాకపోకలతో మార్జిన్ మళ్ళీ కాలువలోకి కుంగిపోతోంది. రోడ్డు కాలువలోకి కుంగకుండా రక్షణ గోడే శాశ్వత పరిష్కారమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. రహదారి కాలువలోకి కుంగకుండా, వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం తక్షణమే రక్షణ గోడ నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## 14న సంగీత విద్వాంసుడు శివప్రసాద్ ఈల పాట కచేరి

**గుడివాడ టౌన్:** కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక సత్యనారాయణపురంలోని ఉపద్రష్ట వారి సత్రంలో శ్రీ త్యాగ బ్రహ్మ వైభవ ప్రకాశ సభ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఈలపాటతో శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహిస్తున్నట్లు సభ కార్యదర్శి పోపూరి శ్యాంసుందర్ శనివారం తెలిపారు. గోపూజ అనంతరం కృష్ణాష్టమి విశిష్టతలపై ప్రముఖ సంస్కృత పండితులు ఉపద్రష్ట వెంకటరమణమూర్తి ప్రసంగిస్తారన్నారు. అనంతరం ప్రఖ్యాత సంగీత విద్వాంసులు కొమరవోలు శివప్రసాద్ శాస్త్రీయ సంగీత కచేరి కార్యక్రమం ఉంటుందని, ప్రజలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని శ్యాంసుందర్ కోరారు.

## కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి



చంద్రాల గ్రామంలో రోడ్డు వెంబడి మొక్కలు నాటుతున్న జడ్పీ వైస్ చైర్మన్, ఎంపీపీలు

**గుడ్లవల్లేరు:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్క నాటాలని, తద్వారా కాలుష్య నివారణకు సహకరించాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి అన్నారు. గుడ్లవల్లేరు మండలంలో ప్రతి గ్రామానికి 400 మొక్కల చొప్పున మొక్కలు కడియం నుంచి తెప్పించి గ్రామాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. 8 వేల మొక్కలను నాటనున్నట్టు ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కొసరాజు విజయభారతి, ఎంపీడీవో కె.వి. రమణ, చంద్రాల సర్పంచ్ దేవకరుణ, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు



పేద విద్యార్థులకు ఫీజుల చెక్కులను అందజేస్తున్న బాడిగ రామకృష్ణ ట్రస్టు ప్రతినిధులు

**గుడ్లవల్లేరు:** మచిలీపట్నం మాజీ ఎంపీ బాడిగ రామకృష్ణ తన తల్లిదండ్రుల పేరిట స్థాపించిన బాడిగ శేషగిరిరావు-రామాయమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్న విద్యార్థులకు ఫీజులను చెల్లించారు. కౌతవరం గ్రామానికి చెందిన తూము సాయితేజకు రూ. 35 వేలు, కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న పి. దివ్యశ్రీకి రూ. 5 వేలను ట్రస్టు ప్రతినిధి కె వీర్రాజు చేతుల మీదుగా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి రవీంద్రబాబు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అందజేశారు. ఈ విద్యార్థులిరువురికి ఇంజనీరింగ్ నాలుగు సంవత్సరాలు, డిప్లమో విద్యార్థినికి మూడు సంవత్సరాలపాటు ఫీజులకు అయ్యే మొత్తాన్ని రామకృష్ణ చెల్లిస్తున్నారు. కార్యక్రమంలో కొండాలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ బాడిగ భాస్కరరావు(నాని), ఫణి, పి. రాజారావు, రోషన్‌పాల్గొన్నారు.

## విజ్ఞాన గనులు గ్రంథాలయాలు




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఎస్ శంకర్

**గుడివాడ (రాజేంద్ర నగర్):** సమాజానికి అపార మైన విజ్ఞానాన్ని పెంచే గనులు గ్రంథాలయాలని ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్. శంకర్ అన్నారు. కళాశాలలో గ్రంథ పాలకుల దినోత్సవం శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాజశేఖర్, పీజీ లైబ్రేరియన్ బి.ఎస్.ఎస్. పద్మజ, అసిస్టెంట్ లైబ్రేరియన్ జి. తారాకుమారి పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

### డీఎస్పీ మహేష్

**గుడివాడ టౌన్:** పట్టణంలో సంచరించే అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని, చోరీలు అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు డీఎస్పీ పి. మహేష్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు గాను డీజీపీ నేతృత్వంలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను ప్రవేశపెట్టినట్టు ఆయన చెప్పారు. ఈ క్రమంలో శనివారం పట్టణంలోని 36 వార్డు కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి ఆయా వార్డుల్లో మందు బాబులు, అసాంఘిక శక్తులు, చోరీలు, పేకాట శిబిరాలు తదితర అసాంఘిక కార్యక్రమాలపై ఆరా తీశారు. తమ వార్డుల్లో రాత్రి సమయాల్లో యువకులు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు సెంటర్ల వారీగా వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పద్ధతిని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఆయా వార్డుల్లో జరిగే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ మహేష్

అసాంఘిక శక్తుల సంచారం, ఇతర కార్యకలాపాలపై ఫోన్‌లో మెసేజ్ ఇవ్వాలన్నారు. అదే విధంగా పండుగ, ఇతర రోజుల్లో సెలవులపై ఊరికి వెళ్ళేవారు ఈ యాప్ ద్వారా అడ్రస్‌లు తెలిపితే రక్షణ ఏర్పాటు చేస్తామన్నారు.

కొన్ని ప్రాంతాలలో గస్తీ ఏర్పాటు చేస్తామని, నైట్‌పోలీస్ బీట్‌లు పెంచుతామన్నారు. జులాయిలను అదుపు చేయడానికి ప్రజలు సహకరించాలన్నారు. స్పీడ్ బైక్‌లు మార్కెట్‌లోకి రావడంతో యువకులు తల్లిదండ్రులను ఒత్తిడిచేసి వాటిని కొనుగోలు చేస్తున్నారని, స్పీడ్ బైక్‌లతో స్పీడ్ రేస్ పోటీలు నిర్వహించడంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. స్పీడ్ బైక్ ప్రమాదాల్లో యువకులే అత్యధిక శాతం మరణిస్తున్నారన్నారు.

ట్రాఫిక్‌ను అదుపు చేయడానికి పట్టణంలోని మెయిన్ సెంటర్‌లలో త్వరలో సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ ప్రధాన వీధుల్లో, అంతర్గత రోడ్లలో ఐమాక్స్ లైట్లు వేయాలని, రోడ్ల విస్తీర్ణం చేపట్టాలని మున్సిపల్ అధికారులను కోరనున్నామని తెలిపారు. వాహనాల పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభా దృష్ట్యా 25 ఏళ్ళకు ఎంత జనాభా పెరుగుతారో ముందుగానే అంచనావేసి దానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు, టూటౌన్ ఎస్సై శ్రీహరిబాబు, పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు



ఉట్టికొడుతున్న గౌతమ్ చిన్నారులు



విచిత్ర వేషధారణలో గౌతమ్ చిన్నారుల



సాయి షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూల్‌లో...

**గుడివాడ (రాజేంద్రనగర్):** గుడివాడ పట్టణంలోని వివిధ పాఠశాలల్లో కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని శనివారం వేడుకలు నిర్వహించారు. గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో నృత్య ప్రదర్శనలు, గీతాలాపనలతో కోలాటమాడి ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని భిన్నత్వంలో ఏకత్వం తెలియచేసే విధంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు జాతినేతల వేషాలు ధరించారు. చిన్నారుల ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ కెకెఆర్స్ డైరెక్టర్లు కె. అవినాష్, శ్రీతేజ, ప్రిన్సిపాల్స్ సత్యారామ్, విజయశేఖర్, జ్యోతి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రవీంద్రభారతిలో....

కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని రవీంద్రభారతి పాఠశాలలో శనివారం విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఉట్టికొట్టే కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. చిత్ర కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ సుమాకిరణ్, ఏజీఎం శ్రీకాంత్, ఐఐటి ఇన్‌చార్జి రాము తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సాయి షైనింగ్ స్టార్ స్కూల్‌లో...

**గుడివాడ రూరల్:** భారతీయ సంప్రదాయాలు, సంస్కృతులు, పండుగల విశిష్టతను చిన్నారులకు తెలియచేసి వారిలో జ్ఞానాన్ని నింపాలని శ్రీ సాయి షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్, దొండపాడు ఎంపీటీసీ సభ్యురాలు లింగమనేని స్రవంతి అన్నారు. స్థానిక బైపాస్‌రోడ్డులోని పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల అలంకరణలతో నృత్యాలు చేస్తూ ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని అందరిని అలరించారు.

### కూరగాయల ధరలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| టమోట | 54 | | | | | కంద | 28 |
| వంకాయ | 14 | | | | | బీట్‌రూట్ | 30 |
| బీర | 18 | | | | | కీరదోస | 28 |
| బెండ | 18 | క్యారెట్ | 58 | దోస | 14 | బీన్స్ | 56 |
| దొండ | 20 | బంగాళాదుంప | 13 | చిక్కుళ్ళు | 32 | కాప్సికం | 48 |
| కాకర | 20 | ఉల్లిపాయలు | 13 | చేమదుంప | 24 | | |
| మిర్చి | 26 | గోరుచిక్కుడు | 26 | | | | |

### గ్యాస్ సమాచారం

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ నెం. |
|---|---|---|---|
| విజయ్ ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 243398 | 9666023456 |
| అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 244345 | 9666023456 |
| సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 247888 | 9848824365 |
| పద్మనాభ ఎంటర్ ప్రైజెస్ | 2లేక 3రోజులకు | 243558 | 9848824365 |

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం : లై
భాస్కర్ 35 ఎంఎం : జయ జానకి నాయక
శ్రీరామ్ : శమంతకమణి
శ్రీలక్ష్మి : బాహుబలి -2
శ్రీ బ్రహ్మ : గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజీ : నిన్ను కోరి
ఆనంద్ (ఏసీ) : డిజె
సింధూర(జి3) : ఫిదా
బొమ్మరిల్లు 70 ఎంఎం : నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు : జయ జానకి నాయక

# టెలిఫోన్ నగర్‌కు 'చెత్త' బెడద

●రోడ్డు పక్కన డంపింగ్ ●భరించలేని దుర్వాసన ●పరిసర గృహాలపై ఈగల దాడి

**నందివాడ:** మండలంలోని జనార్దనపురం శివారు టెలిఫోన్ నగర్‌లో ఉన్న గుడివాడ డంపింగ్‌యార్డు నిర్వహణ అధ్వాన్నంగా మారింది. రోజువారి గుడివాడ నుంచి తీసుకువచ్చే చెత్తాచెదారాలను డంపింగ్‌యార్డులో కాకుండా టెలిఫోన్‌నగర్ ఆవాసాల మధ్య, ఎంఎన్‌కె రహదారి రోడ్డు వెంబడి ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. ఫలితంగా వచ్చే దుర్వాసన ఈగలు, దోమలతో కాలనీవాసులే కాకుండా రోడ్డు వెంబడి ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

టెలిఫోన్‌నగర్‌లో ఉన్న డంపింగ్‌యార్డుకు రోజువారీ గుడివాడ నుంచి మున్సిపాలిటీ ట్రాక్టర్లు ద్వారా చెత్తాచెదారాలను తీసుకువచ్చి డంపింగ్ యార్డులో డంప్‌చేస్తూ ఉంటారు. ఇటీవల కాలంలో చెత్తను డంపింగ్‌యార్డులో కాకుండా టెలిఫోన్‌నగర్ నివాసాలకు దగ్గరగా ఎం.ఎన్.కె. రహదారి వెంబడి రోడ్డు పక్కనే పడేస్తున్నారు. వీటిని కాల్చక పోవడంతో అవి కుళ్ళి దుర్వాసన వెదజల్లుతున్నాయి. వర్షాకాలం కావడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. చెత్తాచెదారాలు, జంతు వ్యర్థాలు పడేయడంతో అవి కుళ్ళి ఈగలు, దోమలకు ఆవాసంగా మారాయి.

డంపింగ్‌యార్డు సమీపంలో ఉన్న టెలిఫోన్‌నగర్ కాలనీలో గృహాల్లో ఈగలు ఎక్కడబడితే అక్కడ గుంపులు గుంపులుగా చేరి కాలనీవాసులను చికాకు పెడుతున్నాయి. కాలనీవాసులు ఎన్నిమార్లు నగరపాలక సంస్థ సిబ్బందికి చెప్పినా పట్టించుకోకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసి వెళ్ళిపోతున్నారని ఆరో పించారు. కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే బయట పడిన చెత్తాచెదారాలను కాల్చడానికి బయట వేయకుండా చూడడానికి వాచ్‌మెన్‌ను నియమించామని చెప్పారన్నారు. ఇప్పటి వరకు వాచ్‌మెన్ ఇక్కడ విధులు నిర్వహించిన దాఖలాలు లేవని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కనే చెత్త వేయడం వల్ల రోడ్డుపై వెళ్లేవారు కూడా దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారన్నారు.


రోడ్డు మార్జిన్‌లో వేసిన చెత్తాచెదారం

### భోజనం కూడా చేయలేకపోతున్నాం

డంపింగ్‌యార్డుకు ఎదురుగానే నివాసం ఉంటున్నాం. ఇటీవల కాలంలో డంపింగ్‌యార్డు బయట విచ్చలవిడిగా చెత్తాచెదారాలు, జంతు వ్యర్థాలను పడేసి వెళుతున్నారు. అవి కాల్చకపోవడం వలన దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. భోజనం చేయడానికి ప్లేట్లు పెట్టుకుంటే ఈగలు ముసురుకొని తినలేకపోతున్నాం. సమస్యకు అధికారులు పరిష్కారం చూపకపోతే కాలనీ వదిలిపెట్టి పోవలసిందే.



బోనం నాగేశ్వరరావు, టెలిఫోన్‌నగర్ వాసి

## నిబంధనలు అతిక్రమించి అనుమతులు మంజూరు

**నందివాడ:** చేపలచెరువులకు అనుమతులు ఇవ్వడంతో అధికారులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని రాష్ట్ర పౌర హక్కుల కార్యదర్శి, హైకోర్టు అడ్వకేట్ పి సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని తమిరిశలో వివాదాస్పద చేపల చెరువులు తవ్వేందుకు అనుమతులు ఇచ్చిన భూములను అంకన్నగూడెం గ్రామస్థులతో కలిసి పౌరహక్కుల నేతలు శనివారం పరిశీలించారు. 2006లో అంకన్నగూడెం గ్రామస్థులు చుట్టూ చేపల చెరువులు తవ్వడంతో కనీస మౌలిక వసతులు లేక గ్రామాన్ని విడిచి బయటకు వచ్చారన్నారు. గూడెం వాసులకు స్థలాలు ఇచ్చినచోట మళ్లీ చెరువులు తవ్వేందుకు అనుమతులు ఇవ్వడం దారుణమన్నారు. ఈ విషయమై చెరువు తవ్వేందుకు లీజుకు తీసుకున్న లీజుదారుడితోను, ఎస్సై పి. రాంబాబులతో పౌరహక్కుల నేతలు మాట్లాడారు. అధికారులు అనుమతి ఇస్తే వారే అడ్డుకుంటున్నారని చెప్పి తప్పుడు స్టేలు తీసుకువస్తున్నారన్నారు. గ్రామస్థులు అడ్డుకుంటున్నారని చెబితే కోర్టులు స్టే ఇవ్వదనే ఇలా వ్యవహరిస్తున్నారని పౌర హక్కుల సంఘం నేతలకు తెలుపగా స్టే రద్దుచేసేలా చూస్తామని అంకన్నగూడెం గ్రామస్థులకు పౌరహక్కుల నేతలు హామీ ఇచ్చారు.

## లబ్ధిదారులు డీడీలు చెల్లించే గడువు పొడిగింపు

**గుడివాడ టౌన్:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, హౌస్ ఫర్ ఆల్ (అందరికి ఇళ్ళు) స్కీంకు ఎంపికైన లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించాల్సిన డిడిలు ఇచ్చే గడువు ఈనెల 19వ తేదీ వరకు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్ ప్రమోద్‌కుమార్ శనివారం తెలిపారు. లబ్ధిదారులు తమ వాటా క్రింద చెల్లించే డిడిలను 14వ తేదీ వరకే చెల్లించాలని కోరినప్పటికీ రెండవ శనివారం, ఆదివారం, కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాలుగు రోజులపాటు బ్యాంక్‌లకు సెలవులు వచ్చినందున గడువును 19వ తేదీ వరకు పొడిగించిన ట్లు ఆయన వెల్లడించారు. లబ్ధిదారులు డీడీలు త్వరితగతిన మున్సిపల్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని ఆయన కోరారు.

## సాటి జీవులపై ప్రేమ, దయ చూపాలి

**గుడివాడ (రాజేంద్రనగర్):** మన మనుగడకు సహకరించే అన్ని జీవరాశులపట్ల, సాటి మనుషుల పట్ల ప్రేమ, జాలి, దయ కలిగి ఉండాలని ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంకర్ అన్నారు. స్థానిక ఏఎన్ఆర్ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో అవయవ దానంపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చేతనైన సాయం చేయడానికి మానవత్వంతో ముందుకెళ్ళాలన్నారు. ఈ క్రమంలో అవసరమైతే అవయవ దానం చేయడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ అవయవ దానం రక్తదానం కంటే గొప్పదని, కిడ్నీ, లివర్, ప్యాంక్రియాస్, కార్నియాస్, చర్మం, తదితర భాగాలను అవసరమైన వ్యక్తులకు దానం చేయవచ్చన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తికి, మరణానంతరం గుండె ను, వ్యక్తి కుటుంబ సభ్యుల సహకారంతో దానం చేయవచ్చని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పొన్నూరు రామకృష్ణారావు, కళాశాల కోశాధికారి కె.ఎస్. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


అవయవ దానం కోసం రిజిస్టర్ చేసుకుంటున్న ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శంకర్

## చిన్నారుల్లో దేశభక్తిని పెంచాలి

**గుడివాడ (రాజేంద్రనగర్):** చిన్న వయస్సులోనే విద్యార్థులకు మన దేశ ఔన్నత్యాన్ని తెలియజేసి వారిలో దేశభక్తిని పెంపొందించాలని కృష్ణా జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు తుమ్మల రత్న అన్నారు. స్థానిక ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాతృశ్రీ పాఠశాలలో శనివారం దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో దేశభక్తి గేయ విభాగంలో సాయి ఉషోదయ హైస్కూల్ ప్రథమ, ఏబీసీ పబ్లిక్ స్కూల్ ద్వితీయ, విశ్వకవి పబ్లిక్‌స్కూల్ తృతీయ స్థానాలు పొందగా సీనియర్ సోలో విభాగంలో ఏబీసీ పబ్లిక్ స్కూల్ ప్రథమ, మాతృశ్రీ పబ్లిక్ స్కూల్ ద్వితీయ, సాయి ఉషోదయ స్కూల్ తృతీయ స్థానాలు పొందారు. సీనియర్స్ బృందగానం విభాగంలో సాయి ఉషోదయ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ఏబీసీ ద్వితీయ, మాతృశ్రీ తృతీయ స్థానాలు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ డివిజన్ అధ్యక్షుడు మాదాసు సత్యనారాయణ, కార్యదర్శి అజ్జా వెంకటేశ్వరరావు, కోశాధికారి తోట సత్యనారాయణ, జిల్లా సహకార్యదర్శి అజ్జా ప్రసాద్, వెంకన్న, మాతృశ్రీ పాఠశాల నిర్వాహకురాలు టి. రమణకుమారి పాల్గొనగా న్యాయ నిర్ణేతలుగా భాగవతుల కోదండపాణి, ఉమామహేశ్వరరావులు వ్యవహరించారు.

## ఆధునిక పద్ధతులపై అవగాహన ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ మణికిరణ్

**గుడివాడ (రాజేంద్రనగర్):** బ్యాంకింగ్ రంగంలో కూడా రోజు రోజుకు కొత్త పోకడలు వస్తున్నాయని, వాటిపై వినియోగదారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని గుడివాడ ఐసీఐసీఐ బ్యాంక్ మేనేజర్ మణికిరణ్ అన్నారు. స్థానిక వికెఆర్‌విఎన్‌బి అండ్ ఎజికె ఇంజినీరింగ్ కళాశాలలో బ్యాంకింగ్ రంగంలో నూతన పోకడలు వ్యక్తి జీవితంలో, వృత్తులలో వాటి ప్రభావం అనే అంశంపై శనివారం కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పులు, జిఎస్‌టి, ఆన్‌లైన్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్, పాన్ ఆధార్ అనుసంధానం, విద్యారుణాలు మొదలైన అంశాలపై మణికిరణ్ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ వేములపల్లి వెంకటేశ్వరరావు (నందివాడ బాబు), కరస్పాండెంట్ వెంకటేశ్వర కోదండరామయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్, ఎంబీఏ హెచ్ఓడి కె. హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మధుమేహ చికిత్సా శిబిరం

**గుడ్లవల్లేరు:** లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆదివారం లయన్స్ సేవా భవన్‌లో ఉచిత మధుమేహ వ్యాధి చికిత్సా శిబిరం నిర్వహించనున్నట్లు శిబిరం కో ఆర్డినేటర్ మూల్పూరి సుధాకర్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఈ శిబిరంలో వైద్యసేవలను గుడివాడకు చెందిన డాక్టర్ గవిర్నేని రజని అందించనున్నారు.

## అధిక కట్నం కోసం వేధింపులపై కేసులు

**గుడివాడ టౌన్:** అధిక కట్నం కోసం తన భర్త వేధిస్తున్నాడంటూ ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్సై సోమేశ్వరరావు శనివారం కేసు నమోదు చేశారు. చంద్రయ్య కాలువగట్టున నివసిస్తున్న కొలుసు రామాంజనేయులు అధిక కట్నం కోసం అతని భార్య కొలుసు పావనిని వేదిస్తున్నాడని, బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం నేడు

**గుడివాడ టౌన్:** ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంటిని హాస్పిటల్ విజయవాడ వారి సహకారంతో ఎన్‌టిఆర్ స్టేడియంలో ఆదివారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వాకర్స్ సంఘం అధ్యక్షుడు చిన్నం గంగాధరరావు శనివారం తెలిపారు. హెల్త్‌క్యాంప్‌లో గుండెకు సంబంధించిన ఈసీజీ, ఎకో, ఊపిరితిత్తుల పరీక్షలు, లివర్, కిడ్నీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి తగు సలహాలు ఇస్తారన్నారు.

### సుబ్రహ్మణ్యేశ్వరునికి విశేష అర్చనలు

**మచిలీపట్నం-టౌన్:** చిలకలపూడి పాండురంగస్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి శనివారం నమకచమకాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేదపండితులు విష్ణుభొట్ల రామశర్మ ఆధ్వర్యంలో భక్తులు సుబ్రహ్మణ్య హోమం నిర్వహించారు.

# How much did the member gain?

## QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40 (4) ₹ 26.90 (5) None of these

2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days (5) None of these


3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour (4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50 (5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

**Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question. Pie-chart show the percentage distribution of number of students who likes different subject**

**Total number of students = 1800**




6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69% (5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998 (5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15 (5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM (4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25 (5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours (4) 1 hours (5) 5 hours



**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

## RRB, PO's & Clerks Special

## Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600 \times \frac{34481}{160000} = ₹\,344.81$

$S.I = \frac{1600\times 2\times 10}{100} = ₹\,320$

∴ Required difference

= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.

Alka is 25% efficient than Nisha

So, she takes $25\times\frac{4}{5} = 25$ days.

Let Alka $x$ days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be $x$ hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of $x$.

∴ Time = 1 hour

4. (4) Here, $\frac{Wheat}{Oil} = \frac{4}{9}$

$\frac{Oil}{Tea} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{Tea}{Coffee} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee

= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168}\times 20\times 2.5 = ₹\,12.5$

5. (5) Required probality

$= \frac{6c_1\times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6\times 24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

**(6-10) :**

6. (1) No. of male who likes Physics

$= 1800\times\frac{17}{100}\times\frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800\times\frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414}\times 100\right)\%$

= 57.48% ≈ 57%

7. (2) Required total

$= 1800\times\left(\frac{23+12+27}{100}\right)$

$= 1800\times\frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800\times\left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800\times\left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference

= 792 – 450 = 342

9. (5) Required ratio

= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800\times\frac{13}{100}\times\frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800\times\frac{8}{100}\times\frac{75}{100} = 108$

∴ Required total

= 351 + 108 = 459

11. (2) Let both trains meet $t$ hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for ($t$–3) hours

Distence travelled by first train

= 150$t$ km

Distance travelled by second train

= 200 ($t$ –3) km

ATQ,

Total distance covered = 2375 km

$\Rightarrow 150t + 200(t-3) = 2375$

$\Rightarrow 350t = 2375 + 600$

$\Rightarrow 350t = 2975$

$\Rightarrow t = 8.5$ hours

∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours

= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell

$= 2\pi r = \pi d$

The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.

∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.

∴ Distance covered in one revolution should be doubled.

∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000

Discount given = 5% on M.P

∴ S. P = $50000\times\frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$= 47,500\times\frac{85}{100} = ₹40,375$

and additional discount for cash payment

$= 40,375\times\frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2\times\frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4+\frac{1}{2} = 4+\frac{1}{2}$ hours

## ఉద్యోగాలు

### ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

**మొత్తం ఖాళీలు:** 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక:** ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

**ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు:** ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

**టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

**పరీక్ష ఫీజు:** రూ.100

**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 2

**వెబ్‌సైట్:** www.mha.nic.in

## అడ్మిషన్స్

### తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

**కోర్సు కాలవ్యవధి:** మూడేళ్లు

**గవర్నమెంట్ సంస్థలు - సీట్లు:** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

**అర్హత:** 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

**వయసు:** జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా

**గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 18

**ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** అక్టోబరు 7

**క్లాసులు ప్రారంభం:** అక్టోబరు 21 నుంచి

**రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.200

**రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 24

**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 28

**ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 4

**వెబ్‌సైట్:** http://dme.telangana.gov.in

**సినిమాలు**

**కైకలూరు**

వెంకటరమణ : లై
విజయలక్ష్మి : జయ జానకీ నాయక
మాగంటి : నేనే రాజు నేనే మంత్రి

**ముదినేపల్లి**

పూర్ణిమ : జయ జానకీ నాయక

## కృష్ణాష్టమి వేడుకలు రేపు

**కైకలూరు:** శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయ మండపంలో ఈ నెల 14న నిర్వహించనున్నట్లు శ్రీకృష్ణ యాదవ ఉత్సవ కమిటీ, భక్తబృందం సభ్యులు తెలిపారు. ఉదయం 9 గంటలకు శ్రీకృష్ణ పూజ, సాయంత్రం 4 గంటలకు కోలాట ప్రదర్శన, 6 గంటలకు శ్యామలాంబ ఆలయ మండపం నందు ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కోరారు.

## పంచాయతీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలు 15న

**కైకలూరు:** స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు కార్యదర్శి డి. లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 8 గంటలకు సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని, అనంతరం గ్రామంలోని 17 అంగన్‌వాడీ సెంటర్‌లకు పంచాయతీ నిధులతో కుర్చీలు, వంటసామాగ్రి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## సీసీ రోడ్లుగా అంతర్గత రహదారులు

**కైకలూరు:** గ్రామంలో అంతర్గత రహదారులను లక్షలాది రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు సర్పంచ్ జయమంగళ సుబ్బరాజు తెలిపారు. శనివారం మండలంలోని పెంచికలమర్రు శివారు వడ్లకూటితిప్పలో ఉపాధిహామీ నిధులు రూ. 8 లక్షలతో



పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ జయమంగళ సుబ్బరాజు

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొల్లేరు గ్రామాల్లో ఆదాయ వనరులు లేక పంచాయతీలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉపాధి నిధులను కేటాయించడంతో అంతర్గత రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి

● రూ. 20,170 స్వాధీనం

**కైకలూరు:** పంట, పొలాల మధ్య గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై శనివారం పోలీసులు దాడి చేశారు. స్థానిక టౌన్‌హాల్ ఎదురుగా సందులో నాగేంద్రస్వామి గుడి సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి 10 మందిని అదుపులో తీసుకుని వారి నుంచి రూ. 20,170 వేలు స్వాధీనం చేసుకున్నట్లు టౌన్ ఎస్సై షబ్బీర్ అహ్మద్ తెలిపారు.

# ఆ ఒక్కటే 'కిక్కి'స్తోంది..!




ముదినేపల్లిలో మందుబాబులతో కిటకిటలాడుతున్న వైన్‌షాపు

ముదినేపల్లిలో రాష్ట్ర రహదారి పక్కనే ఒకే ఒక్క వైన్స్‌షాపు మాత్రమే తెరిచేందుకు అవకాశం ఏర్పడింది. దీంతో గుడ్లవల్లేరు రోడ్డులో ఉన్న ఈ వైన్స్‌షాపునకు బాగా గిరాకీ పెరిగింది. నిత్యం సాయంత్రం పూట 5 నుంచి 9 గంటల వరకు మందుకోసం జనం కిటకిటలాడుతున్నారు. ముదినేపల్లి, సింగరాయపాలెం, కొత్తపల్లి ప్రాంతాల నుంచి మందుబాబులు అధికశాతం ఈ ఒక్క వైన్‌షాపునకే వస్తుండడంతో

(ముదినేపల్లి)

సుప్రీంకోర్టు మార్గదర్శక సూత్రాలను అనుసరించి మండలంలో జాతీయ రహదారుల వెంబడి వైన్‌షాపులను తొలగించారు. వాటిని మరో ప్రదేశంలో ఏర్పాటు చేసేందుకు స్థలాలు దొరక్కపోవడంతో అవి మూతపడ్డాయి. చాలా వైన్స్ షాపులు గత రెండు నెలలుగా మూసివేసే ఉన్నాయి. అయితే గుడ్లవల్లేరు రోడ్డు సెంటర్ సందడిగా మారింది. బెల్టుషాపులు తొలగించినా ఏదో రూపేణా ఎక్కువ ధరకు మందుబాబులకు మద్యాన్ని అందిస్తూనే ఉన్నారు. బెల్టుషాపుల నిర్వహణ పలుచోట్ల రహస్యంగా జరుగుతున్నట్లు సమాచారం అందటంతో పోలీస్‌లు వాటిని అరికట్టేందుకు గాలింపు చర్యలు నిర్వహిస్తున్నారు.

# ఉప్పునీటి రొయ్యల సాగు నిరోధించండి



సమస్యలను సురేష్‌కు వివరిస్తున్న రైతులు

**ముదినేపల్లి :** వరిసాగుకు అత్యంత ప్రమాదకరంగా పరిణమించడమేకాక, నీరు, వాతావరణ కాలుష్యాన్ని విపరీతంగా పెంచుతున్న రొయ్యల చెరువుల ఉప్పునీటి బోర్ల ఏర్పాటును నిరోధించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది పి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన సీపీఎం నాయకులు ఆర్‌సిపి రెడ్డి, ముదాల రాజేష్‌తో కలిసి మండలంలో రొయ్యల చెరువుల తవ్వకాల వల్ల నాశనమౌతున్న సరిహద్దు పొలాలు పరిశీలించారు. ముదినేపల్లి, దేవ రం గ్రామాల వద్ద రొయ్యల చెరువులకు ఏర్పాటు చేస్తున్న ఉప్పునీటి బోర్లను పరిశీలించారు. దీనివల్ల కలుగుతున్న నష్టాలను పలువురు సరిహద్దు రైతులు సురేష్‌కు వివరించారు.

ముదినేపల్లిలో చింతపల్లి అశోక్‌చౌదరి, కారే చినకోటేశ్వరరావు, కె.రాజారావులు తమ భూములు రొయ్యలచెరువుల వల్ల నష్టపోతున్న విషయాన్ని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలని, లేకుంటే భవిష్యత్‌లో వరిసాగు చేసుకొని జీవనం గడిపే రైతులందరూ ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాలు చేసే పరిస్థితివస్తుందని అన్నారు. ఆక్వా చెరువుల వల్ల వరిసాగు దెబ్బతినకుండా చూడాలని, పౌర హక్కుల రక్షణలో భాగంగా రైతుల హక్కులను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న ఉప్పునీటి రొయ్యల సాగును ప్రభుత్వం నియంత్రించకపోతే భవిష్యత్‌లో వరిసాగు కరుమరుగైపోయే ప్రమాదం ఉందని సురేష్ అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని, తాగునీటి సౌకర్యానికి కూడా ముప్పు వాటిల్లుతుందని పలు గ్రామాల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎస్సై రాజేంద్రప్రసాద్, కులవివక్ష పోరాట కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు దాకారపు నాగేశ్వరరావు, పలువురు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో 'పల్లెవెలుగు' కనుమరుగు!



● ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు
● వృద్ధులు, గర్భిణీలు నరకయాతన
● పునరుద్ధరించాలని వినతి

**కలిదిండి:** గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలుగు వెలుగు బస్సులు పల్లెల్లో కనుమరుగవుతున్నాయి. గతంలో ఈ బస్సుల్లో గ్రామీణ ప్రాంత ప్రజలు సురక్షితమైన ప్రయాణాన్ని సాగించేవారు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు నడిపితే సంస్థకు నష్టం వాటిల్లుతుందని బస్సులను ఆర్టీసీ నిలిపివేసింది. ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ రవాణా మార్గాలైన ఆటోలను ఆశ్రయిస్తున్నారు. 8 మంది మాత్రమే ప్రయాణించే ఆటోలో 20 మంది వెళుతూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు.

మండలంలో కొండంగి, యడవల్లి, మట్టగుంట, పెదలంక, పోతుమర్రు, తాడినాడ, కొండూరు, కాళ్ళపాలెం, లోడిదలంక గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు లేవు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, గర్భిణీలు, చంటిపిల్లల తల్లులు ఆటోలలో ప్రయాణించలేక నరకయాతన అనుభవిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితులలో ఆటోలను ఆశ్రయిస్తున్నరు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి గ్రామీణప్రాంత ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని తెలుగు వెలుగు బస్సులను పల్లెల్లో తిరిగేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.




సదస్సులో మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్సై దుర్గ అర్జునరావు

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ముదినేపల్లి:** డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వీటి వల్ల జరిగే అనర్థాలను పూర్తిగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కైకలూరు డివిజన్ ఎక్సైజ్ ఎస్సై కెవివి దుర్గా అర్జునరావు అన్నారు. స్థానిక లిటిల్ ఫ్లవర్‌స్కూల్‌లో 'డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు - భవిష్యత్ తరాలకు ముప్పు' అనే అంశంపై శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రఘురామయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో అర్జునరావు మాట్లాడుతూ, యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంలోని ప్రతి పౌరుడిపై ఉందన్నారు. భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీసే డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలను, జీవితాలు నాశనమయ్యే పరిస్థితులను విద్యార్థి దశ నుంచే ఉపాధ్యాయులు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపకులు, ఎక్సైజ్ కానిస్టేబుల్ భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

**కైకలూరు:** డ్వాక్రా మహిళలందరూ ప్రతి ఇంటా మొక్కలు నాటి చిత్తశుద్ధితో వాటిని సంరక్షించాలని డీఆర్‌డీఏ ఏపీఎం కె. సుబ్బారావు అన్నారు. శనివారం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో వనం - మనం కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలు కైకలూరులోని కలిదిండి రోడ్డులో పలు ఖాళీ ప్రదేశాల్లో కొబ్బరి, మామిడి, తదితర పండ్ల మొక్కలను



కైకలూరులో మొక్కను నాటుతున్న ఏపీఎం సుబ్బారావు

నాటారు. ఈ సందర్భంగా ఎంపీఎం మాట్లాడుతూ, మండలంలోని డ్వాక్రా మహిళలందరూ వారి ఇళ్ల వద్దే కాక, ఖాళీ ప్రదేశాల్లో సైతం మొక్కలను నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల ఆవశ్యకతను ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులు నిర్వహిస్తే కేసు

**మండవల్లి:** గ్రామాల్లో మద్యం బెల్టు షాపులను నిర్వహించే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఎస్సై పి. జయరామ్ తెలిపారు. బెల్టు షాపులను నిరోధించేందుకు ప్రచార వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం ప్రచార వాహనాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం బెల్టుషాపులు రద్దు చేయడం జరిగిందని, ఎవరైనా గ్రామాల్లో మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం తెలియజేయాలని కోరారు. ప్రజలు అవగాహనతో బెల్టు షాపులకు దూరంగా ఉండాలన్నారు.




ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎక్సైజ్ ఎస్సై జయరామ్

## స్వచ్ఛమైన నీటిని అందించాలి

**కోసూరు (కూచిపూడి) :** లాభాపేక్షతో సంబంధం లేకుండా స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించాలని బందరు ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. కోసూరులో రూ.7 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను శనివారం ఎంపీ ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ప్లాంట్ నిర్వాహకులు పరిశుభ్రమైన నీటిని అందించాలని సూచించారు. ఎంపీపీ కిలారపు మంగమ్మ, గ్రామ సర్పంచ్ చిందా నాగేశ్వరరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.





సీసీ కెమెరా పుటేజీని పరిశీలిస్తున్న ఎస్సై అభిమన్యు

## పామర్రులో సీసీ కెమెరాల ఏర్పాటు

**పామర్రు :** రూ.70 వేల వ్యయంతో నాలుగు రోడ్ల కూడలిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై బి. అభిమన్యు శనివారం విలేకరులకు తెలిపారు. ప్రయివేట్ పాఠ శాలల అసోసియేషన్, ఇతరుల సహకారంతో వీటిని ఏర్పాటు చేశా మన్నారు. వైర్‌లెస్ కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఉండవన్నారు. 20 రోజుల వరకు డేటా నిల్వ ఉం టుందని, ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న వాహనాలు, అపరి చిత వ్యక్తుల కదలికలను నిరంతరం పరిశీలిస్తుంటామన్నారు. గఫార్ సెంటర్లో కూడా సీసీ కెమెరాలుఏ ర్పాటు చేస్తామన్నారు. వ్యాపార సంస్థలు, పాఠశాలలు, కళాశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.



భూషణగుళ్లలో రైతుల అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఎండీఎంఎం ఆదిల్

## అన్ని శాఖల అధికారులూ రావాలి

**పెదపారుపూడి :** మీ ఇంటికి మీ భూమి కార్యక్రమానికి మిగిలిన శాఖల అధికారులు హాజరుకాక పోవడంపై రైతులు మండిప డుతున్నారు. భూషణగుళ్ళ, సోమవరప్పాడు గ్రామాల్లో శనివారం మీ ఇంటికి మీభూమి నిర్వహించారు. భూషణగుళ్లలో 36, సోమ వరప్పాడులో 17 అర్జీలను రైతులు దాఖలు చేశారని తహసీల్దార్ ఎండీఎంఎ ఆదిల్ తెలిపారు.. సమస్యలు వెంటనే పరిష్కారమవుతా యని ఈ సభలకు వస్తున్నామని, తీరా సభలకు వస్తే అధికారులు రాక పోవడం వల్ల మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి మీ ఇంటికి మీ భూమిలో అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని కోరుతున్నారు. ఆర్ఐ రాజేశ్వరి, వీఆర్వోలు సూర్యనారాయణ, అజయ్, బాషా, సుబ్బారావు, వీఆర్ఏలు పాల్గొన్నారు.



## కన్నెకలమడుగు కళకళ

**పమిడిముక్కల :** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కన్నెకల మడుగు నిండు కుండాల దర్శనమిస్తోంది. కన్నెలమడుగు డ్రెయిన్ సాగునీటి కాలువ కంటే అధికంగా రైతులకు ఉపయో గపడుతోంది. తోట్లవల్లూరు, కంకిపాడు మండలాల నుంచి దిగువకు వచ్చే వర్షం నీటితో కన్నెలమడుగు జలకళను సంతరించుకొంది. శ్రీరంగపురం, దిగువ ఉన్న మంట సాల మండల పరిధిలోని అనేక ఎకరాలకు ఉపయోగపడుతోంది. కొందరు రైతులు డ్రెయిన్‌నీటిని ఆ యిల్ ఇంజన్లు ద్వారా పొలాలకు మళ్లించి సాగు కొనసాగిస్తున్నారు.



లంకపల్లిలో శ్మశాన వాటికకు శంకుస్థాపన చేస్తున్న ఎన్నారై కోమటి జయరాం, పక్కన ఎమ్మెల్యే కల్పన



అడ్డాడ శ్మశానవాటిక అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న జయరాం

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం

## ఎన్నారైల చేయూత అభినందనీయం : ఎమ్మెల్యే కల్పన

**లంకపల్లి (పమిడిముక్కల) :** పల్లెలను స్వయం సమృద్ధి సాధిస్తే పట్టణాలకు ఎవరూ వలసలు పోకుండా ఉంటారనే భావనతో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అభివృద్ధి పనులు చేపట్టారని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. లంకపల్లిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 7లక్షలు, దాత వేమూరి కోటేశ్వరరావు విరాళం రూ. 3లక్షలు మొత్తం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న హిందూ శ్మశాన వాటిక పనులకు ఎన్నారై కోమటి జయరాంతో కలిసి ఎమ్మెల్యే కల్పన శంకుస్థాపన చేసారు. గ్రామాల అభివృద్ధిలో ఎన్నారైలు పాలుపంచుకోవడం హర్షణీయమన్నారు. గ్రామస్థులు సమిష్టిగా సహాయ సహకారాలు అందించాలన్నారు. నియోజకవర్గంలో మరిన్ని గ్రామాలను దత్తత తీసికొని అభివృద్ధి చేయాలని ఎన్నారైలను కోరారు.

నార్త్ అమెరికాలోని ఎన్నారై ఏపీ ప్రతినిధి కోమటి జయరాం మాట్లాడుతూ తాము ఎక్కడ ఉన్నా మన రాష్ట్రం, మన గ్రామం అనే ఆలోచనతో ఉంటున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ప్రభుత్వం చేసే పనులకు సహకారం ఉండాలనే ధ్యేయంతో డిజిటల్ తరగతులు, అంగన్‌వాడీ భవనాలు, శ్మశాన వాటికల అభివృద్ధికి తమ సహకారం అందజేస్తున్నామన్నారు. ఎన్ని లక్షలైనా ఖర్చుచేస్తాం, అయితే గ్రామస్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నారై వేమూరి సతీష్ మాట్లాడుతూ లంక పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసికొంటున్నామన్నారు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సౌకర్యం, ఎస్సీ, ఎస్టీ శ్మశాన వాటిక అభివృద్ధి, అంగన్‌వాడీ భవనం, ఆర్వో ప్లాంట్, సాలిడ్‌వేస్టు మేనేజ్‌మెంట్ లాంటి పలు పనులు చేపట్టనున్నామన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి వేమూరి కోటేశ్వరరావు రూ. 3లక్షలు విరాళమిచ్చారన్నారు. డ్వామా పీడీ రాజగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో 970 గ్రామ పంచాయతీల్లో శ్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి హై స్కూల్‌కు డ్వామా నుంచి రూ. ఐదు లక్షలు జాగింగ్ ట్రాక్ కోసం ఇస్తున్నామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు మోటూరు వెంకటసుబ్బయ్య, వైస్ ఎంపీపీ లింగమనేని రామారావు, సర్పంచి వేమూరి రత్నకుమారి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మైనేని వెంకటనరేంద్ర, కార్యదర్శి కొల్లూరి బాబ్జీ, దాత వేమూరి కోటేశ్వరరావు, వేమూరి రమేష్, ఈవోపీఆర్డీ విద్యాధరి, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి ప్రభు పాల్గొన్నారు.

## అడ్డాడ శ్మశానం అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

### ఉత్తర అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్

**పామర్రు :** అడ్డాడ శ్మశాన వాటిక అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలని ఉత్తర అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ అన్నారు. ప్రవాస భారతీయుడు అనిల్ వీరపనేని సహకారం, ప్రభుత్వ నిధులు రూ.10లక్షలతో జరుగుతున్న శ్మశానవాటిక అభివృద్ధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటిక పనులు వేగంగా జరుగుతున్నాయని, నవంబర్‌కు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. సర్పంచ్ బలుసు హరికిరణ్ మాట్లాడుతూ అనిల్ వీరపనేని సహకారంతో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపసర్పంచ్ చలసాని రామకృష్ణ, కార్యదర్శి సుధాకర్, స్థానిక ప్రముఖులు గూడవల్లి వెంకటేశ్వరరావు, దేవినేని నాగేశ్వరరావు, బలుసు శ్రీనివాసరావు, అడుసుమిల్లి రామారావు, శొంఠి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మికి కుంకుమ పూజా మహోత్సవాలు

**మంటాడ (పమిడిముక్కల):** మంటాడ శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారి కుంకుమ పూజ మహోత్సవాలు అత్యంత భక్తితో జరుగుతున్నాయి. శ్రావణ మాసంలో అమ్మవారికి ప్రతిరోజూ కుంకుమ పూజను అర్చక స్వాములు వేడుకగా నిర్వహిస్తున్నారు. ఈనెల 17వ తేదీ వరకు అమ్మ వారికి కుంకుమ పూజా మహోత్సవాలు జరుగుతాయని ఈవో శ్రీనివాస్ తెలిపారు. శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల వ్యాఖ్యలపై ఎంపీపీ ఖండన

**తోట్లవల్లూరు :** వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం తగదని ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. తోట్లవల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ విలేకరులతో మాట్లాడారు. జగన్‌ని అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని అంటున్న టీడీపీ నాయకులు నైతిక విలువల గురించి ఎందుకు మాట్లడతారని ప్రశ్నించారు. అసెంబ్లీలో జగన్ అంతుచూస్తాం, పాతరేస్తాం, సైకో అని ఇష్టానుసారంగా టీడీపీ ఎమ్మెల్యేలు మట్లాడిన విషయాన్ని మార్చిపోయారా అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్చుకుని నీతులు చెప్పడం ఎక్కడి నీతని ప్రశ్నించారు. నంద్యాల ఎన్నికల్లో ఎవరు ఏమిటో ప్రజలు తీర్పు చెపుతారని వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండల వైసీపీ అధ్యక్షుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పి.ఎస్.కోటేశ్వరరావు, మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు గొరిపర్తి సూర్యనారాయణ, చాగంటి శ్రీనివాసరెడ్డి, డొక్కు సాంబశివరావు, సోలే నాగరాజు పాల్గొన్నారు.



ఆహార సలహా సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి

## కిరోసిన్, కందిపప్పు సరఫరా చేయాలి

**తోట్లవల్లూరు :** తెల్లరేషన్ కార్డుదారులందరికీ ప్రతినెలా కిరోసిన్, కందిపప్పు, పంచదార అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. మండల ఆహార సలహా సంఘం సమావేశం తహసీల్దార్ జి.భద్రు అధ్యక్షతన శనివారం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ అందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని కిరోసిన్ నిలిపివేయడం తగదన్నారు. కరెంటు లేనప్పుడు దీపం వెలిగించే వారికి కిరోసిన్ అవసరమన్నారు. బియ్యం మాత్రమే ఇవ్వడం వల్ల డీలర్లకు కమీషన్ నెలకు రూ.2వేలు వస్తున్నాయని, దీనిని రూ.10వేలకు పెంచాలని అన్నారు. డీలర్లు మాట్లాడుతూ రూ.2వేల ఆదాయంతో కుటుంబం గడవటం లేదన్నారు. సర్వర్ సమస్యలతో కార్డుదారులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తహసీల్దార్ జి.భద్రు మాట్లాడుతూ ఒక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆహార సలహా సంఘం సమావేశం నిర్వహిస్తామన్నారు. రైతు పెద్ది పాపారావు, వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు. చాలా కాలం తరువాత ఏర్పాటు చేసిన మండల ఆహార సలహా సంఘం సమావేశానికి సభ్యులు డుమ్మా కొట్టారు. రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు గైర్హాజరయ్యారు.

**పామర్రులో సినిమాలు**

శివరామ: లై
గగన్‌మహల్: నేనే రాజు నేనే మంత్రి

**గ్యాస్ సమాచారం**

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

**పామర్రు రైతుబజారు ధరలు**

టమాట 34.00, వంగ 24.00, బెండ 14.00, పచ్చిమిర్చి 27.00, కాకర 15.00, బీర 12.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 18.00, క్యారెట్ 52.00, దొండ 14.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 28.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 14.00, సొర 6/5.00, పొట్ల 10/8.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 26.00, చామదుంప 26.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 27.00, కీర దోస 20.00, బీన్స్ 58.00, కాప్సికం 44.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.


కొండవరం రహదారి..


కూచిపూడి - పెడసనగల్లు రహదారి


పెదపూడి రహదారి

# నడక నరకమే!

## అధ్వానంగా గ్రామీణ రహదారులు

**కూచిపూడి :** దశాబ్దాల క్రితం నిర్మించిన రహదారులు శిథిలావస్థకు చేరుకోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజాప్రతినిధులకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా...ప్రతిపాదనలు పంపాం అనే మాటలు సర్వసాధారణమైపోయాయంటూ ప్రజ లు పెదవి విరుస్తున్నారు.

మంత్రిపాలెం దళితవాడ వెళ్లే రహదారి, పెదపూడి దళితవాడ రహదారి, అ య్యంకి నుంచి పెడసనగల్లు వెళ్లే రహదారి, చిన ముత్తేవి, కారకంపాడు మీదుగా కొండవరం వెళ్లే రహదారి, కూచిపూడి.. పెడసనగల్లు మీదుగా భట్లపెను మర్రు వెళ్లే రోడ్లతో పాటుపలు రహదారులు పూర్తిగా శిథిలావస్థకు చేరి అధ్వానంగా తయారయ్యాయి.

ఫలితంగా విద్యార్థులు, వ్యవసాయ కూలీలు, రైతులు, వృద్ధులు, మహిళలు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాహన చోదకుల మాట అటుంచి నడవడం కూడా నరకప్రాయంగా తయారైంది. రహదారులు కిలోమీటర్ల మేర పెద్ద పెద్ద గుంతలు పడి రాళ్లుపైకి లేచి ఇరువైపులా కుంగి పోవటంతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. విద్యార్థులు, వ్యవసాయ కూలీలు సకాలంలో వారి విధులకు వెళ్లలేకపోతున్నారు. రైతులు ఉత్పత్తులు చేరవేసు కోవటానికి, వ్యవసాయ పనులకు ఈ రహదారులు గండంగా మారాయి.

### బాధలు అన్నీ ఇన్నీ కావు



రహదారులు అధ్వానంగా ఉండటంతో పిల్లలన్ని సకాలంలో పాఠశాలలకు కూడా పంపలేకపోతున్నాం. వర్షం కురిస్తే మా బాధలు అన్నీఇన్నీకావు.
- చిగురుపల్లి కనకదుర్గ

### పట్టించుకోవడం లేదు



ఈ రహదారిలో నడవటమే కష్టంగా ఉంది. అధికారులు, ప్రజా ప్రతి నిధు లకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదు.
- కొప్పుల సుభాషిణి

### ప్రతిపాదనలు పంపాం



రహదారులు అధ్వానంగా ఉన్న మాట వాస్తవమే. అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం.
-చంద్రశేఖర్, పీఆర్ఏఈ


శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కల్పన

## దాతల సహకారంతో గ్రామాల అభివృద్ధి

**మొవ్వ (కూచిపూడి):** దాతల సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పేర్కొన్నారు. మొవ్వలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.7 లక్షలు, దాతల సహకారం రూ.3 లక్ష లతో చేపట్టనున్న శ్మశాన అభివృద్ధి పనులను శనివారం కల్పన ప్రారంభించారు. కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ మండవ జానకీ రామయ్య, తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరామ్, డ్వామా పీడీ రాజగోపాల్, తానా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వేమూరి సతీష్, డీఎల్‌పీవో సత్యనారాయణ, ఎంపీపీ కిలారపు మంగమ్మ, గ్రామ సర్పంచ్ తాతినేని పిచ్చేశ్వరరావు, ఎమ్డీవో ఆనందరావు, ఏపీవో రామ్మోహనరావు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మండవ బాలత్రిపుర సుందరి, మండవ కోటేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


రోడ్లపై పొంగిపొర్లుతున్న మురుగు

## భూషణగుళ్లలో మురుగు సమస్య

**పెదపారుపూడి :** భూషణగుళ్ల గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు రోడ్లపైకి చేరి వాహనదారులు, పాదచారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు రోజుల తరబడి నిల్వ ఉండడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని గ్రామస్థులు వాపోయారు. రాత్రిపూట దోమల ఉధృతి వల్ల అనారోగ్యం పాలవుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు మండి పడుతున్నారు. పారిశుధ్య చర్యలు వెంటనే చేపట్టకపోతే ఆందోళన చేస్తామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. అధికారులు స్పందించి పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పులవర్తిదళితవాడలో పుట్టెడు సమస్యలు


చిత్తడిగా మారిన అంతర్గత రోడ్డు


నత్తనడకన అంగన్‌వాడీ భవన నిర్మాణం


రోడ్లపై డ్రైనేజీ నీరు

**పెదపారుపూడి :** వెంట్రప్రగడ శివారు పులవర్తి దళితవాడ పుట్టెడు సమస్యలతో సతమతమవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించు కోవడంలేదని గ్రామస్థులు వాపోతున్నారు. దళితవాడలో సుమారు రెండు వేల మంది జనాభా ఉన్నారు. ఎంతోకాలంగా దళితవాడలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలతో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని దళితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వర్షాలకు రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా తయారవ్వడంతో స్థానికులు ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదు. దళితవాడలో ఏరోడ్డు చూసినా అధ్వానంగానే స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. వర్షం కురిస్తే ఇంట్లో నుండి బయటకు రావాలంటే నానా అవ స్థలు పడుతున్నారు.

### డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు

దళితవాడలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఇళల్లో వాడే మురుగు నీరు రోడ్డుపై నిల్వ ఉండడంతో దోమలు పెరిగిపోయి అంటు వ్యాధుల బారిన పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. పంచాయతీ అధికారులకు, మండల స్థాయి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా అదిగో ఇదిగో అంటున్నారేకాని సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదంటున్నారు.

### అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

దళితవాడలో అంగన్‌వాడీ భవనం ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా అసంపూర్తిగానే ఉందని స్థానికులు తెలిపారు. గోడల వరకు కట్టి అంగన్‌వాడీ భవనాన్ని కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేశాడు. ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాన్ని అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారన్నారు.

### అధికారులకు, ప్రజాప్రతినిధులకు చిన్నచూపు



దళితవాడలు అంటే అధికారులు ప్రజాప్రతినిధులు చిన్నచూపు చూసు ్తన్నారని, ఎన్నికల సమయంలో ప్రజా ప్రతినిధులు దళితవాడలకు వచ్చి ఆదర్శ దళితవాడలుగా చేస్తామని హామీ ఇచ్చి, గెలిచిన తరువాత అటువైపు చూడడం మానేశారు. ఎన్నో ఏళ్ళగా సమస్య లతో దళితవాడలు అలాగే ఉంటున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా సమస్యలు మాత్రం మారడం లేదు. ఇప్పటికైనా దళితవాడల సమస్యలు పరిష్కరించాలి. - చీకుర్తి వరప్రసాద్, స్థానికుడు

# How much did the member gain?

## QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

**Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question. Pie-chart show the percentage distribution of number of students who likes different subject**
**Total number of students = 1800**




6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours




**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.


## RRB, PO's & Clerks Special

## Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow P = ₹1600$
When interest compounded half-yearly,
$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$
$= 1600\times\left(\frac{194481}{160000}-1\right)$
$= 1600\times\frac{34481}{160000} = ₹\,344.81$
$S.I = \frac{1600\times2\times10}{100} = ₹\,320$
∴ Required difference
$= 344.81 - 320 = ₹\,24.81$

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5} = 25$ days.
Let Alka $x$ days to complete the work.
$\frac{x}{20}+5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$
$\Rightarrow \frac{x}{20}+5\times\frac{9}{100} = 1$
$\Rightarrow \frac{x}{20} = 1-\frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be $x$ hours.
$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$
$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$
$\Rightarrow 2x^2 + x - 3 = 0$
$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$
$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$
$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of $x$.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{Wheat}{Oil} = \frac{4}{9}$
$\frac{Oil}{Tea} = \frac{1.5}{14} = \frac{3}{28}$
$\frac{Tea}{Coffee} = \frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$
∴ Cost of 2.5 kg wheat
$= \frac{42}{168}\times20\times2.5 = ₹\,12.5$

5. (5) Required probality
$= \frac{6c_1\times24c_1}{30c_2}+\frac{6c_2}{30c_2}$
$= \frac{6\times24}{435}+\frac{15}{435} = \frac{48}{145}$

**(6-10) :**

6. (1) No. of male who likes Physics
$= 1800\times\frac{17}{100}\times\frac{7}{9} = 238$
Total no. of students who like Chemistry $= 1800\times\frac{23}{100} = 414$
∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$
$= 57.48\% \approx 57\%$

7. (2) Required total
$= 1800\times\left(\frac{23+12+27}{100}\right)$
$= 1800\times\frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together
$= 1800\times\left(\frac{27+17}{100}\right) = 792$
Total no. of students who like Mathematics and Biology together
$= 1800\times\left(\frac{13+12}{100}\right) = 450$
∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics
$= 1800\times\frac{13}{100}\times\frac{150}{100}$
= 351
No. of students who like Hindi
$= 1800\times\frac{8}{100}\times\frac{75}{100} = 108$
∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet $t$ hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
$= 150t$ km
Distance travelled by second train
$= 200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.
$\Rightarrow \pi d = \frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$
$\Rightarrow d = 0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P = 50000 × $\frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
$= 47{,}500\times\frac{85}{100} = ₹40{,}375$
and additional discount for cash payment
$= 40{,}375\times\frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$
Then, in 4 hours $= 2\times\frac{13}{30}$
$= \frac{13}{15}$
∴ Empty part $= 1-\frac{13}{15} = \frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$
$= \frac{1}{2}$ hours
∴ Total time taken $= 4+\frac{1}{2} = 4\frac{1}{2}$ hours

## ఉద్యోగాలు

### ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
**మొత్తం ఖాళీలు:** 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
**ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు:** ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
**టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
**పరీక్ష ఫీజు:** రూ.100
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 2
**వెబ్‌సైట్:** www.mha.nic.in

## అడ్మిషన్స్

### తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
**కోర్సు కాలవ్యవధి:** మూడేళ్లు
**గవర్నమెంట్ సంస్థలు - సీట్లు:** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
**అర్హత:** 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా
**గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 18
**ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** అక్టోబరు 7
**క్లాసులు ప్రారంభం:** అక్టోబరు 21 నుంచి
**రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.200
**రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 24
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 28
**ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 4
**వెబ్‌సైట్:** http://dme.telangana.gov.in

## 14న సంగీత విద్వాంసుడు శివప్రసాద్ ఈల పాట కచేరీ

**గుడివాడ టౌన్:** కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక సత్యనారాయణపురంలోని ఉపద్రష్ట వారి సత్రంలో శ్రీ త్యాగ బ్రహ్మ వైభవ ప్రకాశ సభ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఈలపాటతో శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహిస్తున్నట్లు సభ కార్యదర్శి పోపూరి శ్యాంసుందర్ శనివారం తెలిపారు. గోపూజ అనంతరం కృష్ణాష్టమి విశిష్టతలపై ప్రముఖ సంస్కృత పండితులు ఉపద్రష్ట వెంకటరమణమూర్తి ప్రసంగిస్తారన్నారు. అనంతరం ప్రఖ్యాత సంగీత విద్వాంసులు కొమరవోలు శివప్రసాద్ శాస్త్రీయ సంగీత కచేరి కార్యక్రమం ఉంటుందని, ప్రజలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని శ్యాంసుందర్ కోరారు.

## కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి



చంద్రాల గ్రామంలో రోడ్డు వెంబడి మొక్కలు నాటుతున్న జడ్పీ వైస్ చైర్మన్, ఎంపీపీలు

**గుడ్లవల్లేరు:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, తద్వారా కాలుష్య నివారణకు సహకరించాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి అన్నారు. గుడ్లవల్లేరు మండలంలో ప్రతి గ్రామానికి 400 మొక్కల చొప్పున మొక్కలు కడియం నుంచి తెప్పించి గ్రామాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. 8 వేల మొక్కలను నాటనున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కొసరాజు విజయభారతి, ఎంపీడీవో కె.వి. రమణ, చంద్రాల సర్పంచ్ దేవకరుణ, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు



పేద విద్యార్థులకు ఫీజుల చెక్కులను అందజేస్తున్న బాడిగ రామకృష్ణ ట్రస్టు ప్రతినిధులు

**గుడ్లవల్లేరు:** మచిలీపట్నం మాజీ ఎంపీ బాడిగ రామకృష్ణ తన తల్లిదండ్రుల పేరిట స్థాపించిన బాడిగ శేషగిరిరావు-రామాయమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న విద్యార్థులకు ఫీజులను చెల్లించారు. కౌతవరం గ్రామానికి చెందిన తూము సాయితేజకు రూ. 35 వేలు, కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న పి. దివ్యశ్రీకి రూ. 5 వేలను ట్రస్టు ప్రతినిధి కె వీర్రాజు చేతుల మీదుగా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి రవీంద్రబాబు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అందజేశారు. ఈ విద్యార్థులిరువురికి ఇంజనీరింగ్ నాలుగు సంవత్సరాలు, డిప్లమో విద్యార్థినికి మూడు సంవత్సరాలపాటు ఫీజులకు అయ్యే మొత్తాన్ని రామకృష్ణ చెల్లిస్తున్నారు. కార్యక్రమంలో కొండాలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ బాడిగ బాస్కరరావు(నాని), పణి, పి. రాజారావు, రోషన్‌పాల్గొన్నారు.

## విజ్ఞాన గనులు గ్రంథాలయాలు




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఎస్ శంకర్

**గుడివాడ (రాజేంద్ర నగర్):** సమాజానికి అపార మైన విజ్ఞానాన్ని పెంచే గనులు గ్రంథాలయాలని ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్. శంకర్ అన్నారు. కళాశాలలో గ్రంథ పాలకుల దినోత్సవం శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాజశేఖర్, పీజీ లైబ్రేరియన్ బి.ఎస్.ఎస్. పద్మజ, అసిస్టెంట్ లైబ్రేరియన్ జి. తారాకుమారి పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

### డీఎస్పీ మహేష్

**గుడివాడ టౌన్:** పట్టణంలో సంచరించే అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని, చోరీలు అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు డీఎస్పీ పి. మహేష్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు గాను డీజీపీ నేతృత్వంలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. ఈ క్రమంలో శనివారం పట్టణంలోని 36 వార్డు కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి ఆయా వార్డుల్లో మందు బాబులు, అసాంఘిక శక్తులు, చోరీలు, పేకాట శిబిరాలు తదితర అసాంఘిక కార్యక్రమాలపై ఆరా తీశారు. తమ వార్డుల్లో రాత్రి సమయాల్లో యువకులు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు సెంటర్ల వారీగా వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పద్ధతిని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఆయా వార్డుల్లో జరిగే అసాంఘిక శక్తుల సంచారం, ఇతర కార్యకలాపాలపై ఫోన్‌లో మెసేజ్ ఇవ్వాలన్నారు. అదే విధంగా పండుగ, ఇతర రోజుల్లో సెలవులపై ఊరికి వెళ్ళేవారు ఈ యాప్ ద్వారా అడ్రస్‌లు తెలిపితే రక్షణ ఏర్పాటు చేస్తామన్నారు. కొన్ని ప్రాంతాలలో గస్తీ ఏర్పాటు చేస్తామని, నైట్‌పోలీస్ బీట్‌లు పెంచుతామన్నారు. జులాయిలను అదుపు చేయడానికి ప్రజలు సహకరించాలన్నారు. స్పీడ్ బైక్‌లు మార్కెట్‌లోకి రావడంతో యువకులు తల్లిదండ్రులను ఒత్తిడిచేసి వాటిని కొనుగోలు చేస్తున్నారని, స్పీడ్ బైక్‌లతో స్పీడ్ రేస్ పోటీలు నిర్వహించడంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. స్పీడ్ బైక్ ప్రమాదాల్లో యువకులే అత్యధిక శాతం మరణిస్తున్నారన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ మహేష్

ట్రాఫిక్‌ను అదుపు చేయడానికి పట్టణంలోని మెయిన్ సెంటర్‌లలో త్వరలో సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ ప్రధాన వీధుల్లో, అంతర్గత రోడ్లలో ఐమాక్స్ లైట్లు వేయాలని, రోడ్ల విస్తీర్ణం చేపట్టాలని మున్సిపల్ అధికారులను కోరనున్నామని తెలిపారు. వాహనాల పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభా దృష్ట్యా 25 ఏళ్ళకు ఎంత జనాభా పెరుగుతారో ముందుగానే అంచనావేసి దానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు, టూటౌన్ ఎస్సై శ్రీహరిబాబు, పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు



ఉట్టికొడుతున్న గౌతమ్ చిన్నారులు



విచిత్ర వేషధారణలో గౌతమ్ చిన్నారుల

**గుడివాడ (రాజేంద్రనగర్):** గుడివాడ పట్టణంలోని వివిధ పాఠశాలల్లో కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని శనివారం వేడుకలు నిర్వహించారు. గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో నృత్య ప్రదర్శనలు, గీతాలాపనలతో కోలాటమాడి ఉట్టికొట్టె కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని భిన్నత్వంలో ఏకత్వం తెలియచేసే విధంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు జాతినేతల వేషాలు ధరించారు. చిన్నారుల ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ కెఆర్క్ డైరెక్టర్లు కె. అవినాష్, శ్రీతేజ, ప్రిన్సిపాల్స్ సత్యారామ్, విజయశేఖర్, జ్యోతి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రవీంద్రభారతిలో....

కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని రవీంద్రభారతి పాఠశాలలో శనివారం విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. చిత్ర కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ సుమాకిరణ్, ఏజీఎం శ్రీకాంత్, ఐఐటి ఇన్‌చార్జి రాము తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సాయి షైనింగ్ స్టార్ స్కూల్‌లో...

**గుడివాడ రూరల్:** భారతీయ సంప్రదాయాలు, సంస్కృతులు, పండుగల విశిష్టతను చిన్నారులకు తెలియచేసి వారిలో జ్ఞానాన్ని నింపాలని శ్రీ సాయి షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్, దొండపాడు ఎంపీటీసీ సభ్యురాలు లింగమనేని స్రవంతి అన్నారు. స్థానిక బైపాస్‌రోడ్డులోని పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల అలంకరణలతో నృత్యాలు చేస్తూ ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని అందరిని అలరించారు.



సాయి షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూల్‌లో...

### కూరగాయల ధరలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| టమోటా | 54 | | | కంద | 28 |
| వంకాయ | 14 | | | బీట్‌రూట్ | 30 |
| బీర | 18 | | | కీరదోస | 28 |
| బెండ | 18 | క్యారెట్ 58 | దోస 14 | బీన్స్ | 56 |
| దొండ | 20 | బంగాళాదుంప 13 | చిక్కుళ్ళు 32 | | |
| కాకర | 20 | ఉల్లిపాయలు 13 | చేమదుంప 24 | క్యాప్సికం | 48 |
| మిర్చి | 26 | గోరుచిక్కుడు 26 | | | |

### గ్యాస్ సమాచారం

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ నెం. |
|---|---|---|---|
| విజయ్ ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 243398 | 9666023456 |
| అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 244345 | 9666023456 |
| సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్ | ఏరోజుకారోజు | 247888 | 9848824365 |
| పద్మనాభ ఎంటర్ ప్రైజెస్ | 2లేక 3రోజులకు | 243558 | 9848824365 |

**సినిమాలు**

కమల : లై
నటరాజ్ ఏసీ :జయ జానకీ నాయక
సాయికృప : నేనే రాజు నేనే మంత్రి

**జగ్గయ్యపేట బులియన్ మార్కెట్**

బంగారం : రూ. 30,000 (24 క్యారెట్లు-10గ్రా)
: రూ. 27,600 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి : రూ.40,600 (కేజీ)

## అభయ హస్తాన్ని అటకెక్కించారు!

**జగ్గయ్యపేట :** చంద్రన్న బీమా ప్రవేశ పెట్టాక అభయహస్తం పథకాన్ని ప్రభుత్వం అటకెక్కించిందని సీపీఎం పట్టణ కార్యదర్శి మెటికల శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం ఆయన జగ్గయ్యపేటలో విలేకరులతో మాట్లాడారు. 2016 నుంచి 2018 వరకు పట్టణానికి చెందిన 889 డ్వాక్రా గ్రూపులు అభయ హస్తం ప్రీమియం రెన్యూవల్ కింద రూ.3.38లక్షలు చెల్లించారన్నారు. గ్రూపు సభ్యుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు మంజూరు కాలేదన్నారు. పట్టణంలో కేవలం ఆరుగురికి స్కాలర్ షిప్‌లు మంజూరయ్యాయన్నారు. 32 మందికి మెప్మా అధికారులు అర్హత ఉందని జాబితా పంపినా ఇంత వరకు మంజూరు కాలేదని చెప్పారు. ప్రభుత్వం చంద్రన్న బీమాను ప్రవేశపెట్టి అభయహస్తం పథకాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అభయహస్తం పథకాన్ని అమలు చేయనప్పుడు ప్రీమియంఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు.



పేదలకు ఆహారం పంపిణీలో చేస్తున్న చారుగుండ్ల

## అన్నపూర్ణ సేవలకు చారుగుండ్ల ప్రశంసలు

**జగ్గయ్యపేట :** రెండున్నర సంవత్సరాల్లో వివిధ శుభకార్యాల్లో మిగిలిన ఆహార పదార్థాలను 30 వేల మంది పేదలకు పంపిణీ చేసిన అన్నపూర్ణ సేవాసమితి సేవలు ప్రశంసనీయమని 11వ వార్డు కౌన్సిలర్, అమరజీవి సేవా సమితి అధ్యక్షుడు చారుగుండ్ల కొండా ప్రశంసించారు. అన్నపూర్ణ సేవా సమితి అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో శనివారం కొండా ప్రత్యక్షంగా పాల్గొని సేవలు అందించారు. శుభకార్యాల్లో మిగిలిన ఖరీదైన ఆహారాన్ని పారవేయకుండా అన్నార్తులకు అందించటం మహాదానందాన్ని కలిగించిందన్నారు. తాను కూడా ఇకపై సేవాసమితి కార్యకలాపాల్లో పాల్గొంటానని చెప్పారు. సేవాసమితి ముఖ్య కార్యనిర్వాహకుడు మహంకాళి ప్రకాశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రాంబంటు సేవాసమితి అధ్యక్షుడు మద్దుల ఉమా, పబ్బతి జగదీష్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నేత బండారు సైదేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా వనమహోత్సవం

**కొండపల్లి :** స్థానిక క్రాంతి హైస్కూల్‌లో శనివారం ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో 68వ వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించడం మన అందరి బాధ్యతని, దాని వల్ల మానవుల మను గడ మెరుగవుతుందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వన సంరక్షణ అవశ్యకత గురించి వివరించారు. ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ మొక్కతో మానవ జీవతం ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళి, ఫారెస్ట్ అధికారులు కల్యాణి, హరిబాబు, ఎస్.సుధాకర్, పి.శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హ్యాపీ సండే భారం భరించలేం

**విజయవాడ రూరల్** : పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారాన్ని మోపే హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తా శ్రీనివాసరావు డిమాండు చేశారు. ప్రతి వారం హ్యాపీ సండే నిర్వహించటం వల్ల వేలాది సెలవు దినాన్ని కోల్పోవటమే కాకుండా తమపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదించినా ఏమాత్రం పట్టించుకోవటంలేదని తెలిపారు. విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సంఘం జిల్లా సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో హ్యాపీ సండే నిర్వహణ, కార్యదర్శులపై అదనపు భారం తదితర వాటిపై చర్చించారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**జగ్గయ్యపేట :** పట్టణంలోని 14వ వార్డులో విద్యుత్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని ట్రాన్స్‌కో ఏఈ బాబురావును ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆదేశించారు. వార్డు ప్రజల విజ్ఞప్తి మేరకు పలు చోట్ల లోవోల్టేజి సమస్యను, రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్స్ సమస్యను ఎమ్మెల్యే శనివారం ఏఈకి ప్రత్యక్షం గా చూపించారు. తక్షణం వాటిని పరిష్కరించాలని, సర్వీసుల సంఖ్య కు అనుగుణంగా స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాతయ్య వెంట వార్డు కౌన్సిలర్లు చారుగుండ్ల కొండా, మారేపల్లి శౌరి, బేతు సాయి, మునిని హరికృష్ణ, సీహెచ్ నవీన్, కె.సురేష్, ఏఇ బాబురావులు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్యలు వివరించి ట్రాన్స్‌కో ఏఈకి ఆదేశాలు ఇస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

## కాపు కార్పొరేషన్ రుణాలు పంపిణీ

కాపుల సంక్షేమానికి కాపు కార్పోరేషన్ ద్వారా ప్రత్యేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. తన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం మాగల్లుకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రుణాలను పంపిణీ చేశారు. లబ్ధిదారులు తోట మురళీకృష్ణ, జి. సత్యవతి, కె.శ్రీనివాస్, సీహెచ్ లక్ష్మీ, ఎస్.లక్ష్మి, సీహెచ్ శేషగిరిరావులకు చెక్‌లు అందచేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేర్చేందుకు ప్రత్యేక కమిషన్ వేసి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బీసీ వర్గాలకు ఇబ్బంది లేకుండా రిజర్వేషన్ కల్పిస్తుందని తెలిపారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశివరావు, సామినేని బాబ్జీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీరు వృథాకు చెక్

- పులివాగులో పూర్తయిన బెడ్ డ్యాం మరమ్మతు పనులు
- గంగాదేవి సప్లై చానల్‌కు సైడ్ వాల్ నిర్మాణం
- మంత్రి ఉమా కృషిపై రైతుల ప్రశంసల జల్లు

**జి.కొండూరు:** తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగు నీటి కష్టాలు చెప్పవలనవి కావు. చుక్క నీరు కనిపించినా రైతులకు ప్రాణం లేచివస్తుంది. నీరు వృథాగా పోతే రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారక తప్పదు. ఈ పరిస్థితుల నుంచి రైతుల్ని కాపాడాలంటే ప్రతి నీటి బొట్టును కాపాడుకోక తప్పదు. ఈ క్రమంలో ప్రభుత్వం వనరులుపైన దృష్టి సారించింది. ఇందులో భాగంగా పులివాగులో దశాబ్దాల క్రితం మరమ్మతులకు గురై ఉన్న బెడ్‌డ్యాంకు మరమ్మతులు చేయించింది. పులివాగు వరద నీరు వృథాగా బుడమేరులోకి మళ్లకుండా నిలువరించేందుకు నిర్మించిన ఈబెడ్‌డ్యాంకు అవసరమైన మరమ్మతులతో పాటు రైతులకు ప్రయోజనం కలిగించేలా పనులు చేపట్టడం విశేషం.

సుమారు మూడు దశాబ్దాల క్రితం పినపాక గంగాదేవి చెరువు సప్లై చానల్ సమీపంలో పులివాగులో నిర్మించిన బెడ్ డ్యాం మరమ్మతులకు గురయిృంది. దీంతో ప్రతి వర్షాకాంలో పులివాగుకు వరద వస్తే అది ఇక్కడ నిల్వ ఉండకుండా నేరుగా బుడమేరులోకి వృథాగా పోతుది. దీంతో గంగాదేవి చెరువుకు సాగు నీరు సప్లై చానల్ ద్వారా చేరడం లేదు. పైగా సప్లై చానల్‌కు ఉన్న ఇనుప షట్టర్లు దొంగలు తస్కరించారు. ఈ బెడ్‌డ్యాం స్థితిగతులను మంత్రి ఉమా స్థానిక టీడీపీ నేతల ద్వారా తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన నాబార్డు నుంచి రూ.46 లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధులతో బెడ్ డ్యాం మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయించారు. దీంతో పాటు లోపలి వాల్‌కు రెండు



బెడ్ డ్యాం దిగువున పూర్తి చేసిన యాప్రాన్

చెవి కట్లు కట్టారు. దిగువ భాగంలో యాప్రాన్ ఏర్పాటు చేశారు. గంగాదేవి చెరువు సప్లై చానల్‌కు సుమారు 30 మీటర్ల మేర కాలువను బలోపేతం చేశారు. సాగునీరు సరఫరా చేసుకునే విధంగా రెండు షట్టర్లను ఏర్పాటు చేశారు. పనులు పూర్తి కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సప్లై చానల్‌కు కట్టిన సైడ్‌వాల్

### మంత్రి ఉమా వల్లే సాధ్యమైంది



ఏళ్ల తరబడి దెబ్బతిన పడి ఉన్న బెడ్‌డ్యాం మరమ్మతులకు నోచుకోకపోవడంతో రైతులు పడే ఇబ్బందుల్ని తెలుసుకున్న మంత్రి ఉమా నిధులు విడుదల చేసి అధికారుల్ని పరుగులు పెట్టించి సకాలంలో పనులు పూర్తయ్యేలా చేశారు.

-వి. వెంకటేశ్వరరావు (టీడీపీ నేత)

### చెరువు ఆయకట్టుకు డోకా లేదు



పినపాక గంగాదేవి చెరువు కింద ఉన్న 300 ఎకరాల ఆయకట్టుకు డోకా లేదు. బెడ్‌డ్యాం మరమ్మతులు పూర్తి కావడంతో పులివాగులో వృథాగా పోయే వరదకు అడ్డుకట్ట పడినట్లైంది. సప్లై చానల్ పైతం బాగుపడింది.

నాగేశ్వరరావు (నీటి సంఘం అధ్యక్షుడు)

## గ్యాస్ సమాచారం

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ బుకింగ్ నెం |
|---|---|---|---|
| ● జయసంతోషిమాత (ఇండేన్) | 8.8.17వరకు | 08654 - 222359 223492 | 9848824365 |
| ● అన్నపూర్ణ (హెచ్‌పీ) | 9.8.17 వరకు | 225500, 225400 | 9666023456 |
| ● శ్రీరామసత్య (ఇండేన్) | 10.8.17 వరకు | 08654 - 225666 | 9848824365 |



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు శ్రీదేవి

## పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

**పెనుగంచిప్రోలు :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను కొణకంచి, తోటచర్ల గ్రామాల్లో జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. కొణకంచి గ్రామానికి చెందిన మాదల తిరుపతమ్మకు రూ.25వేలు, దేవరపల్లి లక్ష్మీప్రసన్నకు రూ.10వేలు, పెసరమెల్లి గోపాలరావుకు రూ.20వేలు, తోటచర్ల గ్రామానికి చెందిన కూనపనేని నిర్మలకు 18,490 రూపాయలు, బాణావత్ వెంకట్రావమ్మకు రూ. 30వేలు, కోనంగి వెంకటకృష్ణకు రూ.1.45 లక్షలు, కోండ్రు స్వామికి రూ. 20వేలు, కొత్తమాసు ఆనందలక్ష్మీకి రూ.20వేలు ఆర్థిక సాయం చెక్కులను ఆమె అందచేశారు. సర్పంచ్‌లు కాసాని శ్రీనివాసరావు, రామనాథం, టీడీపీ ప్రముఖులు సామినేని రామకృష్ణ, కాకుమాను అశోక్, వేముల సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఫ్రెషర్స్ డే



డాన్స్ చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

**కంచికచర్లరూరల్ :** స్థానిక ఇమ్మాక్యులేట్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విజయరాణి పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ సంపూర్ణమేరి, సిస్టర్ లిల్లి, ఎన్.భాస్కరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నూతనంగా కళాశాలలో అడుగుపెట్టే విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు సోదరభావంతో మెలగాలన్నారు.

గత మార్చిలో జరిగిన పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో ఆనందంగా, ఉల్లాసంగా కళాశాల ఆవరణను ఉర్రూతలూగించారు.

## రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 38, వంగ 25, వంగ (గుండ్రం)20, బెండ 15, పచ్చిమిర్చి 30, బజ్జిమిర్చి 24, కాకర 15, బీర 14, క్యాబేజి 20, క్యారెట్ 56, దొండ 12, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 31, గోరుచిక్కుళ్లు, 22, దోస 12, సొర 7/6, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 24, చామదుంప 26, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 24, బీట్‌రూట్ 28, కీర దోస 18 ఫ్రెంచ్ బీన్స్ 60, కాప్సికం 47, బఠాణి కాయలు--, ఆకాకర 100, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 25, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 12/6, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, కాకరస్టార్ ---, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8, కోడిగుడ్డు -1 రూ.3.75




## డిగ్రీ ఫలితాల్లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

**జగ్గయ్యపేట :** కృష్ణా యూనివర్సిటీ విడుదల చేసిన ద్వితీయ సంవత్సరం డిగ్రీ ఫలితాలలో వాగ్దేవి మహిళా కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచి పట్టణ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ చెప్పారు. బీఎస్సీ కంప్యూటర్స్‌లో పి.తేజస్వి 524 మార్కులు, బీఎస్సీ మైక్రో బయాలజిలో పి.పల్లవి 547 మార్కులతో, బీఎస్సీ బీజడ్‌సీలో జి.పవిత్ర 536 మార్కులతో, బీకాం కంప్యూటర్స్‌లో జి.రత్నశ్రీ 419 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను, అధ్యాపక బృందాన్ని కళాశాల కరస్పాండెంట్ బుస్సా సరిత అభినందించారు.



## కొండ చిలువ హతం

**పెనుగంచిప్రోలు :** అనిగండ్లపాడు గ్రామంలోని మునేటి పంట కాలువలో కొండచిలువను రైతులు శనివారం చంపివేశారు. గ్రామంలోని మునేటి పంట కాలవలోని తూములో చెత్తను తొలగిస్తుండగా సుమారు పది అడుగుల పొడవు ఉన్న కొండ చిలువను కనపడింది. అక్కడున్న రైతులు, కూలీలు చంపివేశారు.



పెనుగంచిప్రోలు చైతన్య టెక్నోస్కూల్‌లో ఉట్టికొడుతున్న చిన్నారులు

## పాఠశాలల్లో కృష్ణాష్టమి సందడి

**పెనుగంచిప్రోలు:** చైతన్య టెక్నోస్కూల్, తక్షశిల పబ్లిక్ స్కూల్ లలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలు చేసి ఉట్టి కొట్టించారు. కృష్ణాష్టమి ప్రాముఖ్యత గురించి చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, తక్షశిల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు విద్యార్థులకు వివరించారు. ఈ శిబిరంలో రెండు పాఠశాలలకు చెందిన చిన్నారులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### జగ్గయ్యపేట భాష్యంలో..

**జగ్గయ్యపేట :** భాష్య స్కూల్ విద్యార్థులు శ్రీ కృష్ణాష్టమి వేడుకల ను శనివారం సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానంలో నిర్వ హించారు. బాలకృష్ణులు, గోపికల వేషధారణతో ఉట్టి కొట్టి సందడి చేశారు. దేవస్థానం అర్చకులు శ్రీ రంగం శ్రీనివాసాచార్యులు పిల్లలకు కృష్ణ జనన విశేషాలను వివరించారు. స్వామిని దర్శనం చేయించి, పూజలు జరిపించారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు రామారావు మృతి పలువురి నివాళి

**పెనుగంచిప్రోలు:** అనిగండ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, స్థానిక రామాలయం మాజీ చైర్మన్ పొందూరు రామారావు (75) శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. రామారావు భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యుడు ఊట్ల నాగేశ్వరరావు పెనుగంచిప్రోలు సొసైటి అధ్యక్షుడు నల్లపునేని వెంకట నారాయణతోపాటు పలువురు సందర్శించి నివాళులర్పించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

## పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కృషి



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న లెఫ్ట్ కెనాల్ డైరెక్టర్ దగ్గుల కేశవరెడ్డి తదితరులు

**వీరులపాడు :** విద్యకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించా లని నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ డైరెక్టర్ దగ్గుల కేశవరెడ్డి అన్నారు. శనివారం వీరులపాడు మండలం జుజ్జూరు బీసీ వసతి గృహంలో విద్యా ర్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన నాలుగు జతల దుస్తులను ఆయన అందజేశారు. కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతికి ఉపాధ్యాయులతోపాటు వసతి గృహాల అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వ ఎన్నో కోట్ల రూపాయలను వెచ్చిస్తూ విద్యను అందరికీ అందిస్తుందన్నారు. విద్య లేనిదే మనిషికి జీవిత మనుగడ లేదన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయపాల్, వసతి గృహ అధికారి రామరాజు, సర్పంచ్ బాణావత్ భిక్షాలి, డీసీ వైస్ చైర్మన్ కాపా రాంబాబు, టీడీపీ నాయకులు కొప్పుల కోటిరెడ్డి, స్టడీ సెంటర్ ఉపాధ్యాయులు మహబూబ్ సుభానితోపాటు పలువురు ఉన్నారు.

# How much did the member gain?

## QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

**Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.**
**Pie-chart show the percentage distribution of number of students who likes different subject**
**Total number of students = 1800**




6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?




**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.


## RRB, PO's & Clerks Special

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

## Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow P = ₹1600$
When interest compounded half-yearly,
$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$
$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$
$= 1600 \times \frac{34481}{160000} = ₹\,344.81$
$S.I = \frac{1600\times2\times10}{100} = ₹\,320$
∴ Required difference
$= 344.81 - 320 = ₹\,24.81$

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5} = 25$ days.
Let Alka $x$ days to complete the work.
$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$
$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$
$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be $x$ hours.
$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$
$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$
$\Rightarrow 2x^2 + x - 3 = 0$
$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$
$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$
$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of $x$.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$
$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$
$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$
∴ Cost of 2.5 kg wheat
$= \frac{42}{168}\times 20 \times 2.5 = ₹\,12.5$

5. (5) Required probality
$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$
$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

**(6-10) :**

6. (1) No. of male who likes Physics
$= 1800 \times \frac{17}{100}\times\frac{7}{9} = 238$
Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$
∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$
$= 57.48\% \approx 57\%$

7. (2) Required total
$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$
$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together
$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$
Total no. of students who like Mathematics and Biology together
$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$
∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics
$= 1800 \times \frac{13}{100}\times\frac{150}{100}$
= 351
No. of students who like Hindi
$= 1800 \times \frac{8}{100}\times\frac{75}{100} = 108$
∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet $t$ hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
$= 150t$ km
Distance travelled by second train
$= 200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.
$\Rightarrow \pi d = \frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$
$\Rightarrow d = 0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P $= 50000 \times \frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
$= 47,500 \times \frac{85}{100} = ₹40,375$
and additional discount for cash payment
$= 40,375 \times \frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$
Then, in 4 hours $= 2\times\frac{13}{30}$
$= \frac{13}{15}$
∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$
$= \frac{1}{2}$ hours
∴ Total time taken $= 4+\frac{1}{2} = 4+\frac{1}{2}$ hours

## ఉద్యోగాలు

### ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
**మొత్తం ఖాళీలు:** 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
**ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు:** ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
**టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
**పరీక్ష ఫీజు:** రూ.100
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 2
**వెబ్‌సైట్:** www.mha.nic.in

## అడ్మిషన్స్

### తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
**కోర్సు కాలవ్యవధి:** మూడేళ్లు
**గవర్నమెంట్ సంస్థలు - సీట్లు:** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
**అర్హత:** 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా
**గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 18
**ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** అక్టోబరు 7
**క్లాసులు ప్రారంభం:** అక్టోబరు 21 నుంచి
**రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.200
**రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 24
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 28
**ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 4
**వెబ్‌సైట్:** http://dme.telangana.gov.in

## దళితులకు అండగా బీఎస్పీ : పుష్పరాజ్

**వీరులపాడు:** రాష్ట్రంలో దళితులకు అండగా బీఎస్పీ పార్టీ పోరాడుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చలకూర పుష్పరాజ్ పేర్కొన్నారు. శనివారం వీరులపాడు మండలం అల్లూరులో నందిగామ నియోజకవర్గ బీఎస్పీ అత్యావసర సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల హక్కులను ప్రస్తుత ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. ఆపదలో ఉన్న ఎవరికైనా తమ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శేషం స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బంకా మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పరుచూరి రాజేంద్ర

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవం

**నందిగామ:** విద్యార్థి ఉద్యమాల్లో అలుపెరగని పోరాటాలు చేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఘనత ఏఐఎస్ఎఫ్‌దని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పరుచూరి రాజేంద్ర అన్నారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన రాజేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్న ఏఐఎస్ఎఫ్ పట్ల విద్యార్థులు పెద్దయెత్తున ఆకర్షితులవుతున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ఆవుల గోపి, ఉప్పుటూరి అరుణ్‌కుమార్, సునీల్‌కుమార్, బెజవాడ రాజు, కామ శివ, మాతంగి విజయ్, కురగంటి శివాజి, సయిఫ్, రవితేజ పాల్గొన్నారు.



## రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకలు

కంచికచర్ల రవీంద్రభారతి ఇంగ్లీషు మీడియం స్కూలులో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపాల కృష్ణుడు, గోపికల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. కోలాటం, ఉట్టి కొట్టటం, ఇతర ప్రదర్శనలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో స్కూల్ హెచ్ఎం డి.కళ్యాణ్, ఏఈ గాయత్రి, కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. - కంచికచర్లరూరల్



చిరుమామిళ్ల శ్రీనివాసరావును సన్మానిస్తున్న తెలుగు యువత నాయకులు

## 'చిరుమామిళ్ల'కు సన్మానం

**నందిగామ:** నందిగామ ఏఎంసీ చైర్మన్‌గా నియమితుడైన చిరుమామిళ్ల శ్రీనివాసరావును తెలుగు యువత నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం మార్కెట్ యార్డులో చిరుమామిళ్లను కలిసిన జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు వెల్లి శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. తెలుగు యువత నాయకుడిగా టీడీపీలో జీవితం ప్రారంభించిన చిరుమామిళ్ల అంచలంచెలుగా ఎదిగి యార్డు చైర్మన్‌గా నియమితుడు కావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత నాయకులు వడ్డెల్లి శ్రీనివాసరావు, గాడిపర్తి రామకృష్ణ, ఈవూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరుపతమ్మ కల్యాణం

**వీరులపాడు :** వీరులపాడు మండలం చౌటపల్లిలో గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం శనివారం వైభవోపేతంగా జరిగింది. పెనుగంచిప్రోలులోని అమ్మవారి ఉత్సవ విగ్రహాలతో గ్రామంలోని కోదండ రామక్షేత్రంలో గ్రామస్థులు కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణ వైభవోత్సవం అనంతరం గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పాటిబండ్ల జయపాల్, గ్రామ టీడీపీ నాయకుడు గురజాల అజయ్‌కుమార్, సర్పంచ్ పడిగల నాగేంద్రంతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.



తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## నెలాఖరుకల్లా అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

**వీరులపాడు :** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో ఈ నెల 27వ తేదీ నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి వైఎస్ చౌదరి, ఓఎస్‌డి కొడాలి భవానిశంకర్ అధికారులకు సూచించారు. శనివారం కేంద్రమంత్రి దత్తత గ్రామమైన పొన్నవరంలో ఎనిమిది కోట్ల రూపాయలతో చేపడుతున్న ఆర్‌అండ్‌బీ రహదారి విస్తరణ పనులను గ్రామ సర్పంచ్ కోయ సాయిరాజా, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కడియాల నరసింహారావు, జన్మభూమి కమిటీ సభ్యుడు కంఠమనేని రాజశేఖర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భవాని శంకర్ మాట్లాడుతూ నెలాఖరు నాటికి మంత్రి గ్రామంలో పర్యటిస్తారన్నారు. అభివృద్ధి పనులను ప్రారంభించడంతో సుమారు రెండు కోట్ల రూపాయతో నిర్మించే మల్టీ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు. గ్రామస్థుల సహకారం, ప్రజాప్రతినిధుల కృషితోనే పొన్నవరం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేశామన్నారు. ఈకార్యక్రమంలో సృజనా ఫౌండేషన్ శ్రీధర్‌తోపాటు గ్రామస్థులు ఉన్నారు.



అభివృద్ధి పనులపై గ్రామస్థులు అధికారులతో మాట్లాడుతున్న మంత్రి ఓఎస్‌డి కొడాలి భవాని శంకర్

## పుట్రేలలో నేత్ర వైద్యశిబిరం 16న

**విస్సన్నపేట:** పుట్రేల గ్రామంలో కంటి వైద్యశిబిరం ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవాసంస్థ చైర్మన్ జె.రంగారెడ్డి తెలిపారు. 16వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు పుట్రేల గ్రామంలో జానలగడ్డ రోడ్డులోవున్న శ్రీనివాసా థియేటర్ వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు అమెరికన్ ఆసుపత్రి వైద్యులు పాల్గొని కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. 17న ఆపరేషన్ నిర్వహించి, 18వ తేదీన వారిని వారి గమ్యస్థానాలకు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో పంపిస్తారు.



చనుబండలో పోలీస్‌వాట్సప్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## వాల్‌పోస్టర్లతో పోలీసుల ప్రచారం

**చాట్రాయి:** మీప్రాంతంలో జరిగే అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి వీడియోలు, ఫొటోలు, మెసేజ్‌లు, పోలీస్ వాట్సప్‌నంబర్ 9182990135కి పంపవచ్చునని వివరాలు గోప్యంగా ఉంచుతారు. జిల్లా పోలీస్‌శాఖ ప్రచు రించిన వాల్‌పోస్టర్‌లను శనివారం పోలీసులు అన్ని గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాల్లో అంటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై పి.వి.కృష్ణారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ర్యాలీ నేడు

**నూజివీడు టౌన్:** మానవత్వంతో అమరత్వం, అవ యువదానంతో సాధ్యమని, నూజివీడు రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అవయువ దాన దినోత్సవం సందర్భంగా రోటరీక్లబ్, రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్‌అండ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ జరుగుతుంది. ఉదయం 8 గంటలకు నూజివీడు చిన్నగాంధీబొమ్మ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థినీ విద్యార్థులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో ఆర్డీవో సిహెచ్.రంగయ్య, డీఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ వి.విదాసు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

## అవకతవకలకు పాల్పడితే చర్యలు

**ముసునూరు:** గ్యాస్ కంపెనీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ముసునూరు తహసీల్దార్ కె.బి.సీతారామ్ హెచ్చరించారు. శనివారం ముసునూరులోని మధు గ్యాస్ ఇండస్ట్రీస్ కంపెనీని తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించడంతో పాటు గోడౌన్ సిలిండర్ల స్టాకును తనిఖీచేసి సిలిండర్ల బరువును కాటా పెట్టి చూశారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు లేనివారికి వెంటనే కనెక్షన్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండీ దేవినేని రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అమరనేని రమేష్ బాబు

## ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

**నందిగామ:** ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా మెరుగైన పర్యావరణాన్ని సాధించవచ్చని చైతన్య కళాశాల అధినేత అమరనేని రమేష్‌బాబు అన్నారు. శనివారం చైతన్య కళాశాల ఆవరణలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కల ఆవశ్యకతను కళాశాలలో విద్యార్థులకు వివరించి వారి ద్వారా ఇళ్ల వద్ద మొక్కలు నాటిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు జల్లా రవి, దుడ్డు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు అండగా బీఎస్పీ : పుష్పరాజ్

**వీరులపాడు:** రాష్ట్రంలో దళితులకు అండగా బీఎస్పీ పార్టీ పోరాడుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చలకూర పుష్పరాజ్ పేర్కొన్నారు. శనివారం వీరులపాడు మండలం అల్లూరులో నందిగామ నియోజకవర్గ బీఎస్పీ అత్యావసర సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల హక్కులను ప్రస్తుత ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. ఆపదలో ఉన్న ఎవరికైనా తమ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శేషం స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బంకా మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పరుచూరి రాజేంద్ర

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవం

**నందిగామ:** విద్యార్థి ఉద్యమాల్లో అలుపెరగని పోరాటాలు చేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఘనత ఏఐఎస్ఎఫ్‌దని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పరుచూరి రాజేంద్ర అన్నారు. శనివారం స్థానిక చండ్ర రాజేశ్వరరావు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన రాజేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్న ఏఐఎస్ఎఫ్ పట్ల విద్యార్థులు పెద్దయెత్తున ఆకర్షితులవుతున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ఆవుల గోపీ, ఉప్పుటూరి అరుణ్‌కుమార్, సునీల్‌కుమార్, బెజవాడ రాజు, కామ శివ, మాతంగి విజయ్, కురగంటి శివాజి, సయిఫ్, రవితేజ పాల్గొన్నారు.



## రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకలు

కంచికచర్ల రవీంద్రభారతి ఇంగ్లీషు మీడియం స్కూలులో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపాల కృష్ణుడు, గోపికల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. కోలాటం, ఉట్టి కొట్టటం, ఇతర ప్రదర్శనలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో స్కూల్ హెచ్ఎం డి.కళ్యాణ్, ఏతం గాయత్రి, కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. - కంచికచర్లరూరల్


చిరుమామిళ్ల శ్రీనివాసరావును సన్మానిస్తున్న తెలుగు యువత నాయకులు

## 'చిరుమామిళ్ల'కు సన్మానం

**నందిగామ:** నందిగామ ఏఎంసీ చైర్మన్‌గా నియమితుడైన చిరుమామిళ్ల శ్రీనివాసరావును తెలుగు యువత నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం మార్కెట్ యార్డులో చిరుమామిళ్లను కలసిన జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు వెల్లి శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. తెలుగు యువత నాయకుడిగా టీడీపీలో జీవితం ప్రారంభించిన చిరుమామిళ్ల అంచలంచెలుగా ఎదిగి యార్డు చైర్మన్‌గా నియమితుడు కావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత నాయకులు వడ్డెల్లి శ్రీనివాసరావు, గాడిపర్తి రామకృష్ణ, ఈపూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరుపతమ్మ కల్యాణం

**వీరులపాడు :** వీరులపాడు మండలం చౌటపల్లిలో గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం శనివారం వైభవోపేతంగా జరిగింది. పెనుగంచిప్రోలులోని అమ్మవారి ఉత్సవ విగ్రహాలతో గ్రామంలోని కోదండ రామక్షేత్రంలో గ్రామస్థులు కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణ వైభవోత్సవం అనంతరం గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పాటిబండ్ల జయపాల్, గ్రామ టీడీపీ నాయకుడు గురజాల అజయ్‌కుమార్, సర్పంచ్ పడిగల నాగేంద్రంతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.


తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## నెలాఖరుకల్లా అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

**వీరులపాడు :** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో ఈ నెల 27వ తేదీ నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి వైఎస్ చౌదరి, ఓఎస్‌డీ కొడాలి భవానిశంకర్ అధికారులకు సూచించారు. శనివారం కేంద్రమంత్రి దత్తత గ్రామమైన పొన్నవరంలో ఎనిమిది కోట్ల రూపాయలతో చేపడుతున్న ఆర్అండ్‌బీ రహదారి విస్తరణ పనులను గ్రామ సర్పంచ్ కోయ సాయిరాజా, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కడియాల నరసింహారావు, జన్మభూమి కమిటీ సభ్యుడు కంఠమనేని రాజశేఖర్‌తో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భవాని శంకర్ మాట్లాడుతూ నెలాఖరు నాటికి మంత్రి గ్రామంలో పర్యటిస్తారన్నారు. అభివృద్ధి పనులను ప్రారంభించడంతో సుమారు రెండు కోట్ల రూపాయతో నిర్మించే మల్టీ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు. గ్రామస్థుల సహకారం, ప్రజాప్రతినిధుల కృషితోనే పొన్నవరం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేశామన్నారు. ఈకార్యక్రమంలో సృజనా పౌండేషన్ శ్రీధర్‌తోపాటు గ్రామస్థులు ఉన్నారు.


అభివృద్ధి పనులపై గ్రామస్థులు అధికారులతో మాట్లాడుతున్న మంత్రి ఓఎస్‌డీ కొడాలి భవాని శంకర్

## పుట్రేలలో నేత్ర వైద్యశిబిరం 16న

**విస్సన్నపేట:** పుట్రేల గ్రామంలో కంటి వైద్యశిబిరం ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవాసంస్థ చైర్మన్ జె.రంగారెడ్డి తెలిపారు. 16వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు పుట్రేల గ్రామంలో జానలగడ్డ రోడ్డులోవున్న శ్రీనివాసా థియేటర్ వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు అమెరికన్ ఆసుపత్రి వైద్యులు పాల్గొని కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. 17న ఆపరేషన్ నిర్వహించి, 18వ తేదీన వారిని వారి గమ్యస్థానాలకు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో పంపిస్తారు.


చనుబండలో పోలీస్‌వాట్సప్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## వాల్‌పోస్టర్లతో పోలీసుల ప్రచారం

**చాట్రాయి:** మీప్రాంతంలో జరిగే అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి వీడియోలు, ఫొటోలు, మెసేజ్‌లు, పోలీస్ వాట్సప్‌నంబర్ 9182990135కి పంపవచ్చునని వివరాలు గోప్యంగా ఉంచుతారు. జిల్లా పోలీస్‌శాఖ ప్రచురించిన వాల్‌పోస్టర్‌లను శనివారం పోలీసులు అన్ని గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాల్లో అంటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై పి.వి.కృష్ణారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ర్యాలీ నేడు

**నూజివీడు టౌన్:** మానవత్వంతో అమరత్వం, అవయవదానంతో సాధ్యమని, నూజివీడు రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అవయవ దాన దినోత్సవం సందర్భంగా రోటరీక్లబ్, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్‌అండ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ జరుగుతుంది. ఉదయం 8 గంటలకు నూజివీడు చిన్నగాంధీబొమ్మ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థినీ విద్యార్థులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో ఆర్డీవో సి.హెచ్.రంగయ్య, డీఎస్పీ వల్లూరి శ్రీని వాసరావు, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ వి.విదాను పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

## అవకతవకలకు పాల్పడితే చర్యలు

**ముసునూరు:** గ్యాస్ కంపెనీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ముసునూరు తహసీల్దార్ కె.బి.సీతారామ్ హెచ్చరించారు. శనివారం ముసునూరులోని మధు గ్యాస్ ఇండస్ట్రీస్ కంపెనీని తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించడంతో పాటు గోడౌన్ సిలిండర్ల స్టాకును తనిఖీచేసి సిలిండర్ల బరువును కాటా పెట్టి చూశారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు లేనివారికి వెంటనే కనెక్షన్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండీ దేవినేని రవిబాబు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న అమరనేని రమేష్ బాబు

## ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

**నందిగామ:** ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా మెరుగైన పర్యావరణాన్ని సాధించవచ్చని చైతన్య కళాశాల అధినేత అమరనేని రమేష్‌బాబు అన్నారు. శనివారం చైతన్య కళాశాల ఆవరణలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కల ఆవశ్యకతను కళాశాలలో విద్యార్థులకు వివరించి వారి ద్వారా ఇళ్ల వద్ద మొక్కలు నాటిస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు జల్లా రవి, దుడ్డు నాగేశ్వరరావు తదితరులు పాలొన్నారు.

**నందిగామలో సినిమాలు**

లక్ష్మీప్రసన్న : నేనే రాజు నేనే మంత్రి
విజయ : లై
మయూరి : జయ జానకి

● **కంచికచర్ల..**

పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1: నేనే రాజు
స్క్రీన్ 2 : జయ జానకి
శ్రీనివాస ఏసీ : లై

**గ్యాస్ సమాచారం**

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ బుకింగ్ నెం. |
|---|---|---|---|
| హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల) | 11 వరకు | 273234 | 9666023456 |
| ఇండేన్ గ్యాస్(నందిగామ) | 11 వరకు | 275238 | 9848824365 |




డాన్స్ చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

# ఉల్లాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**కంచికచర్లరూరల్ :** స్థానిక ఇమ్మాక్యులేట్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విజయరాణి పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ సంపూర్ణమేరి, సిస్టర్ లిల్లి, ఎన్.భాస్కరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నూతనంగా కళాశాలలో అడుగుపెట్టే విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు సోదరభావంతో మెలగాలన్నారు.

గత మార్చిలో జరిగిన పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో ఆనందంగా, ఉల్లాసంగా కళాశాల ఆవరణను ఉర్రూతలూగించారు.



# పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కృషి



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న లెఫ్ట్ కెనాల్ డైరెక్టర్ దగ్గుల కేశవరెడ్డి తదితరులు

**వీరులపాడు :** విద్యకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ డైరెక్టర్ దగ్గుల కేశవరెడ్డి అన్నారు. శనివారం వీరులపాడు మండలం జుజ్జూరు బీసీ వసతి గృహంలో విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన నాలుగు జతల దుస్తులను ఆయన అందజేశారు. కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతికి ఉపాధ్యాయులతోపాటు వసతి గృహాల అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వ ఎన్నో కోట్ల రూపాయలను వెచ్చిస్తూ విద్యను అందరికీ అందిస్తుందన్నారు. విద్య లేనిదే మనిషికి జీవిత మనుగడ లేదన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయపాల్, వసతి గృహ అధికారి రామరాజు, సర్పంచ్ బాణావత్ భిక్షాలి, డీసీ వైస్ చైర్మన్ కాపా రాంబాబు, టీడీపీ నాయకులు కొప్పుల కోటిరెడ్డి, స్టడీ సెంటర్ ఉపాధ్యాయులు మహబూబ్ సుభానితోపాటు పలువురు ఉన్నారు.

## రైతుబజార్ల ధరలు

| | నందిగామ | కంచికచర్ల |
|---|---|---|
| టమాటో | 30 | 34 |
| వంగ | 20 | 24 |
| బెండ | 14 | 13 |
| పచ్చిమిర్చి | 27 | 27 |
| బజ్జీ మిర్చి | 22 | 22 |
| కాకర | 14 | 15 |
| బీర | 12 | 12 |
| కాలిఫ్లవర్ | 18 | 17 |
| క్యాబేజి | 16 | 18 |
| క్యారెట్ | 49 | 49 |
| దొండ | 12 | 13 |
| బంగాళ దుంప | 13 | 13 |
| ఉల్లిపాయలు | 29 | 28 |
| గోరు చిక్కుళ్లు | 18 | 20 |
| దోస | 12 | 14 |
| సొరకాయ | 6 | 6 |
| అరటికాయ | 7 | 8 |
| చామ దుంప | 26 | 26 |
| మునగకాయ | 5 | 5 |
| కంద | 25 | 26 |
| బీట్‌రూట్ | 24 | 26 |
| కీరదోస | 18 | 20 |
| బీన్స్ | 48 | 58 |
| కాప్సికం | 48 | 44 |
| చిలకడ దుంప | 22 | 22 |

## దళిత ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేయాలి

**నూజివీడు టౌన్:** రాష్ట్రంలో దళిత ఉద్యోగులందర్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆదర్శ దళిత ఉద్యోగ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎం.దేవపాల్ అన్నారు. నూజివీడులో ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో అసమానతలతో కూడిన ఆటంకాలు, అవమానాలను దళిత ఉద్యోగులు నిత్యం ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జాన్‌బనియన్, లాము రమేష్, బొబ్బిలి అనిల్‌కుమార్, దొండపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# How much did the member gain?

## QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

**Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.**
**Pie-chart show the percentage distribution of number of students who likes different subject**
**Total number of students = 1800**




6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?




**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.


## RRB, PO's & Clerks Special

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

## Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600\times\left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600\times\frac{34481}{160000} = ₹\,344.81$

$S.I = \frac{1600\times 2\times 10}{100} = ₹\,320$

∴ Required difference

$= 344.81 - 320 = ₹\,24.81$

2. (2) Nisha takes 25 days to complete the work.

Alka is 25% efficient than Nisha

So, she takes $25\times\frac{4}{5} = 25$ days.

Let Alka $x$ days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be $x$ hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of $x$.

∴ Time = 1 hour

4. (4) Here, $\frac{Wheat}{Oil} = \frac{4}{9}$

$\frac{Oil}{Tea} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{Tea}{Coffee} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee

= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168}\times 20\times 2.5 = ₹\,12.5$

5. (5) Required probality

$= \frac{6c_1\times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6\times 24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

**(6-10) :**

6. (1) No. of male who likes Physics

$= 1800\times\frac{17}{100}\times\frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800\times\frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414}\times 100\right)\%$

$= 57.48\% \approx 57\%$

7. (2) Required total

$= 1800\times\left(\frac{23+12+27}{100}\right)$

$= 1800\times\frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800\times\left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800\times\left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference

= 792 – 450 = 342

9. (5) Required ratio

= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800\times\frac{13}{100}\times\frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800\times\frac{8}{100}\times\frac{75}{100} = 108$

∴ Required total

= 351 + 108 = 459

11. (2) Let both trains meet $t$ hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours

Distence travelled by first train

$= 150t$ km

Distance travelled by second train

$= 200(t-3)$ km

ATQ,

Total distance covered = 2375 km

$\Rightarrow 150t + 200(t-3) = 2375$

$\Rightarrow 350t = 2375 + 600$

$\Rightarrow 350t = 2975$

$\Rightarrow t = 8.5$ hours

∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours

= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell

$= 2\pi r = \pi d$

The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.

∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.

∴ Distance covered in one revolution should be doubled.

∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000

Discount given = 5% on M.P

∴ S. P $= 50000\times\frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$= 47,500\times\frac{85}{100} = ₹40,375$

and additional discount for cash payment

$= 40,375\times\frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2\times\frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4+\frac{1}{2} = 4\frac{1}{2}$ hours

## ఉద్యోగాలు

### ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

**మొత్తం ఖాళీలు:** 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక:** ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

**ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు:** ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

**టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

**పరీక్ష ఫీజు:** రూ.100

**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 2

**వెబ్‌సైట్:** www.mha.nic.in

## అడ్మిషన్స్

### తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

**కోర్సు కాలవ్యవధి:** మూడేళ్లు

**గవర్నమెంట్ సంస్థలు - సీట్లు:** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజీఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

**అర్హత:** 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

**వయసు:** జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా

**గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 18

**ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** అక్టోబరు 7

**క్లాసులు ప్రారంభం:** అక్టోబరు 21 నుంచి

**రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.200

**రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 24

**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 28

**ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 4

**వెబ్‌సైట్:** http://dme.telangana.gov.in

సినిమాలు

కమల : లై

నటరాజ్ ఏసీ : జయ జానకీ నాయక

సాయికృప : నేనే రాజు నేనే మంత్రి

**జగ్గయ్యపేట బులియన్ మార్కెట్**

| | |
|---|---|
| బంగారం | : రూ. 30,000 (24 క్యారెట్లు-10గ్రా) |
| | : రూ. 27,600 (22 క్యారెట్లు-10గ్రా) |
| వెండి | : రూ.40,600 (కేజీ) |

## అభయ హస్తాన్ని అటకెక్కించారు!

**జగ్గయ్యపేట :** చంద్రన్న బీమా ప్రవేశ పెట్టాక అభయహస్తం పథకాన్ని ప్రభుత్వం అటకెక్కించిందని సీపీఎం పట్టణ కార్యదర్శి మెటికల శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం ఆయన జగ్గయ్యపేటలో విలేకరులతో మాట్లాడారు. 2016 నుంచి 2018 వరకు పట్టణానికి చెందిన 889 డ్వాక్రా గ్రూపులు అభయ హస్తం ప్రీమియం రెన్యూవల్ కింద రూ.3.38లక్షలు చెల్లించారన్నారు. గ్రూపు సభ్యుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు మంజూరు కాలేదన్నారు. పట్టణంలో కేవలం ఆరుగురికి స్కాలర్ షిప్‌లు మంజూరయ్యాయన్నారు. 32 మందికి మెప్మా అధికారులు అర్హత ఉందని జాబితా పంపినా ఇంత వరకు మంజూరు కాలేదని చెప్పారు. ప్రభుత్వం చంద్రన్న బీమాను ప్రవేశపెట్టి అభయహస్తం పథకాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అభయహస్తం పథకాన్ని అమలు చేయనప్పుడు ప్రీమియంఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు.




పేదలకు ఆహారం పంపిణీలో చేస్తున్న చారుగుండ్ల

## అన్నపూర్ణ సేవలకు చారుగుండ్ల ప్రశంసలు

**జగ్గయ్యపేట :** రెండున్నర సంవత్సరాల్లో వివిధ శుభకార్యాల్లో మిగిలిన ఆహార పదార్థాలను 30 వేల మంది పేదలకు పంపిణీ చేసిన అన్నపూర్ణ సేవాసమితి సేవలు ప్రశంసనీయమని 11వ వార్డు కౌన్సిలర్, అమరజీవి సేవా సమితి అధ్యక్షుడు చారుగుండ్ల కొండా ప్రశంసించారు. అన్నపూర్ణ సేవా సమితి అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో శనివారం కొండా ప్రత్యక్షంగా పాల్గొని సేవలు అందించారు. శుభకార్యాల్లో మిగిలిన ఖరీదైన ఆహారాన్ని పారవేయకుండా అన్నార్తులకు అందించటం మహదానందాన్ని కలిగించిందన్నారు. తాను కూడా ఇకపై సేవాసమితి కార్యకలాపాల్లో పాల్గొంటానని చెప్పారు. సేవాసమితి ముఖ్య కార్యనిర్వాహకుడు మహంకాళి ప్రకాశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రాంబంటు సేవాసమితి అధ్యక్షుడు మద్దుల ఉమా, పబ్బతి జగదీష్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నేత బండారు సైదేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా వనమహోత్సవం

**కొండపల్లి :** స్థానిక క్రాంతి హైస్కూల్‌లో శనివారం ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో 68వ వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించడం మన అందరి బాధ్యతని, దాని వల్ల మానవుల మను గడ మెరుగవుతుందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వన సంరక్షణ అవశ్యకత గురించి వివరించారు. ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ మొక్కలతో మానవ జీవితం ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళి, ఫారెస్ట్ అధికారులు కల్యాణి, హరిబాబు, ఎస్.సుధాకర్, పి.శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హ్యాపీ సండే భారం భరించలేం

**విజయవాడ రూరల్ :** పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారాన్ని మోపే హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తా శ్రీనివాసరావు డిమాండు చేశారు. ప్రతి వారం హ్యాపీ సండే నిర్వహించటం వల్ల వేలాది సెలవు దినాన్ని కోల్పోవటమే కాకుండా తమపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదించినా ఏమాత్రం పట్టించుకోవటంలేదని తెలిపారు. విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సంఘం జిల్లా సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో హ్యాపీ సండే నిర్వహణ, కార్యదర్శులపై అదనపు భారం తదితర వాటిపై చర్చించారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**జగ్గయ్యపేట :** పట్టణంలోని 14వ వార్డులో విద్యుత్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని ట్రాన్స్‌కో ఏఈ బాబురావును ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆదేశించారు. వార్డు ప్రజల విజ్ఞప్తి మేరకు పలు చోట్ల లోవోల్టేజి సమస్యను, రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్స్ సమస్యను ఎమ్మెల్యే శనివారం ఏఈకి ప్రత్యక్షం గా చూపించారు. తక్షణం వాటిని పరిష్కరించాలని, సర్వీసుల సంఖ్య కు అనుగుణంగా స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాతయ్య వెంట వార్డు కౌన్సిలర్లు చారుగుండ్ల కొండా, మారేపల్లి శౌరి, బేతు సాయి, మునిసి హరికృష్ణ, సీహెచ్ నవీన్, కె.సురేష్, ఏఇ బాబు రావులు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్యలు వివరించి ట్రాన్స్‌కో ఏఈకి ఆదేశాలు ఇస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

## కాపు కార్పొరేషన్ రుణాలు పంపిణీ

కాపుల సంక్షేమానికి కాపు కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. తన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం మాగల్లుకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రుణాలను పంపిణీ చేశారు. లబ్ధిదారులు తోట మురళీకృష్ణ, జి. సత్యవతి, కె.శ్రీనివాస్, సీహెచ్ లక్ష్మీ, ఎస్.లక్ష్మి, సీహెచ్ శేషగిరిరావులకు చెక్‌లు అందచేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేర్చేందుకు ప్రత్యేక కమిషన్ వేసి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బీసీ వర్గాలకు ఇబ్బంది లేకుండా రిజర్వేషన్ కల్పిస్తుందని తెలిపారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశివరావు, సామినేని బాబ్జీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీరు వృథాకు చెక్

- పులివాగులో పూర్తయిన బెడ్ డ్యాం మరమ్మతు పనులు
- గంగాదేవి సప్లై చానల్‌కు సైడ్ వాల్ నిర్మాణం
- మంత్రి ఉమా కృషిపై రైతుల ప్రశంసల జల్లు

**జి.కొండూరు:** తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగు నీటి కష్టాలు చెప్పవలనవి కావు. చుక్క నీరు కనిపించినా రైతులకు ప్రాణం లేచివస్తుంది. నీరు వృథాగా పోతే రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారక తప్పదు. ఈ పరిస్థితుల నుంచి రైతుల్ని కాపాడాలంటే ప్రతి నీటి బొట్టును కాపాడుకోక తప్పదు. ఈ క్రమంలో ప్రభుత్వం వనరులపైన దృష్టి సారించింది. ఇందులో భాగంగా పులివాగులో దశాబ్దాల క్రితం మరమ్మతులకు గురై ఉన్న బెడ్‌డ్యాంకు మరమ్మతులు చేయించింది. పులివాగు వరద నీరు వృథాగా బుడమేరులోకి మళ్లకుండా నిలువరించేదుకు నిర్మించిన ఈబెడ్‌డ్యాంకు అవసరమైన మరమ్మతులతో పాటు రైతులకు ప్రయోజనం కలిగించేలా పనులు చేపట్టడం విశేషం.



బెడ్ డ్యాం దిగువున పూర్తి చేసిన యాప్రాన్

సుమారు మూడు దశాబ్దాల క్రితం పినపాక గంగాదేవి చెరువు సప్లై చానల్ సమీపంలో పులివాగులో నిర్మించిన బెడ్ డ్యాం మరమ్మతులకు గురయ్యింది. దీంతో ప్రతి వర్షాకాలంలో పులివాగుకు వరద వస్తే అది ఇక్కడ నిల్వ ఉండకుండా నేరుగా బుడమేరులోకి వృథాగా పోతుంది. దీంతో గంగాదేవి చెరువుకు సాగు నీరు సప్లై చానల్ ద్వారా చేరడం లేదు. పైగా సప్లై చానల్‌కు ఉన్న ఇనుప షట్టర్లు దొంగలు తస్కరించారు. ఈ బెడ్‌డ్యాం స్థితిగతులను మంత్రి ఉమా స్థానిక టీడీపీ నేతల ద్వారా తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన నాబార్డు నుంచి రూ.46 లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధులతో బెడ్ డ్యాం మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయించారు. దీంతో పాటు లోపలి వాల్‌కు రెండు చెవి కట్టు కట్టారు. దిగువ భాగంలో యాప్రాన్ ఏర్పాటు చేశారు. గంగాదేవి చెరువు సప్లై చానల్‌కు సుమారు 30 మీటర్ల మేర కాలువను బలోపేతం చేశారు. సాగునీరు సరఫరా చేసుకునే విధంగా రెండు షట్టర్లను ఏర్పాటు చేశారు. పనులు పూర్తి కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సప్లై చానల్‌కు కట్టిన సైడ్‌వాల్

### మంత్రి ఉమా వల్లే సాధ్యమైంది



ఏళ్ల తరబడి దెబ్బతిని పడి ఉన్న బెడ్‌డ్యాం మరమ్మతులకు నోచుకోకపోవడంతో రైతులు పడే ఇబ్బందుల్ని తెలుసుకున్న మంత్రి ఉమా నిధులు విడుదల చేసి అధికారుల్ని పరుగులు పెట్టించి సకాలంలో పనులు పూర్తయ్యేలా చేశారు.

-వి. వెంకటేశ్వరరావు (టీడీపీ నేత)

### చెరువు ఆయకట్టుకు ఢోకా లేదు



పినపాక గంగాదేవి చెరువు కింద ఉన్న 300 ఎకరాల ఆయకట్టుకు ఢోకా లేదు. బెడ్‌డ్యాం మరమ్మతులు పూర్తి కావడంతో పులివాగులో వృథాగా పోయే వరదకు అడ్డుకట్ట పడినట్లైంది. సప్లై చానల్ సైతం బాగుపడింది.

నాగేశ్వరరావు (నీటి సంఘం అధ్యక్షుడు)

## గ్యాస్ సమాచారం

**లక్ష్మిగ్యాస్ ఏజన్సీ:** 13వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

**వైష్ణవి గ్యాస్ ఏజన్సీ:** 13వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

## సినిమాలు

**ద్వారకా -** నేనే రాజు..నేనే మంత్రి
**తిరుమల -** లై
**సత్యనారాయణ -** జయ జానకి నాయక
**మినీసత్యనారాయణ -** దర్శకుడు

# అటకెక్కిన ఎన్టీఆర్ సుజల పథకం

● ఇదే అదనుగా రేటు పెంచేసిన ప్రైవేట్ వ్యాపారస్తులు

(ముసునూరు)

గ్రామీణ ప్రాంతాల వారికి రూ.2కే 20 లీటర్ల ప్యూరిఫైర్ వాటర్ సరఫరా అంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛంధ సేవాసంస్థలు, దాతల సహకారంతో ప్రారం భించిన ఎన్టీఆర్ సుజల పథకం ముసునూరు మండలంలో అటకెక్కింది. మండలంలోని 16 గ్రామాలకు గాను ఒక్క లోపూడి గ్రామంలో ఎన్టీఆర్ సుజల పథకం ప్రారంభమవ్వగా కోటగిరి సత్యనారాయణ స్థలాన్ని ఉచితంగా పంచాయతీకి అప్పగించారు. దాదాపు రెండు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఎన్టీఆర్ సుజల పథకం క్రమేణా మరమ్మతులకు గురికావడంతో దాన్ని పట్టించుకునే నాథుడే కరువైయ్యాడు. ఫలితంగా వారం రోజులుగా ఎన్టీఆర్ సుజల పథకం నుంచి చుక్కనీరు రాక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంచిబేరం మించినా దొరకదంటూ ప్రైవేట్ ఆర్వో ప్లాంట్ నిర్వాహకులు 20 లీటర్ల టిన్ ధరను అమాంతం పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. కాగా సంబంధిత ప్లాంట్‌ను పది సంవత్సరాల పాటు నిర్వహించేందుకు ముందుకువచ్చి నిర్వహణ చేపట్టిన కాంట్రాక్టర్ రెండు సంవత్సరాలకే ముఖం చాటివేయగా ప్రస్తుతం ఎన్టీఆర్‌సుజల నిర్వహణ మీమాంసలో పడింది. వాటర్‌ప్లాంట్ మరమ్మతులకు గురై వారంరోజులుగా మూతపడినప్పటికి అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


లోపూడిలో మరమ్మతుకు గురై మూతపడిన ఆర్వో ప్లాంట్


చనుబండలో పోలీస్‌వాటప్స్ పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## వాల్‌పోస్టర్లతో పోలీసుల ప్రచారం

**చాట్రాయి:** మీప్రాంతంలో జరిగే అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి వీడియోలు, ఫొటోలు, మెసేజ్‌లు, పోలీస్ వాటప్స్‌నంబర్ 9182990135కి పంపవచ్చునని వివరాలు గోప్యంగా ఉంచుతారు. జిల్లా పోలీస్‌శాఖ ప్రచురించిన వాల్‌పోస్టర్‌లను శనివారం పోలీసులు అన్ని గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాల్లో అంటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై పి.వి.కృష్ణారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## 'త్రివిధ' విద్యార్థి నాయకుల ఎన్నిక

భారత ప్రజాస్వామ్య విధివిధానాలను భావిభారత పౌరులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నూజివీడు త్రివిధ పాఠశాలలో విద్యార్థి నాయకుల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకునిగా ఆలీ, అభిషేక్, పవన్, హిమబిందు, ఎన్.లవ రామ్‌కుమార్‌లు పోటీలో నిలిచారు. ఉపనాయకులుగా ఖాదిర్‌ఆలీ, లోకేశ్వర్, గీతారమ్య, నిహారికలు తలపడ్డారు. కాగా ఈ ఎన్నిక కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పర్యవేక్షించారు.

**- నూజివీడు టౌన్**

## ఆక్రమణల పరిశీలన

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

**నూజివీడు రూరల్:** నూజివీడు మండలంలోని పలు గ్రామాల్లో చెరువుల్లో పెరుగుతున్న ఆక్రమణలపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి ఇరిగేషన్ ఎస్ఈ కె.శ్రీనివాసరావు, ఆర్డీవో చెరుకూరి రంగయ్యలు స్పందించారు. శనివారం మండలంలోని వెంకన్న చెరువును పరిశీలించిన అనంతరం గొల్లపల్లి గ్రామంలోని వడ్డీచెరువులో ఆక్రమణలు కూడా వీరు పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో వున్న ఇరగేషన్ చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయంటూ దీనిపై ఏం చర్యలు తీసుకుంటారని ఆంధ్రజ్యోతి ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావును ప్రశ్నించారు. త్వరలో ఈ ఆక్రమణలు ఖాళీ చేయించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఆర్డీవో చెరుకూరి రంగయ్య మాట్లాడుతూ ఆక్రమణల వివరాలను తనకు అందజేస్తే తహసీల్దార్‌తో మాట్లాడి వాటి తొలగింపునకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.


ఆక్రమణలను పరిశీలిస్తున్న ఎస్ఈ శ్రీనివాసరావు, ఆర్డీవో రంగయ్య

## దళిత ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేయాలి

**నూజివీడు టౌన్:** రాష్ట్రంలో దళిత ఉద్యోగులందర్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆదర్శ దళిత ఉద్యోగ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎం.దేవపాల్ అన్నారు. నూజివీడులో ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో అసమానతలతో కూడిన ఆటంకాలు, అవమానాలను దళిత ఉద్యోగులు నిత్యం ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఈనేపథ్యంలో దళిత ఉద్యోగ సంఘాల వారు ఐక్యంగా దళితుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జాన్‌బనియన్, లాము రమేష్, బొబ్బిలి అనిల్‌కుమార్, దొండపాటి శ్రీనివాసరావు, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ర్యాలీ నేడు

**నూజివీడు టౌన్:** మానవత్వంతో అమరత్వం, అవయువ దానంతో సాధ్యమని, నూజివీడు రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అవయువ దాన దినోత్సవం సందర్భంగా రోటరీక్లబ్, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్‌అండ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ జరుగుతుంది. ఉదయం 8 గంటలకు నూజివీడు చిన్నగాంధీబొమ్మ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నూజివీడు ట్రిపుల్‌ఐటీ విద్యార్థినీ విద్యార్థులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో ఆర్డీవో సిహెచ్‌రంగయ్య, డీఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ వి.విదాసు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.



చిన్నగాంధీబొమ్మ సెంటర్లో ధర్నా చేస్తున్న బీసీ సంఘ నాయకులు

## చంద్రబాబు నిర్ణయాన్ని మార్చుకోవాలి

● బీసీ సంఘ నాయకులు

**నూజివీడు టౌన్:** నూజివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిపై ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని మార్చుకోకపోతే నంద్యాల ఎన్నికల్లో టీడీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని, బీసీ సంఘ నాయకులు హెచ్చరించారు. శనివారం నూజివీడు చిన్నగాంధీబొమ్మ సెంటర్లో నూజివీడు ఏఎంసీ ఛైర్మన్‌గా కాపాశ్రీనివాసరావు ఎంపికపై బీసీ సంఘ నాయకులు మండిపడుతూ ధర్నా నిర్వహించారు. నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఎంతో వ్యయప్రయాలకు ఓర్చి పార్టీని నిలబెట్టిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావును కనీసం సంప్రదించకుండా ఏకపక్షంగా కాపాశ్రీనివాసరావును ఏఎంసీ ఛైర్మన్‌గా ఎంపిక చేయటం కులానికి వంతపాడటమేనన్నారు. ఎంపీ మాగంటిబాబు తన సామాజిక వర్గాన్ని వెనకేసుకొస్తూ పార్టీకి అండదండలుగా నిలుస్తున్న బీసీలను అణగదొక్కేవిధంగా వ్యవహరిస్తున్నారని బీసీ సంఘ నాయకులు విమర్శించారు. ఇదేపరిస్థితి ఉంటే బీసీలందరూ ఏకమై వచ్చేఎన్నికల్లో టీడీపీని ఓటమిపాలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు తలపంటి రాజశేఖర్, మాగంటి శ్రీనివాసరావు, రాణిసింగ్, స్వామియాదవ్, మెకానిక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


దిగవల్లిలో బెల్టుషాపురహిత ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దామంటూ ప్రచారం

## బెల్టుషాపురహిత ఆంధ్రప్రదేశ్‌గా ...

**నూజివీడు రూరల్:** ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బెల్టుషాపురహితంగా మార్చేందుకు నూజివీడు మండలంలోని పలుగ్రామాల్లో నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం దిగవల్లి, బోర్వంచ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ శనివారం నుంచి మండలంలోని అన్నిగ్రామాల్లో అవగాహన కల్పించేందుకు ప్రచారానికి ఫ్లెక్సీతో కూడిన ఆటోను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అనధికారికంగా బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయాలు జరిగినప్పుడు ఈ కమిటీ తమకు సమాచారాన్ని అందిస్తే మద్యం విక్రయదారులపై కేసులు నమోదుచేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఎస్సై దుర్గాప్రసాదరావు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతుబజార్ ధరలు

| | | | |
|---|---|---|---|
| వంకాయ | 19 | చామదుంప | 27 |
| బెండ | 13 | ఉల్లిపాయలు | 30 |
| బీర | 12 | క్యారెట్ | 51 |
| టమాట | 31 | దొండ | 15 |
| పచ్చిమిర్చి | 28 | కంద | 28 |
| బంగాళదుంప | 16 | కాకర | 16 |

## శ్రీ చైతన్య స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

**విస్సన్నపేట:** విస్సన్నపేటలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎస్.కె సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుల వేషధారణలో నృత్యాలు ప్రదర్శించి అందర్నీ అలరించారు. ఉట్టికొట్టే కార్యక్రమం కూడా విద్యార్థులు నిర్వహించారు.

# వెంకన్న చెరువులోని ఆక్రమణలను తొలగించాలి

**నూజివీడు రూరల్:** మీర్జాపురం వెంకన్న చెరువులో వున్న ఆక్రమణలను పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు చుట్టూ కందకం తవ్వించి సరిహద్దు రాళ్ళను ఏర్పాటుచేయాలని ఇరిగేషన్ శాఖ డీఈ కె.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని మీర్జాపురం వెంకన్న చెరువును నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా డీఈ శ్రీనివాసరావు దృష్టికి వెంకన్న చెరువు ఆక్రమణలను, చెరువుకు అనుసంధానంగా వున్న సప్లై చానల్ మరమ్మతులపై రైతులు, నీటి సంఘం అధ్యక్షులు గోళ్ళ సుధాకర్‌లు తీసుకువచ్చారు. సప్లై ఛానల్ అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు తప్పనిసరిగా చెరువులో వున్న ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. దీనికి ఆర్డీవో చెరుకూరి రంగయ్య, నూజివీడు తహసీల్దార్‌లు కూడా సహకరించాలని డీఈ కోరారు. ఇరిగేషన్ ఈఈ గైర్హాజరవ్వడంపై డీఈ ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లాస్థాయి అధికారులు పర్యటనకు వచ్చినప్పుడు కూడా బాధ్యత లేకుండా కిందిస్థాయి అధికారులు రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వెంకన్నచెరువు పనులు ఎంతవరకు వచ్చాయంటూ ఏఈ విజయ్‌కుమార్‌ను ప్రశ్నించగా ఇప్పటి వరకు 1.12 లక్షలు క్యూబిక్ మీటర్ల పూడికతీశామని, చెరువుకట్ట అభివృద్ధికి 4,500 క్యూబిక్‌మీటర్ల మట్టిని తోలామన్నారు. రైతులు చెరువుకట్టను మరింత బలోపేతం చేయాలని కోరగా ఇంకా తీయవలసిన పూడికమట్టిని మొత్తాన్ని చెరువుకట్ట అభివృద్ధికి వినియోగించాలని ఆదేశించారు.


వెంకన్న చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ, నూజివీడు ఆర్డీవోలు

### విజిలెన్స్‌తో విచారణ జరిపిస్తాం

మండలంలోని పలు గ్రామాల్లో నీరు-ప్రగతి కార్యక్రమంలో మట్టి అక్రమంగా బయటకు తరలివెళుతుందన్న విలేకర్ల ప్రశ్నకు సమాధానంగా ఎస్ఈ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో ఎన్నిచెరువుల్లో నీరు-ప్రగతి కార్యక్రమంలో పూడికతీత పనులు జరిగాయో అన్నిచోట్ల కూడా మరోమారు విజిలెన్స్ విచారణ జరిపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.


ఆగిరిపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ హర్షకుమార్, దళిత జేఏసీ నాయకులు

## దళితులపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

● మాజీ ఎంపీ హర్షకుమార్

**ఆగిరిపల్లి:** ఆగిరిపల్లిలో దళితులపై బనాయించిన తప్పుడు కేసులు, రౌడీషీట్లు ఎత్తివేయాలని అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆగిరిపల్లిలో ఆయన పోలీసులు, పాలకవర్గాలు తమ రాజకీయ, ఆర్థిక కుల బలంతో దళితులపై సాగిస్తున్న అప్రజాస్వామిక చర్యలను ఖండించారు. ఆగిరిపల్లిలో దళితులపట్ల పోలీసులు అనుసరిస్తున్న చట్టవ్యతిరేక చర్యల గురించి డీజీపీ దృష్టికి తీసుకువెళ్ళనున్నామన్నారు. హైకోర్టు ఛలో ఆగిరిపల్లి సభకు అనుమతించినప్పటికీ పోలీసులు అనుమతిని నిరాకరించి సభకు వస్తున్న భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముని మనుమడు రాజారత్న అంబేద్కర్‌ను అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌లో పెట్టడం రాజ్యాంగ నిర్మాతను అవమానించటమే అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఉద్యమ జేఏసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మారుమూడి విక్టర్‌ప్రసాద్, దళిత ఉద్యమ జేఏసీ నాయకులు శెట్టి అంబేద్కర్, సమతాసైకిల్ దళ్ నాయకులు పి.సురేంద్రబాబు, బుర్రిప్రతాప్, పాలేటి శ్రావణ్‌కుమార్, పంతగాని సురేష్, రమణకుమారి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు వేపపిండి, నూనె పంపిణీ

రైతులకు వేపపిండి, వేపనూనె పంపిణీ కార్యక్రమం మండల వ్యవసాయశాఖ అధికారిణి ఎ.చాముండేశ్వరి శనివారం పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం 15 మంది రైతులకు 20 కిలోలు వేపపిండి బస్తాతోపాటు కిలో వేపనూనె, సూడోమోనాస్ ప్యాకెట్లను రైతులకు అందజేశారు. వరిసాగులో ఇతర సాగులో రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నరసాపురానికి చెందిన రైతులకు శనివారం వీటిని పంపిణీ చేశారు. - విస్సన్నపేట

## శారద కాలేజీ విద్యార్థుల ప్రతిభ

**నూజివీడు టౌన్:** కృష్ణా యూనివర్సిటీ డిగ్రీ ద్వితీయ సంవత్సర 4వ సెమిస్టర్ ఫలితాల్లో శారద డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. బిఎస్సీ సిబిజెడ్‌లో ఎం.రాజశ్రీ 450 మార్కులకు 409 మార్కులు సాధించి, పట్టణంలో ప్రథమస్థానంలో నిలువగా పి.సుమశ్రీ 397 మార్కులతో ద్వితీయస్థానం, యు.శంకర్ 377 మార్కులతో తృతీయస్థానాలను సాధించారు. అదేవిధంగా బిఎస్సీ కంప్యూటర్స్‌లో దుర్గాభవానీ, ఆర్.కనకజ్యోతిలు 400 మార్కులకు, 345 మార్కులతో ప్రథమస్థానాన్ని ఎంపీసీ గ్రూపులో కె.నాగలక్ష్మి 365 మార్కులతో పట్టణ తృతీయ స్థానాన్ని పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శారద కళాశాల డైరెక్టర్ కె.శంకర్‌రావు అభినందించారు.

## లీగల్‌సెల్ కార్యదర్శిగా మురళీ కృష్ణ

**నూజివీడు టౌన్:** అఖిల భారత యాదవ మహాసభ జిల్లా లీగల్‌సెల్ కార్యదర్శిగా నూజివీడు నియోజకవర్గ యాదవ సంఘ అధ్యక్షుడు మురళీకృష్ణ ఎన్నిక అయ్యారు. యాదవ సంఘ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తించిన అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు రాజబోయిన వెంకటేశ్వర్లు లీగల్‌సెల్ అధ్యక్షునిగా మురళీ కృష్ణను ఎంపిక చేయటంపై జిల్లా ప్రధాన కార్యదర్శి కొణతం శ్రీనివాసరావు అభినందించారు.

## శ్రీశ్రీ ఇంటర్ క్యాంపస్‌లో ఫ్రెషర్స్‌డే వేడుకలు

**విస్సన్నపేట:** విస్సన్నపేట శ్రీశ్రీవిద్యాసంస్థల్లో ఇంటర్ క్యాంపస్‌లో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ విద్యాసంస్థల డైరెక్టర్లు ఎన్.వెంకట్, మద్దిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సిహెచ్ రాజేంద్రప్రసాద్, బి.వి.రాజేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా తిరువూరు డిగ్రీ కళాశాల తెలుగు పండితులు ఎం.జయరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందర్నీ అలరించాయి.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

**నూజివీడు టౌన్:** రసాయనిక, వాయుఆధారిత అగ్నిప్రమాదాలతో జాగ్రత్తగా ఉండాలని, నూజివీడు ఇన్‌ఛార్జ్ ఫైర్‌ఆఫీసర్ జి.వి.ప్రసాదరావు అన్నారు. శనివారం నూజివీడు ఏఎమ్‌సీలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ యాన్యువల్ ట్రైనింగ్‌క్యాంపు క్యాడెట్లకు అగ్నిప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నూజివీడు అగ్నిమాపక శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రసాయనిక, వాయు ఆధారిత, షార్ట్‌సర్క్యూట్, ఇతర అగ్నిప్రమాదాలను ఏ విధంగా నివారించుకోవచ్చు అనే అంశంపై డెమో నిర్వహించారు.


గ్యాస్ గోడౌన్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ సీతారామ్

## అవకతవకలకు పాల్పడితే చర్యలు

**ముసునూరు:** గ్యాస్ కంపెనీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ముసునూరు తహసీల్దార్ కె.బి.సీతారామ్ హెచ్చరించారు. శనివారం ముసునూరులోని మధు గ్యాస్ ఇండస్ట్రీస్ కంపెనీని తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించడంతో పాటు గోడౌన్ సిలిండర్ల స్టాకును తనిఖీచేసి సిలిండర్ల బరువును కాటా పెట్టి చూశారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు లేనివారికి వెంటనే కనెక్షన్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండీ దేవినేని రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనసత్కారం

**ఆగిరిపల్లి:** ఆగిరిపల్లి జడ్పీ పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు శనివారం ఘనసత్కారం చేశారు. పాఠశాల హెచ్‌ఎం కొవ్వలి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది బదిలీ అయిన 15 మంది ఉపాధ్యాయులను దుశ్శాలువా, పూలమాలతో సత్కరించి వారికి ఘనవీడ్కోలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్రేలలో నేత్ర వైద్యశిబిరం 16న

**విస్సన్నపేట:** పుట్రేల గ్రామంలో కంటి వైద్యశిబిరం ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవాసంస్థ ఛైర్మన్ జె.రంగారెడ్డి తెలిపారు. 16వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు పుట్రేల గ్రామంలో జానలగడ్డ రోడ్డులోవున్న శ్రీనివాసా థియేటర్ వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు అమెరికన్ ఆసుపత్రి వైద్యులు పాల్గొని కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. 16న ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి వారిని నూజివీడు అమెరికన్ ఆసుపత్రికి తరలిస్తారు. 17న ఆపరేషన్ నిర్వహించి, 18వ తేదీన వారిని వారి గమ్యస్థానాలకు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో పంపిస్తారు.


చెక్కపల్లిలో సీసీరోడ్ల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఏఈ కృష్ణారావు

## చురుగ్గా సీసీరోడ్ల నిర్మాణాలు

**ముసునూరు:** మండలంలోని పలు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. చెక్కపల్లిలోని పలు కాలనీల్లో వున్న అంతర్గత రహదారులను సీసీరోడ్లుగా అభివృద్ధి చేస్తున్న పనులను పంచాయతీరాజ్ ఏఈ కృష్ణారావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామాల్లో 243 వర్క్‌లగాను 9 కోట్ల15 లక్షల నిధులు సీసీరోడ్ల నిర్మాణాలకు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం చెక్కపల్లిలో ఐదు అంతర్గత రహదారులను సీసీరోడ్లుగా అభివృద్ధి చేసేపనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కాటేపల్లి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు కంచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# How much did the member gain?

## QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

**Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question. Pie-chart show the percentage distribution of number of students who likes different subject**
**Total number of students = 1800**




6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours



**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

### RRB, PO's & Clerks Special

## Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P \times \left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

C.I $= 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600 \times \frac{34481}{160000} = ₹ 344.81$

S.I $= \frac{1600 \times 2 \times 10}{100} = ₹ 320$

∴ Required difference

= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25 \times \frac{4}{5} = 25$ days.
Let Alka $x$ days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20} + \frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5 \times \frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be $x$ hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of $x$.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹ 42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168} \times 20 \times 2.5 = ₹ 12.5$

5. (5) Required probality

$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6 \times 24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

**(6-10) :**

6. (1) No. of male who likes Physics

$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414} \times 100\right)\%$

= 57.48% ≈ 57%

7. (2) Required total

$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$

$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$

∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet $t$ hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for ($t$ –3) hours
Distence travelled by first train
= 150$t$ km
Distance travelled by second train
= 200 ($t$ –3) km
ATQ,
Total distance covered = 2375 km
⇒ 150$t$ + 200 ($t$ –3) = 2375
⇒ 350$t$ = 2375 + 600
⇒ 350$t$ = 2975
⇒ $t$ = 8.5 hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P

∴ S. P $= 50000 \times \frac{95}{100}$
= ₹ 47,500

S.P of members

$= 47,500 \times \frac{85}{100} = ₹40,375$

and additional discount for cash payment

$= 40,375 \times \frac{97}{100}$
= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6} + \frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10} + \frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15} \times \frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4 + \frac{1}{2} = 4 + \frac{1}{2}$ hours

## ఉద్యోగాలు

### ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
**మొత్తం ఖాళీలు:** 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
**ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు:** ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
**టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
**పరీక్ష ఫీజు:** రూ.100
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 2
**వెబ్‌సైట్:** www.mha.nic.in

## అడ్మిషన్స్

### తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
**కోర్సు కాలవ్యవధి:** మూడేళ్లు
**గవర్నమెంట్ సంస్థలు - సీట్లు:** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
**అర్హత:** 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా
**గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 18
**ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** అక్టోబరు 7
**క్లాసులు ప్రారంభం:** అక్టోబరు 21 నుంచి
**రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.200
**రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 24
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 28
**ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 4
**వెబ్‌సైట్:** http://dme.telangana.gov.in

**గ్యాస్ సమాచారం**

| ఏజెన్సీ | సరఫరా తేదీ | ఫోన్ నెం. | ఆన్‌లైన్ నెం. |
|---|---|---|---|
| ● శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ | ఏరోజుకారోజు | 252208 | 9848824365 |
| ● శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ | ఏరోజుకారోజు | 251644 | 9966552447 |

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

**సినిమాలు**

వెంకటేశ్వర - నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - నిన్నుకోరి
శ్రీకృష్ణ - లై
వెంకట్రామా - జయ జానకి నాయక

# కేంద్ర పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి

**తిరువూరు:** ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సగ్గుర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక రాజుపేటలో బీజేపీ నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో పొత్తు ఉన్నా లేకపోయినా బీజేపీ ఒంటరిగానైనా పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పార్టీ నియోజకవర్గం కన్వీనర్ దారా మాధవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపాటి అబ్రహం, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే శాంతి, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తుర్లపాటి వెంకటేశ్వరరావు(చంటి) తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సగ్గుర్తి శ్రీనివాసరావు


మంత్రి ఉమను సత్కరిస్తున్న అయ్యప్పపీఠం సభ్యులు

## మంత్రి ఉమకు అయ్యప్పపీఠం సభ్యుల కృతజ్ఞతలు

**విస్సన్నపేట:** ఎన్ఎస్‌పీ కాలువ వద్ద వున్న అయ్యప్పపీఠం సభ్యులు శనివారం మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ఎస్‌పీ కాలువకు చెందిన స్థలంలో అయ్యప్ప పీఠం ఉన్న నేపథ్యంలో దాన్ని తొలగించి చింతలపూడి ఎత్తిపోతల పథకానికి చెందిన శిలాఫలకం, ఫైలాన్ ఆవిష్కరణ చేయాలని మొదట ఎన్ఎస్‌పీ అధికారులు భావించారు. దాంతో అయ్యప్పపీఠం సభ్యులు మంత్రి దేవినేని ఉమతో మాట్లాడారు. పీఠాన్ని తొలగిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. పీఠం పక్కనేవున్న ఎన్ఎస్‌పీ స్థలంలో శిలాఫలకం, ఫైలాన్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని అయ్యప్పపీఠానికి మాత్రం ఎటువంటి ఇబ్బందిలేకుండా చూడాలని మంత్రిని కోరారు. దానిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. దాంతో శనివారం స్థల పరిశీలనకు వచ్చిన మంత్రిని అయ్యప్ప పీఠం సభ్యులు నెక్కళపు వెంకటేశ్వరరావు, ఓలేటి దుర్గారావు, నెక్కళపు శ్రీనివాసరావు (డాబా శ్రీను), గంజినబోయిన రాంబాబు, టెలిఫోన్ గోపాల్ తదితరులు కలిసి దుశ్శాలువ, పూల దండలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## పేరాబత్తుల దళితవాడలో నవోదయం

**విస్సన్నపేట:** నవోదయం కార్యక్రమం రెండో దశలో భాగంగా శనివారం విస్సన్నపేట మండలం తాతకుంట్ల పరిధిలోని పేరాబత్తుల దళితవాడలో ఎక్సైజ్ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నవోదయం కార్యక్రమం కింద బెల్టుషాపుల రహిత ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో నాటుసారా నిర్మూలించండి, ఆరోగ్యాలు కాపాడుకోండి అంటూ పిలుపునిచ్చారు. ఎక్సైజ్ సీఐ వి.టి.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సైలు సుభానీ, రాంబాబు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్టుషాపుల వల్ల, నాటుసారా వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామంలోని ప్రజలకు వివరించారు.


పేరాబత్తుల దళితవాడలో నవోదయం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

## ఉత్తమ ఫలితాలు సాధించిన అక్షర విద్యార్థులు

**తిరువూరు:** కృష్ణా యూనివర్సిటి విడుదల చేసిన డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో అక్షర డిగ్రీ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ బీజడ్‌సీలో కె.వి.నాగలక్ష్మి, టి.మంజుల, వై.చైతన్య, బీఎస్సీ యంపీసీఎస్‌లో వై.సౌమ్యశ్రీ, కె.జగదీశ్వరి, ఎ.కావేరి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా బీఎస్సీ యంసీసీఎస్‌లో శ్రావణి, హర్షవర్ధన్ ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారని, మాథ్స్‌లో 100కి 100 అయిదుగురు, ఫిజిక్స్‌లో 100కి 100 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల్ని కాలేజీ డైరెక్టర్ ఎఆర్.ధనుంజయ్, సిబ్బంది అభినందించారు.

**స్వాగతోత్సవం**

స్థానిక అక్షర జూనియర్ కాలేజీలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు శనివారం ఘనంగా స్వాగతోత్సవం నిర్వహించారు. కాలేజీ డైరెక్టర్ ధనుంజయ్, పిచ్చిరెడ్డి తదితరులు విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు శ్రావ్య, అంకాలు, కవితకు నగదు బహుమతిని డిగ్రీకాలేజీ ప్రిన్సిపాల్ జి.మాధవరావు అందించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది.

## విద్యార్థులకు ఉన్నత ఆశయాలు ఉండాలి

**తిరువూరు:** విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత ఆశయాలు కలిగి ఉండాలని, ఒక లక్ష్యం నిర్దేశించుకొని చదువులు సాగించాలని నాగార్జున కాలేజీ ప్రిన్సిపాల్ కె.శేషగిరిరావు అన్నారు. శనివారం స్థానిక నాగార్జున జూనియర్ కాలేజీలో జూనియర్ విద్యార్థులకు స్వాగతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ దిరిశాల హనుమంతరావు, కరస్పాండెంట్ వేమూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు తూముల సూరిబాబు, కాటంనేని నరసింహారావు, తదితరులు ప్రసంగించారు.

## చింతలకాలనీలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు

**తిరువూరు:** పట్టణంలోని చింతల కాలనీలో శనివారం ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు. కాలనీలో మురుగునీరు పారుదలకు కచ్చా డ్రెయిన్లు తీయించి, దోమల మందు పిచికారి చేయించారు. కాలనీలో పెరిగిన పిచ్చిచెట్లు తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి మాట్లాడుతూ, తాగునీటిని కాచిచల్లార్చి తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఏఎన్‌యంకు తెలిపి చికిత్స పొందాలని సూచించారు. శానిటరి ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, వార్డు కౌన్సిలర్ బి.రమేష్ పాల్గొన్నారు.

**రామచంద్రాపురంలో...**

**ఎ.కొండూరు:** మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో సర్పంచ్ చాట్ల రోశయ్య ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య చర్యలను నిర్వహించారు. బీసీ కాలనీతోపాటు ఇతర రహదారుల్లో దోమల మందులను స్ప్రే చేయించారు. మురుగును తొలగించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. వర్షాకాలంలో విషజ్వరాల ప్రమాదం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ కోరారు. కార్యదర్శి నాగాంజనేయులు పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న గంగాధర్

## సామాజిక మాధ్యమాన్ని సక్రమంగా వాడాలి

**తిరువూరు:** సామాజిక మాధ్యమం అత్యంత వేగవంతంగా విస్తరిస్తోందని, ఈ మాధ్యమాన్ని సామాజిక సమస్యల పరిష్కారానికి వినియోగించాలని సోషల్ మీడియ ఫర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఎల్.గంగాధర్ అన్నారు. శనివారం స్థానిక మీనాక్షి డీఎడ్ కాలేజీలో సోషల్ మీడియా ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో 'సామాజిక మాధ్యమం-యువతపాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. సంస్థ డివిజన్ కన్వీనర్ యం.రాంప్రదీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ పిచ్చిరెడ్డి, వివిధ సంఘాల నాయకులు పి.నాగేశ్వరావు, అప్పారావు, పి.శోభన్‌బాబు, దుబ్బాకు ఆనందరావు తదితరులు ప్రసంగించారు.


పెనుగొలను - ఉటుకూరు రహదారి మార్జిన్‌లో పడిన గొయ్యి

## ప్రమాదకరంగా రోడ్డు మార్జిన్

**పెనుగొలను - గంపలగూడెం:** పెనుగొలను - ఉటుకూరు ఆర్ అండ్ బీ రహదారి మార్గమధ్యలో మార్జిన్ అత్యంత ప్రమాదకరంగా మారింది. 12 అడుగుల రహదారి మార్జిన్‌లో గొయ్యి పడింది. ఇదే రహదారిలో ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతర వాహనాలు నిత్యం రాకపోకలు చేస్తుంటాయి. సింగిల్‌లైన్ రహదారి కావడం మూలంగా ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సమయంలో ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే గొయ్యిని పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**తిరువూరు:** స్థానిక శ్రీనిధి, శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా స్కూల్స్ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఉట్టి సంబరాన్ని నిర్వహించారు, చిన్నారులు ఉట్టికొడుతూ సందడి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు కృష్ణాష్టమి వేడుక విశేషలు వివరించారు. శ్రీనిధిలో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ ముత్యాల కిషోర్‌బాబు, ప్రిన్సిపాల్ ఆర్.నారాయణ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనగా చైతన్యలో ఏజీయం.మురళికృష్ణ, ఆర్ఐ గురుప్రసాదు, ప్రిన్సిపాల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యాలపాడు హైస్కూల్‌కు ఆర్థిక సాయం

**సత్యాలపాడు - గంపలగూడెం:** సత్యాలపాడు హైస్కూల్ అభివృద్ధి కోసం పూర్వపు విద్యార్థి చెన్నవరం గ్రామానికి చెందిన జక్కా హనుమంతురావు రూ.2 వేల ఆర్థిక సాయాన్ని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణకు అందజేసినట్లు హైస్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు చినగోపిరెడ్డి శనివారం తెలిపారు.